మెయిల్ గత వారం పేజీల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 354, పేజీలు : 12 వెల : 6.50


కేరళ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ఇస్రో ఉద్యోగుల మృతి

రాహుల్ గాంధీతో కాశ్మీరీ పండిట్ల భేటీ

5లో

# సాగులో మనం బాగుబాగు!



## జాతీయ గుర్తింపు ప్రభుత్వ లక్ష్యం

## వ్యవసాయంలో విప్లవాత్మక సంస్కరణలు

## నిరాటంకంగా ఉచిత విద్యుత్తు : సిఎం జగన్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు, ఇ-క్రాపింగ్, బహుళార్ధక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి, మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది. 50 శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది. కేంద్రీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాలకోసం తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటు వంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం ≫2




# వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి!

### కొలువులకు భారీగా కోత పెట్టిన బడా సంస్థలు

### అమెజాన్ నుంచి 18వేలు, గూగుల్ ఆల్ఫాబెట్ నుంచి 12 వేల మంది తొలగింపు

### అదే బాటలో మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, మెటా

**హైదరాబాద్, జనవరి 23:** ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలన్నీ కూడబలుక్కున్నట్లుగా తమ ఉద్యోగులకు షాకిస్తున్నాయి. ఇ కామర్స్ దిగ్గజం అమెజాన్ మొదలుకొని గూగుల్, మైక్రోసాఫ్ట్‌లాంటి టెక్ కంపెనీలు భారీగా ఉద్యోగుల తొలగింపును ప్రకటిస్తున్నాయి. దాంతో, ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. తమ సంస్థ నుంచి 18,000మందిని తొలగిస్తున్నట్లు అమెజాన్ ఇటీవలే ప్రకటించింది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ నుంచి 12,000 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటిం ≫2

## రెండు ప్రతిష్టాత్మక ప్రపంచ సదస్సులకు

# త్వరలో విశాఖ వేదిక



సోమవారం భారీ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధుల భేటీలో మంత్రి అమర్నాధ్

### మార్చి 3, 4 తేదీల్లో గ్లోబల్ ఇన్‌వెస్ట్‌మెంట్

### అదే నెల 28 నుంచి 3 రోజులు జి-20

### భారీ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధుల భేటీలో మంత్రి అమర్‌నాథ్

**విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త :** ఈ ఏడాది మార్చిలో విశాఖలో జరగనున్న రెండు అంతర్జాతీయ సదస్సులను విజయవంతం చేసేందుకు వివిధ పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు అనకాపల్లి, విశాఖ జిల్లాలోని భారీ పరిశ్రమల ప్రతినిధులతో సోమవారం స్థానిక జిల్లాపరిషత్ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన కన్సల్టెంట్ కం ఇంట్రాక్షన్ మీటింగ్లో మంత్రి అమర్నాధ్ మాట్లాడారు మార్చి మూడు, నాలుగు తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు విశాఖలో నిర్వహించనున్నామని, అదేనెల 28, 29, 30వ తేదీల్లో భారతదేశం నాయకత్వం వహిస్తున్న జీ 20 సదస్సు విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిచబోతున్నామని చెప్పారు. ఈ సమావేశానికి 45 దేశాలకు చెందిన సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొననున్నారని అని చెప్పారు. ఇటువంటి జి 20 సదస్సులు దేశంలోని 50 ప్రాంతాలలో నిర్వహించనున్నారని మౌలిక సదుపాయాల అంశంపై విశాఖ నగరంలో జి20 సదస్సు జరగబోతుందని మంత్రి అమర్నాధ్ తెలిపారు. ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అతిధ్యమివ్వడం మనమంతా గర్వంగా భావించాలని ఈ సదస్సును విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక రంగంలో 75 శాతం ఆదాయాన్ని సమకూర్చుతున్న దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావడం గమనార్హమని మంత్రి అమర్నాధ్ తెలియజేశారు.

గతంలో విశాఖ నగరంలో అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులు జరిగాయిని ఆయా సదస్సులను దృష్టిలో పెట్టుకుని నగరంలో తాత్కాలిక సుందరీ కారణ పనులు చేపట్టారని ఈసారి ఆ విధంగా కాకుండా శాశ్వత ప్రాతిపాదికన పనులు జరగాలని మంత్రి అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు. పనుల నాణ్యత కూడా అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు. నగర సుందరీకరణకు సంబంధించి ఏ పనులు చేయాలో ఇప్పటికే ఒక జాబితా సిద్ధాం చేశామని వీటిలో ఏ పనులనైనా పరిశ్రమల యాజమాన్యాలు తీసుకుని పూర్తి చేయవచ్చని ఆయన సూచించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్డును అభివృద్ధి చేయడం నగరంలో ఉన్న పర్యాటక కేంద్రాలను విదేశీయులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం వంటి పనులు శరవేగంగా చేపట్టాలని ఆయన సూచించారు. అరకు కాఫీ మ్యూజియం వంటి అనేక పర్యాటక ప్రదేశా ≫2

## సిఐడి అదనపు డిజిగా ఐపిఎస్ అధికారి సంజయ్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సిఐడి అదనపు డీజీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సీఐడీ చీఫ్ ఉన్న సునీల్‌కుమార్ ప్రభుత్వం బదిలీ చేసింది. సునీల్ కుమార్ సాధారణ పరిపాలనా శాఖ (జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. సీఐడీ అదనపు డీజీగా నియమితులైన ఎన్.సంజయ్ ప్రస్తుతం విపత్తు నిర్వహణ డీజీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్గ్గత బదిలీ భాగంగానే ఈ బదిలీ చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## జిఒ-1 ప్రజా ప్రయోజనకరమే: సిజె

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** జిఒ-1 విషయంలో హైకోర్టులో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. హైకోర్టు సిజెఐ ఈ కేసు విషయంలో తీవ్ర వ్యాఖ్యలు చేసారు. గత పది రోజుల కాలంలో పిటిషనరు ధర్నా చేసారా అని హైకోర్టు ప్రశ్నించింది. అసలు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయాల్సినంత అత్యవసరం ఏముందని హైకోర్టు సిజెఐ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రశ్నించారు. జిఒ నెంబరు1 విషయంలో ఏం జరుగుతుందో తమకు అంతా తెలుసన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబరు1 పూర్తిగా ప్రజాప్రయోజనమైందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ సంద ≫2






### చికాగోలో కాల్పులు:

## విజయవాడ విద్యార్థి మృతి

### తెలంగాణ యువకునికి గాయాలు

**చికాగో, జనవరి 23:** అమెరికాలోజరిగిన కాల్పుల్లో తెలుగు విద్యార్థుల్లో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. చికాగోలోని గవర్నర్ స్టేట్ యూనివర్సిటీలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో విజయవాడకు చెందిన దేవాన్ష్ అనే విద్యార్థి చనిపోగా, తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాకు చెందిన కొప్పాల సాయిచరణ్ గాయపడ్డాడు. సోమవారం మధ్యాహ్నం ఈ కాల్పుల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన సాయిచరణ్‌ని చికాగో యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు ≫2

## వివేకా హత్యకేసు విచారణ ముమ్మరం

### వైఎస్ భాస్కర్‌రెడ్డి ఆచూకీ కోసం గాలింపు

**కడప క్రైం, జనవరి 23, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి చిన్నాన్న వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తు మళ్లీ వేగవంతమైంది. గత ఆరు నెలలకు పైగా ఎలాంటి విచారణ చేపట్టని సిబిఐ ఎట్టకేలకు సోమవారం మళ్లీ తమ విచారణను వేగవంతం చేసింది. ఆరు మందితో కూడిన సిబిఐ బృందం కడప నుంచి నేరుగా పులివెందులకు చేరుకొని అక్కడ వైఎస్.భాస్కర్‌రెడ్డి కోసం ఆరా తీయడంతో పాటు ఆయన పార్టీ కార్యాలయం, ఇళ్లలో సోదాలు ≫2

### 'శ్రీవాణి' విరాళాలతో

# ఆలయాల నిర్మాణం

### ట్రస్టు నిధులు రూ. 650 కోట్లు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి)కు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఉందని, అందులోనే దాతలైన భక్తులు ఇచ్చే విరాళాలు జమ అవుతాయని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించి 50శాతం నిధులను జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవమన్నారు. ఆదాయం కోసమే శ్రీవాణి దర్శన టిక్కెట్లు ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిధులు ప్రభుత్వానికి అందే ప్రసక్తేలేదని ఇఒ స్పష్టం చేశారు. శ్రీవాణిట్రస్ట్ నిధులపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అవాస్తవాల ప్రచారంపై సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి మీడియాప్రతినిధుల సమావేశంలో పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. 2019లో శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రారంభించడం జరిగిందని, టిటిడిలోని మిగిలిన ట్రస్ట్‌ల్లాగే ఈ ట్రస్ట్‌నిర్వహణ ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల అభివృద్ధి, దూపదీపనైవేద్యాలు, ఆలయాల అధునీకరణ తదితర వాటికి ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 650కోట్లు రూపాయలు ట్రస్ట్‌ద్వారా విరాళాలు అందినట్లు ఇఒ వెల్లడించారు. ఈ నిధులతో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలతోబాటు తెలంగాణా, పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలలో మొత్తం 2,068 ఆలయాల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈపనులన్నీ వివిధదశల్లో ఉన్నాయన్నారు. హిందూ ధర్మప్రచారంలో భాగంగా లక్ష రూపాయలు లోపు 99వేలు రూపాయలు కూడా విరాళాలందించే దాతలకు ప్రయోజనాలు వర్తింపజేయాలనే ఉద్దేశ్యంతో శ్రీవాణి ట్రస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. 10వేల రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు ఒకబ్రేక్ దర్శనం టిక్కెట్ జారీచేస్తున్నామని, లక్ష రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఒకరోజు వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించి 50శాతం నిధులను జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారని, ప్రభుత్వానికి అందజేస్తున్నారనే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. శ్రీవారి భక్తులు ఈ దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఇఒ ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. నిరాదరణకు గురైన ఆలయాల్లో దూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలాలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో 5వేల రూపాయలు జమచేస్తున్నామన్నారు. ఇందుకోసం 12.50కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకు నెలకు 2వేల రూపాయలు ఆలయ కమిటీ బ్యాంకు ఖాతాలో జమచేస్తున్నట్లు వివరించారు.

**శ్రీవాణి నిధులతో అభివృద్ధి పనులు ఇలా!:**

2019వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 650కోట్ల రూపాయలు నిధులు విరాళాల రూపంలో సమకూరాయని ఇఒ ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించారు. ఇందులో సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో 2019కి ముందు 502 ఆలయాలు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఈ ఫౌండేషన్ సహకారంతో 320 ఆలయాల నిర్మాణానికి 32కోట్లరూపాయలు శ్రీవాణి నిధులు విడుదలచేశామన్నారు. వీటిలో 110 ఆలయాలు ఒకనెలలో, 210 ఆలయాలు ఆరునెలల్లో పూర్తవుతున్నాయని ఇఒ ప్రకటించారు. రాష్ట్ర దేవాదాయశాఖ సౌజన్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో 932 ఆలయాల ≫2



రిపబ్లిక్‌డే వేడుకల్లో పాల్గొననున్న కర్ణాటక శకటం

# అండమాన్ దీవులకు వీరుల పేర్లు
## నామకరణం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 23:** ప్రధాని నరేంద్రమోడీ సోమవారం అండమాన్ నికోబార్‌లోని 21 దీవులకు పేర్లు పెట్టారు. 21 మంది పరమ్‌వీర్ చక్ర గ్రహీతల పేర్లు వీటికి పెట్టారు. పరాక్రమ్ దివస్‌ను పురస్కరించుకొని పేర్లు లేని వాటికి తాజాగా పేర్లు పెట్టారు. అలాగే నేతాజీ గౌరవార్థం ఒక జాతీయ స్మారకం నమూనాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా పాల్గొన్నారు. 'ఈ అండమాన్ గడ్డ మీదే మొదటిసారి మన త్రివర్ణపతాకం రెపరెపలాడింది. స్వతంత్ర భారత్‌కు చెందిన ప్రభుత్వం మొదట ఇక్కడే ఏర్పాటైంది. సోమవారం నేతాజీ సుభాశ్ చంద్రబోస్ జయంతి. ఈ రోజును దేశం పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తోంది. ఈ 21 మందికి దేశమే అన్నింటికంటే ముఖ్యం. ఈ పేర్లు పెట్టడం ద్వారా వారి తీర్మానం ఎప్పటికీ నిలిచిపోయింది. అలాగే అండమాన్ అభివృద్ధి దిశగా ఎనిమిదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అండమాన్ దీవుల్లో పేరులేని పెద్ద దీవికి మొదటి పరమ్ వీర్ చక్ర గ్రహీత మేజర్ సోమ్‌నాథ్ శర్మ పేరుతో నామకరణం చేశారు. ఆయన నవంబర్ 3, 1947లో శ్రీనగర్ విమానాశ్రయం వద్ద పాక్ చొరబాటుదారులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇలా మొత్తం 21 దీవులకు పేర్లు పెట్టారు. రియల్ లైఫ్ హీరోలకు సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రధాని అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. దానికి అనుగుణంగానే పేర్లు లేని 21 దీవులకు పరమ్ వీర్ చక్ర గ్రహీతల పేర్లు పెట్టాలని నిర్ణయించారు అని ప్రధాన మంత్రి కార్యాలయం వెల్లడించింది. 2018లో మోడీ, రోజ్ ఐలాండ్స్‌కు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ ద్వీప్‌గా పేరుపెట్టిన సంగతి విదితమే. ఇక్కడే ఇప్పుడు జాతీయ స్మారకాన్ని నిర్మించేంది. అలాగే నీల్ ఐలాండ్, హేవ్‌లాక్ ఐలాండ్‌కు షాహీద్ ద్వీప్, స్వరాజ్ ద్వీప్‌గా పేరు మార్చిన విషయం విదితమే.

# ఆలయాల నిర్మాణం

≫ నిర్మాణానికి సుమారు 100కోట్ల రూపాయలు కేటాయించామని, దశల వారీగా ఇప్పటివరకు 25కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 150 ఆలయాల జీర్ణోద్ధారణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇందుకు 130కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇందులో 71కోట్ల రూపాయలు విడుదల చేశామని ఇఓ ధర్మారెడ్డి వివరించారు. 1,402 ఆలయాలు ఆయిలేండ్లో పూర్తవుతాయన్నారు. మరో 667 ఆలయాలకు విజ్ఞప్తులు పరిశీలనలో ఉన్నాయని, వీటిని త్వరలో ఖరారుచేసి నిర్మాణాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. సామాన్యభక్తులకు ఎక్కువమందికి స్వామివారి దర్శనం కల్పించేవిధంగా సులభదర్శనం కోసం శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్లను ఆఫ్‌లైన్లో 750, ఆన్‌లైన్‌లో రేణిగుంట విమానాశ్రయంలోని కౌంటర్‌లో 250 టిక్కెట్లు జారీ చేస్తున్నట్లు ఇఓ తెలిపారు.

# సాగులో మనం బాగుబాగు!

≫చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు.. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్మని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు, రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మోగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక, ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు, మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రంచేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,. ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.

నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు. రాష్ట్రంలో బలమైన ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయరంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్, యాంత్రీకరణంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.



సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ జయంతి ఉత్సవాల్లో ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

# యువత నేతాజీ స్పూర్తితో సాహసవంతులు కావాలి
## స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ పాత్ర ప్రశంసనీయం: గవర్నర్ బిశ్వభూషణ్

**విజయవాడ, జనవరి23, ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శ్లాఘించారు. దేశ దాస్య విముక్తి కోసం నేతాజీ అత్యంత సాహసోపేతమైన రీతిలో ఉద్యమించారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని సాయుధంతోనే ఎదుర్కోవాలని భావించారన్నారు. రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ 126వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతికి నేతాజీ సుబాస్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేమన్నారు. ఇప్పటికి దేశంలోని అనేక మంది ప్రజల హృదయాల్లో నేతాజీ జీవించే ఉన్నారన్నారు. ముఖ్యంగా నేటి యువతకు నేతాజీ చరిత్ర ఆయన పడిన కష్టనష్టాలను ఎదుర్కోనేందుకు అవసరమై ధైర్యాన్నిస్తోందన్నారు. అజాద్ హింద్ పౌజ్ ద్వారా ఆయన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించారన్నారు. జర్మనీ, జపాను దేశాల సహకారంతో బ్రిటన్ ప్రతిఘటించారన్నారు. యువతలో నేతాజీ కొత్త ఉత్తేజాన్ని నిలిపారన్నారు. మహాత్మా గాంధీ పట్ల ఆయన అపార అభిమానం కలిగివున్నప్పటికి. జాతిపిత అనుసరిస్తున్న శాంతి మార్గం ద్వారా స్వాతంత్ర్యం రాదని అభిప్రాయపడ్డారన్నారు. నేతాజీ దేశ విముక్తంకోసం ప్రాణ త్యాగం చేసారన్నారు. మీరు నెత్తురు చిందించండి. నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తానంటూ నేతాజీ యువతలో సూర్తిని నిలిపారన్నారు. మహాత్మాగాంధీని జాతి పితామహుడు అని పిలిచిన మొదటి నేత నేతాజీనేనని గుర్తు చేసారు. వేలగట్టలేని ఆయన సేవలకు గుర్తుగా ఇండియా గేట్ వద్ద ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నేతాజీ విగ్రహాన్ని కట్టడం అపూర్వమన్నారు. యువత నేతాజీ మాదిరిగా దేశం కోసం సాహసవంతులు కావాలన్నారు. గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి ఆర్పీసిసోడియా, సహకార్యదర్శి సూర్యప్రకాశ్, ఉపకార్యదర్శి నారాయణ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# త్వరలో విశాఖ వేదిక

≫లను సుందరీకరించాలని కోరారు. కలెక్టర్ మల్లి కార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ కలిసి సుమారు 200 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేయబోతున్నాయని అన్నారు. నగరం మొత్తం మీద సుమారు 148 కిలోమీటర్ల రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని విద్యుదీకరణ, సుందరీకరణకు సంబంధించి సుమారు 150 పనులు చేపట్టనున్నామని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా విశాఖ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలు నగరాభివృద్ధి పనులలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ మల్లికార్జున విజ్ఞప్తి చేశారు.

# విచారణ ముమ్మరం

≫ నిర్వహించినట్లు సమాచారం. అంతేకాకుండా ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడంతో సిబిఐ వెనుతిరిగినట్లు తెలుస్తోంది. వివేకా కుమార్తె డా.సునీతారెడ్డి ఈ హత్యకేసులో విచారణ వేగంగా జరగకపోవడంతో పాటు ఏపీ పోలీసులు దర్యాప్తునకు సహకరించకుండా అడ్డుపడుతున్నారని అధికార పార్టీకి చెందిన కొందరి నేతల హస్తం ఉండడంతో కేసు దర్యాప్తు, విచారణను తెలంగాణ లేక ఇతర ఏ రాష్ట్రానికైనా బదలాయించాలని ఆమె గత ఏడాది సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్ విచారించిన అత్యున్నత న్యాయ స్థానం కేసు విచారణలో తెలంగాణకు బదిలీ చేయడంతో పాటు విచారణ ముమ్మరం చేయాలని సిబిఐని ఆదేశించడంతో సిబిఐ అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎట్టకేలకు సోమవారం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. 2019మార్చి 15న వైఎస్. వివేకా పులివెందులలోని తన స్వగృహంలో దారుణంగా హత్య కాబడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆ కేసు దాదాపు 3 సంవత్సరాలకు పైగా విచారణ పూర్తి కాకపోవడంతో అసలు నిందితులెవరో గుర్తించే ప్రయత్నంలోనే సిబిఐ నిమగ్నమైంది. విచారణలో భాగంగా ఇప్పటికే వివేకా అత్యంత సన్నిహితుడు ఎర్రగంగిరెడ్డి, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, యాదాటి సునీల్‌కుమార్ యాదవ్ లతో పాటు కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. అయితే విచారణలో భాగంగా సిబిఐ మరికొంత మందిని విచారించాల్సి ఉండగా సిబిఐ అధికారులపై అధికారపార్టీవారు ప్రత్యక్ష దాడులకు పాల్పడడంతో పాటు వారిపై కేసులు కూడా పెట్టడంతో సిబిఐ అధికారులు ఒక దశలో విచారణను ఉన్న ఫలంగా నిలిపివేశారు. దీంతో పాటు ఈ కేసులో అత్యంత కీలకంగా మారిన వివేకా మాజీ కారు డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారడంతో కేసు విచారణ ఓ కొలిక్కి వచ్చినట్లే వచ్చి ముందుకు సాగలేదు. దీంతో వివేకా కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు తాజాగా సిబిఐ అధికారులు రంగంలోకి దిగి విచారణ మొదలు పెట్టారు.

# విద్యార్థి మృతి

≫ తరలించి చికిత్స అందిస్తున్నారు. సాయిచరణ్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. సాయి చరణ్ సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం బిహెచ్ఇఎల్ కాలనీకి చెందిన శ్రీనివాసరావు, లక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు. ఈ నెల 11న సాయి చరణ్ మాస్టర్ డిగ్రీ చదవడం కోసం అమెరికాకు వెళ్లాడని, ఇంతలోనే ఈ కాల్పుల ఘటన జరిగిందని కుటుంబసభ్యులు వాపోతున్నారు.

# కడప ఎంపి అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి23:** సిఎం జగన్ సొంత బాబాయ్, మాజీ మంత్రి వైఎస్సార్సీ కీలక నేత వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ సోమవారం సాయంత్రం కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. విచారణ నిమిత్తం 24న(మంగళవారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి రావాలని నోటీసు ఇచ్చింది.

## వారం - వర్జ్యం

**24-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
తదియ రా.08-18; శతభిషం తె.03-08
వర్జ్యం ఉ.11-20 ల 12-50
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# ప్రజా ప్రయోజనకరమే: సిజె

≫ ర్భంగా వాద, ప్రతివాదనలు తరువాత హైకోర్టు ఛీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలను అనుసరించి ప్రభుత్వం తెచ్చిన జిఒ-1 ప్రజల ప్రాథమికహక్కులకు సంబంధించినది. పూర్తిగా ప్రజా ప్రయోజనమైందని న్యాయస్థానం భావిస్తోంది. అదే విధంగా నడి రోడ్డుపై మిటింగ్ పెట్టడానికి ఎవరికి హక్కులేదు. నిజానికి ప్రభుత్వం ఏ బహిరంగ సభను అడ్డుకోలేదు. నడి రోడ్డు మీద కాదు, సౌకర్యమున్న చోట సభ పెట్టుకోమని చెప్పింది అని చీఫ్ జస్టిస్ గుర్తు చేసారు. రోడ్ షోల మీద, ర్యాలీలు మీద సర్కార్ ఎలాంటి నిషేదం విధించలేదన్నారు.

# వచ్చేఎన్నికల్లో పోటీచేయను

● బరిలోకి నా కుమారుడు ● రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం ● 'జనసేన'తో పొత్తు మంచిదే ● జగన్ నాకు మంచి మిత్రుడు: మాజీ ఎంపి రాయపాటి

**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లోతాను పోటీ చేయటం లేదని సీనియర్‌నేత, మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు అన్నారు. సోమవారం ఇక్కడి మీడియాతో ఆయన మాట్లాడారు.. తన కుమారుడికి టిక్కెట్ అడుగుతున్నామని, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎక్కడ సీటు ఇస్తే అక్కడ తన కుమారుడు పోటీ చేస్తాడని అన్నారు. తాడికొండ నియోజకవర్గం టిక్కెట్ తోకల రాజవర్ధన్‌రావుకే నని, తాడికొండ నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో పొత్తు ఉంటే మంచిదేనని రాయపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో అధికారంలోకి వస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కాగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు మంచిమిత్రుడని అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించటం మంచిది కాదని అన్నారు. నాడు చంద్రబాబు అనుమతి ఇస్తేనే కదా జగన్ పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. అలాగే లోకేష్ పాదయాత్రకుకూడ అనుమతి ఇవ్వాలని రాయపాటి వ్యాఖ్యానించారు.

# వేలాది ఐటి ఉద్యోగులు ఇంటికి!

≫ చారు. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఇప్పటికే 11,000మందిని తొలగించింది. ఆ సంస్థ మొత్తం ఉద్యోగుల్లో ఇది 13 శాతానికి సమానం. ఈ తొలగింపులు అమెరికాలో వెంటనే అమల్లోకి వచ్చాయి. మిగతా దేశాల్లో మాత్రం స్థానిక చట్టాల ప్రకారం తీసివేతలుంటాయని చెబుతున్నారు.

ఐటి దిగ్గజం మైక్రోసాఫ్ట్ 10,000మంది ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. అయితే, వారందరినీ ఒక్కసారే తొలగించకుండా దశలవారీగా తొలగించనున్నట్టు ఆ సంస్థ పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరం చివరి వరకల్లా ఆ తొలగింపులుంటాయని తెలిపింది. లేఆఫ్ పద్ధతిలో తొలగింపుల ప్రక్రియను చేపట్టింది. అయితే, మైక్రోసాఫ్ట్‌లో తొలగిస్తున్న ఉద్యోగుల సంఖ్య 5 శాతానికి తక్కువేనన్నది గమనార్హం. తొలగింపునకు గురయ్యే ఉద్యోగులను ఊరడించేందుకు ఆ సంస్థ భారీ ప్యాకేజీలను ప్రతిపాదిస్తోంది. అమెరికాలో తొలగించే ఉద్యోగులకు 60 రోజులముందే నోటీస్ ఇస్తుంది. అంతేగాక పలు సౌకర్యాలను ఆరు నెలలపాటు వారికి కల్పిస్తుంది. ఇతర దేశాల్లో తొలగించే ఉద్యోగుల విషయంలో ఆయా దేశాల కార్మిక చట్టాలను అనుసరిస్తామని ఆ సంస్థ పేర్కొంది.

అమెజాన్ సంస్థ తొలగిస్తున్న ఉద్యోగులకు ఐదు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. కాగా, ఇటీవల రిక్రూట్ చేసుకున్నవారికి ఇచ్చిన ఫుల్‌టైం ఉద్యోగ ఆఫర్లను ఆ సంస్థ ఉపసంహరించుకుంది. మెటా సంస్థ కూడా ఉద్యోగ ఆఫర్లను రద్దు చేసింది. దీంతో, ఈ ఏడాదిలోనూ ఈ సంస్థల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ నెమ్మదిగా సాగేలా కనిపిస్తోంది. ఇక ఎలాన్‌మస్క్ సారథ్యంలోని ట్విట్టర్ మాత్రం తొలగించే ఉద్యోగుల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి పరిహారాన్నీ ప్రకటించలేదు. ప్రస్తుత ఉద్యోగులకు కూడా జీతాల్లో కోత విధిస్తోంది. కాగా, ట్విట్టర్ ఇండియా మాత్రం తొలగించిన ఉద్యోగులకు రెండు నెలల వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది.

కరోనా మహమ్మారి కథ దాదాపు ముగిసినప్పటికీ..ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు అది కలిగించిన నష్టం నుంచి చాలా దేశాలు ఇంకా తేరుకోలేదు. శ్రీలంక, పాకిస్థాన్‌లాంటి దేశాలది కొంత స్వయంకృతం కూడా ఉంది. ఇదే సమయంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపింది. దాంతో, త్వరలోనే ప్రపంచం మరో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కూడా ప్రపంచంలోని బడా కార్పొరేట్ కంపెనీలు తమ ఉనికికి ప్రమాదం రాకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించాయా..? అన్నది కూడా మరికొన్ని రోజుల్లో స్పష్టం కానున్నది.

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. చర్చలు వాయిదా.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** తీర్థయాత్రలు చేస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**కర్కాటకం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృథా ఖర్చులుంటాయి.

**కన్య:** కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకంగా వుంటాయి.

**వృశ్చికం:** స్త్రీలకు శుభ యోగం. ఆదాయానికి మించిన ఖర్చులు. సహనం అవసరం.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** ఉత్సాహంగా గడుపుతుంది. కుటుంబంలో వివాదాలు ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:23/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 435841
2nd Prize Rs.7000/- 99443
3rd Prize Rs.3500/-
06360 07866 20642 31620 35387
37299 50651 56326 82762 90447
4th Prize Rs.200/-
1795 3690 4379 5303 5684 6639 7151
7792 8813 9970
5th Prize Rs.100/-
0907 2087 2423 3992 4482 5070 5239
5625 7521 8618
6th Prize Rs.50/-
0023 1822 3076 4018 5435 7240 8584
0080 1922 3085 4039 5485 7300 8675
0110 2046 3209 4082 5542 7445 8687
0132 2097 3216 4132 5606 7489 8806
0168 2119 3244 4182 5750 7490 8886
0408 2122 3277 4658 6064 7574 8962
0546 2126 3295 4771 6213 7626 9040
0554 2175 3352 4844 6249 7697 9388
0567 2180 3404 4921 6268 7834 9613
0646 2340 3528 5036 6399 8072 9754
0703 2387 3548 5108 6402 8204
1036 2523 3603 5143 6467 8268
1473 2686 3694 5145 6936 8319
1488 2693 3855 5191 7025 8416
1796 3068 3899 5364 7208 8505

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 362326
2nd Prize Rs.7000/- 96042
3rd Prize Rs.3500/-
32747 34026 36937 44583 49757
55417 60322 69283 72034 92672
4th Prize Rs.200/-
2492 2704 4646 4782 5139 5475 6348
7635 7848 9230
5th Prize Rs.100/-
0325 1350 4124 6374 6949 7717 7834
7930 8460 9819
6th Prize Rs.50/-
0017 1990 3765 5206 6592 7823 9315
0113 2135 3903 5223 6707 7826 9341
0121 2139 4096 5721 6940 8008 9343
0447 2675 4101 5817 6988 8020 9634
0494 2925 4257 5871 7136 8088 9681
0526 2960 4400 5924 7141 8161 9768
0536 3032 4411 5926 7181 8296 9791
0821 3056 4466 5967 7186 8398 9879
1029 3072 4577 6010 7234 8611 9886
1121 3171 4630 6077 7341 8616 9937
1183 3386 4773 6225 7401 8739
1214 3387 4833 6270 7536 8937
1241 3418 4970 6285 7548 9022
1417 3464 5020 6450 7652 9118
1862 3488 5175 6475 7802 9224

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:23/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 145872
2nd Prize Rs.7000/- 71446
3rd Prize Rs.3500/-
10536 45465 45918 49918 52473
58745 63730 73443 73823 85062
4th Prize Rs.200/-
0961 1618 1802 2233 2571 2763 4287
6024 7270 8363
5th Prize Rs.100/-
2239 3903 4097 4100 5740 7326 8043
8273 9470 9481
6th Prize Rs.50/-
0078 1954 3327 4964 6482 7480 9203
0095 1981 3378 5123 6515 7489 9338
0576 2068 3647 5251 6746 7576 9379
0760 2130 3676 5325 6850 7745 9485
0760 2187 3783 5499 6891 8235 9635
0849 2218 3856 5572 6953 8272 9789
1010 2312 3868 5856 6965 8344 9820
1061 2465 3907 5888 6967 8642 9886
1141 2484 3956 5997 6983 8675 9937
1175 2595 3986 6095 7029 8850 9952
1215 2627 4268 6099 7113 8867
1357 3249 4286 6208 7174 8993
1370 3297 4369 6244 7202 9127
1611 3305 4763 6304 7379 9159
1941 3308 4913 6347 7465 9167

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 939568
2nd Prize Rs.7000/- 93720
3rd Prize Rs.3500/-
07451 11656 18631 19298 23247
39816 52731 53027 75737 94674
4th Prize Rs.200/-
1209 1651 1687 5861 6188 6516 6944
7462 9297 9892
5th Prize Rs.100/-
0948 1814 2025 3740 4471 4500 4845
5307 8561 9654
6th Prize Rs.50/-
0032 0910 1991 3598 5144 6161 8145
0083 0947 2014 3677 5211 6243 8652
0119 0955 2107 3693 5329 6244 9443
0122 1094 2135 3775 5425 6250 9504
0131 1111 2555 3804 5456 6348 9522
0403 1197 2751 3869 5500 6373 9583
0455 1227 2866 3907 5586 6395 9624
0566 1238 2908 4061 5623 6645 9642
0646 1370 2919 4224 5710 6909 9678
0666 1490 2960 4236 5869 6980 9783
0796 1601 2966 4300 5877 7086
0809 1619 3132 4368 5934 7317
0839 1678 3242 4641 6036 7671
0855 1754 3295 4832 6104 7795
0863 1983 3435 5042 6153 7955

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:23/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 575493
2nd Prize Rs.7000/- 55454
3rd Prize Rs.3500/-
14981 24955 33667 36248 50905
66613 66729 82901 87294 96676
4th Prize Rs.200/-
0196 0728 2710 2820 3002 4183 4817
5269 8303 8980
5th Prize Rs.100/-
2401 2475 2742 2838 3369 3561 7538
8220 9787 9806
6th Prize Rs.50/-
0003 2312 3869 4965 6544 7780 8933
0195 2436 3918 5214 6565 7913 8937
0429 2542 4010 5251 6617 7925 9132
0606 2555 4132 5284 6661 8124 9300
0695 2591 4172 5295 6751 8184 9326
0822 2624 4208 5358 6774 8194 9330
0898 2641 4237 5426 6806 8239 9333
0924 2686 4329 5462 6973 8267 9651
1245 2844 4459 5600 7027 8334 9923
1396 2864 4586 5616 7124 8407 9950
1646 2905 4593 6133 7178 8528
1817 2954 4598 6149 7353 8585
1972 3477 4740 6167 7481 8620
2069 3653 4847 6309 7612 8726
2231 3775 4895 6520 7655 8782

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 214685
2nd Prize Rs.7000/- 43476
3rd Prize Rs.3500/-
00656 07601 20678 22862 39582
40185 58216 75620 80687 96214
4th Prize Rs.200/-
1926 4036 4895 4915 5222 6068 7094
8705 9366 9626
5th Prize Rs.100/-
0174 1136 1263 2142 3245 4170 4730
5740 9139 9536
6th Prize Rs.50/-
0074 1667 3375 5432 6530 7439 8910
0086 1801 3522 5470 6541 7440 8976
0219 1806 3535 5591 6674 7532 9025
0270 1828 3564 5669 6696 7636 9159
0375 1850 3567 5766 6701 7739 9208
0702 2171 3612 5815 6714 8052 9261
0748 2244 3672 5919 6752 8066 9493
0795 2306 3771 6087 6905 8143 9733
0854 2394 4071 6100 6946 8318 9749
1168 2512 4271 6149 6986 8333 9857
1234 2649 4293 6158 7100 8467
1452 2948 4434 6166 7101 8760
1588 2971 4585 6168 7124 8806
1591 3019 5080 6512 7148 8850
1627 3056 5190 6526 7149 8852

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:23/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 329343
2nd Prize Rs.7000/- 49212
3rd Prize Rs.3500/-
08756 34577 40686 55729 59168
69183 79208 83627 86711 98381
4th Prize Rs.200/-
0906 1003 3529 5207 6495 8024 8094
8288 8905 9926
5th Prize Rs.100/-
0266 1424 1961 2945 3814 4132 5734
7353 7755 7993
6th Prize Rs.50/-
0009 2024 3068 4704 6092 7686 8853
0413 2446 3172 4827 6129 7707 8959
0781 2451 3295 4837 6329 7772 9128
0796 2519 3332 4850 6369 7813 9409
0881 2568 3353 5024 6504 7952 9614
1022 2613 3514 5083 6721 8090 9681
1174 2624 3691 5204 6743 8239 9710
1334 2633 3860 5267 6764 8312 9740
1359 2637 3964 5339 6979 8335 9748
1526 2703 3971 5578 7016 8342 9805
1563 2831 4389 5582 7230 8425
1803 2871 4461 5759 7282 8479
1914 2891 4511 5979 7304 8538
1934 2979 4646 5985 7365 8771
1995 3020 4696 6056 7370 8812

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 546821
2nd Prize Rs.7000/- 48692
3rd Prize Rs.3500/-
02263 15827 33192 47519 57441
70612 77385 80432 99297 99786
4th Prize Rs.200/-
0829 1065 1201 2673 3863 4347 7599
8680 9191 9975
5th Prize Rs.100/-
0276 1788 2350 4175 5410 5776 6957
7299 8051 8457
6th Prize Rs.50/-
0077 2587 3925 5435 6878 8083 9055
0141 2658 3971 5470 6939 8098 9060
0465 2675 4100 5508 6940 8154 9412
0723 2848 4145 5599 6955 8283 9417
0740 2863 4229 5791 6998 8331 9426
1116 2865 4307 5798 7006 8443 9557
1348 3067 4329 6090 7082 8464 9612
1506 3082 4395 6108 7220 8493 9634
1620 3163 4398 6219 7295 8551 9711
1811 3212 4576 6352 7430 8605 9957
1851 3390 4604 6394 7684 8611
1959 3540 4973 6605 7692 8632
1998 3557 5065 6619 7773 8731
2070 3775 5088 6843 7835 8815
2293 3783 5418 6867 7941 9050

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:23/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 627745
2nd Prize Rs.7000/- 33172
3rd Prize Rs.3500/-
02160 03407 07329 33885 34755
54048 62477 78921 86755 99963
4th Prize Rs.200/-
1339 1455 1616 1849 3873 5242 7838
9059 9467 9889
5th Prize Rs.100/-
1604 1919 2076 2581 3727 6626 7412
7573 9213 9785
6th Prize Rs.50/-
0033 1400 2901 4942 6431 7738 9245
0235 1461 2988 4956 6622 7847 9276
0506 1510 3226 4962 6669 7863 9326
0509 1552 3468 5133 6687 7887 9393
0559 1682 3475 5235 6716 8099 9454
0583 1819 3499 5305 6800 8117 9469
0683 1854 3500 5344 6805 8372 9558
0729 1880 3594 5464 6861 8453 9633
0788 1959 3611 5550 6917 8692 9892
0846 2280 3856 5796 7053 8763 9908
0890 2444 4013 6247 7318 8791
1186 2528 4348 6276 7459 8846
1296 2599 4529 6281 7615 8884
1302 2733 4577 6371 7644 8888
1328 2852 4893 6427 7718 9217

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 134541
2nd Prize Rs.7000/- 52342
3rd Prize Rs.3500/-
05002 22604 38685 42564 43086
59393 67598 77286 84080 98157
4th Prize Rs.200/-
0558 1990 2364 4147 4492 4796 4955
5301 7080 9886
5th Prize Rs.100/-
1547 2138 2876 3934 4042 4978 5151
5968 9479 9973
6th Prize Rs.50/-
0200 2304 3964 5210 6640 7875 9545
0234 2440 3993 5286 6645 8304 9608
0442 2470 4007 5441 6710 8395 9619
0606 2485 4039 5495 6717 8502 9684
0741 2494 4077 5544 6793 8575 9694
0812 3039 4190 5557 6795 8584 9733
1011 3324 4259 5586 6940 8608 9743
1415 3392 4357 5618 7060 8655 9850
1479 3432 4411 5632 7149 8891 9887
1680 3448 4697 5666 7281 9032 9986
1708 3489 4705 6225 7449 9059
1860 3718 4815 6365 7455 9102
1996 3883 4871 6366 7667 9117
2071 3894 4940 6397 7759 9320
2163 3910 5113 6573 7857 9437

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:23/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 952828
2nd Prize Rs.7000/- 74530
3rd Prize Rs.3500/-
17638 28710 39903 41528 52311
63334 74138 74715 85421 96534
4th Prize Rs.200/-
0124 1533 1672 3620 4457 4885 5222
7393 7781 9990
5th Prize Rs.100/-
0130 0546 0654 0830 2143 2724 3732
4257 9605 9920
6th Prize Rs.50/-
0200 1357 2493 4522 6508 7712 9097
0401 1690 2605 4613 6630 7835 9123
0488 1699 2829 4706 6653 7968 9249
0555 1783 3034 4711 6787 8177 9308
0589 1784 3052 4768 6808 8351 9366
0634 1796 3174 4901 6926 8365 9375
0693 1894 3296 5005 7001 8393 9395
0869 1911 3397 5434 7068 8555 9399
0882 2011 3731 5487 7097 8557 9705
0973 2090 3751 5710 7112 8687 9773
1011 2107 3780 5810 7214 8722
1154 2216 4157 5899 7379 8856
1155 2328 4244 6251 7466 8870
1285 2349 4346 6384 7482 8925
1332 2477 4514 6423 7545 9030

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 638557
2nd Prize Rs.7000/- 95742
3rd Prize Rs.3500/-
16951 27679 38206 38859 49279
49731 51597 62886 73973 84417
4th Prize Rs.200/-
1073 1771 2848 3502 3619 4907 6184
6634 8387 8478
5th Prize Rs.100/-
1179 1181 1626 3602 3833 4709 4758
4770 6877 7373
6th Prize Rs.50/-
0089 1864 3320 4509 6191 7315 8736
0256 1936 3445 4658 6210 7449 8759
0523 1946 3530 4823 6541 7497 8882
0593 2222 3673 4824 6567 7518 9302
0635 2315 3717 4856 6622 7702 9305
0639 2409 3734 4878 6785 7817 9375
0699 2473 3754 5018 6788 7891 9573
0801 2532 3760 5168 6809 7965 9630
1026 2660 3974 5335 6892 8183 9650
1339 2673 4028 5377 6935 8204 9961
1341 2690 4135 5408 7155 8268
1516 2896 4184 5643 7174 8461
1534 2971 4271 5895 7179 8484
1633 3042 4353 6055 7218 8575
1742 3168 4412 6186 7226 8667

# భక్తుల లగేజీలకు స్టేట్ ఆఫ్ ఆర్ట్ వ్యవస్థ!

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** "ఏడుకొండలవాడా గోవిందా....వేంకటరమణా గోవింద"అంటూ నిత్యం దేశవిదేశాల నుంచి పలురకాలుగా తిరుమలకు చేరుకునే భక్తుల్లో కాలినడకన కొండకు వచ్చే భక్తుల లగేజీలను డిపాజిట్ చేసుకుని, సురక్షితంగా భద్రపరచి తిరిగి అప్పగించేందుకు విమానాశ్రయాల తరహాలో "స్టేట్ ఆఫ్ ఆర్ట్ వ్యవస్థ"ను టిటిడిలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ఇందుకు ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌లు వినియోగిస్తామని, ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ విధానం వల్ల భక్తుల లగేజీ వాహనాలు ఎక్కడ వస్తున్నాయి, ఎంత సమయంలో భక్తులకు చేరవేసే అవకాశం ఉంటుందనేది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు.

భక్తుల లగేజీలకు మరింత భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ మాసం చివరివారానికి ఈ వ్యవస్థఅమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు తిరుపతి అలిపిరి మార్గం, శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టు మార్గంతోబాటు వైకుంఠం 1,వైకుంఠం2 క్యూ కాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోకూడా లగేజీలను డిపాజిట్ చేసుకుంటూన్నట్లు తెలిపారు. వీటన్నిటినీ సురక్షితంగా చేర్చడానికి విమానాశ్రయాల తరహాలో వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇఒ తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, సేవా,ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం వంటి వాటిపై సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి మీడియాప్రతినిధుల సమావేశంలో పలు అంశాలపై వివరించారు. తిరుమలలో భక్తుల సందర్శనార్థం ఎస్వీ మ్యూజియంను టాటా సంస్థ సహకారంతో 150కోట్లతో అత్యాధునికంగా ఆధునీకరిస్తున్నామని, ఈ ఏడాది డిసెంబర్‌నాటికి తిరుమలలోని ఎస్వీ మ్యూజియం స్టేట్ఆఫ్ఆర్ట్మ్యూజియంగా సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడ ఆలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనుభూతి కలిగించేలా 3డి వ్యవస్థ, పురాతన ఆభరణాలు, స్వామివారి బంగారు ఆభరణాలు వంటివాటిని ప్రదర్శనలో ఉంచడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 396 కల్యాణమండపాలు ఉన్నాయని, భక్తుల కోరిక మేరకు వీటిలో 12 కల్యాణమండపాలను 2.8కోట్ల రూపాయలతో పూర్తిగా పునరుద్దరించి, ఏసి, ఫర్నీచర్ వసతులు మెరుగ్గా కల్పించామన్నారు. తదనుగుణంగా మాత్రమే అద్దె పెంచామన్నారు. మిగిలిన 384 కల్యాణమండపాల అద్దె పెంచలేదన్నారు.

అదేవిధంగా 2019లో 13,025కోట్లుగా ఉన్న టిటిడి బ్యాంకు డిపాజిట్లు ఇప్పుడు 15,938కోట్ల రూపాయలు ఉందన్నారు. బంగారం డిపాజిట్లు 7,339కిలోల నుంచి 10,258కిలోలకు పెరిగాయన్నారు. ఇంకా విద్యాసంస్థల్లో పలుసంక్షేమ చర్యలు చేపట్టి, టిటిడి పాఠశాలలతోబాటు కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, సకల సౌకర్యాలు కల్పించామని ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఇంకా స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో పేదలకు అత్యుత్తమ వైద్యసేవలను అందిస్తున్నామని,డిసెంబర్ నాటికి ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకానుందని



తెలిపారు. వసతి కల్పన ద్వారా అదనపు ఆదాయం 109కోట్ల రూపాయలు గడించామన్నారు. తిరుమలలో 3కేటగిరిలలో అద్దెగదులు విభజించి సామాన్యభక్తులకు 132కోట్లతో కాటేజీలు ఆధునీకరించడం జరిగిందన్నారు. 50,100 రూపాయలు అద్దె గదుల ధరలను పెంచలేదని, ఈగదుల నిర్వహణకు 220రూపాయల వరకు భారం పడినా టిటిడి సామాన్యభక్తులకు భారం మోపలేదన్నారు.



## డ్రోన్ చిత్రీకరణపై టిటిడి అంగీకారం!

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ భద్రత దృష్ట్యా కట్టుదిట్టంగా భద్రత వ్యవస్థ నిఘా ఉన్నప్పటికీ, డ్రోన్‌కెమెరాతో ఆలయాన్ని చిత్రీకరించడంపై సంచలనం రేకెత్తించిన విషయంపై ఎట్టకేలకు టిటిడి అధికారులు స్పందించారు. ఈ డ్రోన్ వినియోగానికి టిటిడి ఐఒసికి అనుమతినిచ్చిందని, అయితే అత్యుత్సాహంతో ఆలయాన్ని డ్రోన్‌తో చిత్రీకరించారని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సోమవారం స్పష్టం చేశారు. డ్రోన్‌కు సంబంధించి ఐఒసికి అనుమతివ్వడం వాస్తవమేనని అన్నారు. అయినా ఆలయ భద్రత దృష్ట్యా, అసాంఘిక శక్తులకు అవకాశం లేకుండా చిత్రీకరించిన వీడియోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, యూట్యూబ్‌లో వీడియోను తొలగించామని ఇఒ వివరణ ఇచ్చారు. అయితే ఈ ఘటనపై పోలీసు కేసు నమోదు చేయించి, దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

ముందు ముందు ఎవరూ సప్తగిరుల్లో ,ఆలయం పరిసరాల్లో ఎక్కడా ఎలాంటి డ్రోన్లు వినియోగించకుండా యాంటీ డ్రోన్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. ఈ యాంటీ డ్రోన్ సిస్టమ్ కొనుగోలుపై భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్)తో చర్చలు కొనసాగుతున్నాయన్నారు.

## మొదటిఘాట్‌లో మినీవ్యాన్ బోల్తా

**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో సోమావారం సాయంత్రం ఓ మినీవ్యాన్ బోల్తా పడింది. డ్రైవర్ అజాగ్రత్తతో ఘాట్‌లో 9వ మలుపువద్ద జరిగిన ఈ ప్రమాదంలో వ్యాన్‌బోల్తా పడటంతో డ్రైవర్ యువరాజ్, మరొకరు చంద్ర తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రుయాకు తరలించారు.

## ఆరుగురు ఉద్యోగ సంఘం నేతలకు సంజాయిషీ నోటీసులు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు, పెన్షన్లు కోసం ఆ సంఘపూత సూర్యనారాయణ నేత గవర్నర్‌ను కలువడం వివాదంగా మారింది. ఈ విషయం ఏపీ ఉద్యోగుల సంఘానికి. ఎన్జీవోస్ సంఘానిరి నడమయ వివాదం తలెత్తింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని ఎనీజీవోస్ సంఘం నేత బండి శ్రీనివాసరావు ప్రకటించారు. కొంత అనుచిత పదజాలం ఉపయోగించారు. ఉద్యోగుల సంఘం రద్దవుతుందని ప్రకటించారు. బొప్ప రాజు వాదనను ఎన్జీవోస్‌లో కొందరు సీనియర్ ఖండించారు. ఇరు నాయకుల మద్య సమన్వయానిరి చర్యలు ప్రారంబించారు. తమ మద్య అభిప్రాయబేదాలు సహజమని జేఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాయని జెఏసీ అధ్యక్షుడు బోప్పరాజు వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఎన్జీవోస్ నేత దీన్ని టీ కప్పులో తుఫానుగా వర్ణించారు. ఈ నేపధ్యంలో ప్రభుత్వంపై గవర్నర్‌ను కలుసుకున్న ఆరుగురు లీడర్లుకు నోటీసులను సంజాయిషీ కోరుతూ ఇచ్చింది.

## వెంకన్న సేవలో మంత్రి చెల్లుబోయిన

**తిరుమల, జనవరి 23 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం సమాచార పౌరసంబంధా లశాఖ వెనుకబడిన తరగతుల శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కుటుం బంతో కలసి దర్శించుకున్నారు.

---

**Ref.B1/23/2023, dt.18-01-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, పాత రామవరం గ్రామము నందు ఎ.6.57 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: పాత రామవరం

| క్రమ సంఖ్య | సర్వే నం సబ్ డివిజన్ నం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 44-1 | 5.50 | 5.50 | జిరాయితీ పుంజ | షేక్ లాల్ సాహెబ్ | 42 | 43 | 44/2, 51 | వామన పల్లి గ్రామం | గుంపన -3 ఆరి-1 మామిడి-2 రాడి-4 వేప-38 నెమలి-1 సుబాబుల్-2 |
| 2 | 44-2 | 1.07 | 1.07 | జిరాయితీ పుంజ | షేక్ లాల్ సాహెబ్ | 44/1 | 44/1, 45 | 51 | 44/1 | |
| మొత్తం: | | | 6.57 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి.యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

---

**Ref.B1/26/2023, dt.18-01-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, ఓజుబంద గ్రామము నందు ఎ.3.11 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: ఓజుబంద

| క్రమ సంఖ్య | సర్వే నం సబ్ డివిజన్ నం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 4-2 | 5.37 | 2.00 | జిరాయితీ పుంజ | బొమ్మిడి వీరరాఘవమ్మ | 3 | 5 | 14 | 4/1,2 | వం |
| 2 | 20-2 | 1.11 | 1.11 | జిరాయితీ పుంజ | మడకం మల్లు దొర | 11 | 20/3 | 20/3 | 13, 20/1 | వం |
| మొత్తం : | | | 3.11 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

---

**Ref.B1/25/2023, dt.18-01-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ) మండలం, కొండలంపాలెం గ్రామము నందు ఎ.5.93 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: కొండలంపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నం సబ్ డివిజన్ నం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 19-2 | 2.72 | 2.72 | AWD (డి-పట్టా) | చోడి చిన్న రామస్వామి దొర | 17 | 21 | 21 | 19/1, 21 | జీడిమామిడి-54 కరక-2 కుంకుడు-4 వేప-5 |
| 2 | 22-2 | 2.95 | 1.08 | బంజరు | ఇజ్జపు వెంకటరమణ | 22/1 | 17 | 17 | 17 | జీడిమామిడి (చిన్నవి)-46 |
| 3 | 27-2 | 2.13 | 2.13 | జిరాయితీ పుంజ | ఇజ్జపు వెంకటరమణ | 29 | 27/5 | 27/3 | 27/1 | జీడిమామిడి-32 వేప-1 రాడి-2 నేరేడు-1 |
| మొత్తం: | | | 5.93 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

---

**Ref.B1/27/2023, dt.18-01-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, జియ్యంపాలెం గ్రామము నందు ఎ.23.01సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: జియ్యంపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నం సబ్ డివిజన్ నం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 8 | 12.36 | 12.36 | జిరాయితీ పుంజ | కారం అనసూయమ్మ | 2 | 7,10 | 9, జియ్యం పాలెం గ్రామం | జియ్యం పాలెం గ్రామం | జీడిమామిడి మొక్కలు-210 |
| 2 | 14-3 | 5.78 | 5.78 | జిరాయితీ పుంజ | కారం బాబూరావు దొర | 9 | 13,15 | 18 | 14/1 | మొక్క జొన్న రాడి-10 |
| 3 | 15-1 | 0.19 | 0.19 | జిరాయితీ పుంజ | కారం బాబూరావు దొర | 13 | 15/4 | 15/2 | 14 | మొక్క జొన్న |
| 4 | 15-4 | 4.68 | 4.68 | జిరాయితీ పుంజ | కారం బాబూరావు దొర | 15/3 | 16 | 18 | 15/2 | మొక్క జొన్న రాడి-8 కుంకుడు-2 |
| మొత్తం: | | | 23.01 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

---

**Ref.B1/29/2023, dt.18-01-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, రాజవరం గ్రామము నందు ఎ.1.58 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: రాజవరం

| క్రమ సంఖ్య | సర్వే నం సబ్ డివిజన్ నం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 28-5 | 3.16 | 1.58 | జిరాయితీ పుంజ | కురసం వెంకన్న దొర | 28/4 | 28/2,6 | 33 | 28/2 | బండారు-3 మామిడి-1 రాడి-6 వేప మొక్కలు-2 |
| TOTAL: | | | 1.58 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

---

**Ref.B1/28/2023, dt.18-01-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం – సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామం లోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం గంగవరం(ఏజెన్సీ)మండలం, పోతన్నదొర పాలెం గ్రామము నందు ఎ.24.84 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు బావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం(ఏజెన్సీ) గ్రామం: పోతన్నదొర పాలెం

| క్రమ సంఖ్య | సర్వే నం సబ్ డివిజన్ నం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 12 | 5.03 | 3.50 | జిరాయితీ పుంజ | వనమర్తి వీర వెంకట సత్య రామకృష్ణ | 13 | 14 | ఓజు బంద గ్రామం | 11 | రాడి-18 |
| 2 | 35-2 | 3.21 | 2.46 | జిరాయితీ పుంజ | కారం సింధు | 35/1 | 34 | 28 | 22 | -- |
| 3 | 35-2 | 3.21 | 0.73 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 35/1 | 34 | 28 | 22 | -- |
| 4 | 48-1 | 5.32 | 1.32 | జిరాయితీ పుంజ | కొమరం బుల్లియమ్మ | 46 | 48/2 | 50 | 49 | -- |
| 5 | 48-2 | 0.68 | 0.68 | జిరాయితీ పుంజ | కొమరం బుల్లియమ్మ | 48/1 | 46 | 47 | 48/1 | -- |
| 6 | 63-3 | 1.38 | 1.38 | జిరాయితీ పుంజ | కారం దుర్గా ప్రసాద్ దొర | 63/1 | 63/5 | 63/4, 5 | 63/2 | రాడి -18 జీడిమామిడి-4 (4సం.లు) |
| 7 | 63-5 | 0.72 | 0.68 | జిరాయితీ పుంజ | కారం దుర్గా ప్రసాద్ దొర | 63/1 | 62 | 55 | 63/3, 4 | రాడి -19 జీడిమామిడి-32 (4సం.లు) |
| 8 | 64-3 | 0.34 | 0.34 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 64/4 | 64/4 | 45 | 64/6 | – |
| 9 | 64-4 | 5.02 | 5.02 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 66 | 63 | 64/5 | 64/1, 6,3 | – |
| 10 | 68-1 | 4.66 | 4.66 | జిరాయితీ పుంజ | కారం అరుణశ్రీ | 69 | 67 | 68/2 | 42, 43 | -- |
| 11 | 69-3 | 0.91 | 0.91 | జిరాయితీ పుంజ | కారం లక్ష్మినారాయణ దొర | 73 | 69/4 | 69/2 | 69/1 | వేప-3 |
| 12 | 71-2 | 3.16 | 3.16 | జిరాయితీ పుంజ | కంగల అబ్బాయిదొర | 73 | 73 | 61 | 71/1 | దుంప తోట రాడి-1 |
| మొత్తం | | | 24.84 | | | | | | | |

పని గంటల సమయంలో 15ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరంవారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విష ఫలితాలను లక్షలు, కోట్ల మంది ప్రజలు అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# పోలవరానికి మోక్షమెప్పుడు?


ఆంధ్రప్రదేశ్ ప్రజల కలలపంట లక్షలాది ఎకరాల సాగునీరుతోపాటు మరెన్నో ప్రాంతాలకు తాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టు ఏ ముహూర్తాన శ్రీకారం చుట్టారోకానీ అన్నీ అడ్డంకులే. ప్రారంభించినప్పటి నుండి ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉంది. దాన్ని అధిగమించేసరికి మరొక అడ్డంకి. ఇలా అడ్డంకుల మీద అడ్డంకులు దాటుకుంటూముందుకు వెళ్తున్నా అడ్డంకులు ఆగడం లేదు.ఇలా దశాబ్దాల తరబడి ఆటంకాలతో నత్తనడక నడుస్తున్నది.ఈ అడ్డంకులు దాటుకొని ఎప్పటికి పూర్తవుతుందో ఇతిమిత్థంగా తెలియని పరిస్థితి. కేంద్రానికి కూడా ఈ విషయంలో పూర్తి స్పష్టత లేదని చెప్పొచ్చు. గోదావరి నుండి సముద్రంలో వృధాగా కలిసిపోతున్న వేలాది టిఎంసిల నీటి నుండి కొంతయినా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాటి పాలకుల ఆలోచనలకు 1941లోనే అంకురార్పణ జరిగింది. కానీ ఆనాటి నుండి ఏదోఒక అడ్డంకి వస్తూనేఉన్నది.ఒకదశలో పోలవరానికి మంగళం పాడినట్లేనని కూడా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఐదువందల కోట్లరూపాయల వ్యయంతో తాడిపూడి, పుష్కరం,ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత ఇక పోలవరానికి మోక్షంలేదని అనుకున్నారు. పోలవరం ఆయకట్టులోని దాదాపు ఏడులక్షల ఇరవైవేల ఎకరాల్లో పుష్కరం, తాడిపూడి ఎత్తిపోతల పథకాల ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీరుఅందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టి ఆగమేఘాలపై పూర్తి చేశారు. పోలవరం నిర్మాణం పరిశీలనలో ఉన్నప్పుడు ఆ రెండు ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ఏమాత్రం సమంజసం కాదని ఇంజినీరింగ్ అధికారులు అప్పట్లో స్పష్టంగానే చెప్పారు. పోలవరం నిర్మాణం జరిగి ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందించే పరిస్థితులు ఈ రెండుఎత్తిపోతల పథకాల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని అప్పట్లో ఇంజినీర్లు వాదించారు. కానీ కేవలం ప్రభుత్వాన్ని ఒప్పించగల సామర్థ్యం ఉన్న ఒకరిద్దరి అధికారుల ఒత్తిడి మేరకు ముందు, వెనుక ఆలోచించకుండా పోలవరం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా ఆనాటి పాలకులు ఆ రెండు ఎత్తిపోతల పథకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.ఇందుకు రాజకీయాలు కూడా పెద్ద కారణంగా చెప్పొచ్చు. తెలంగాణలో దేవాదుల ఎత్తిపోతల పథకం చేపడుతున్నాం కనుక అక్కడ ఆంధ్రప్రాంతాల్లో ఈ రెండు ఎత్తిపోతల పథకాలు చేపట్టకపోతే ప్రాంతీయ విబేధాలు ప్రజ్వరిల్లే ప్రమాదం ఉందని, పాలకులను భయపెట్టి భంగపడి వీటిని మంజూరు చేయించారు. ఇందులో కొందరు కాంట్రాక్టర్ల హస్తం కూడా ఉందని చెప్పొచ్చు. అంతటితో పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. కానీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలవరానికి మళ్లీ ప్రాణం పోశారు. చాలావరకు అడ్డంకులు దాటించారు. ఢిల్లీలో తనశక్తియుక్తులు అన్నీ ఉపయోగించి అనుమతులు తెచ్చారు. అప్పుడూ,ఇప్పుడు ప్రధానంగా ఉన్నది ముంపు సమస్యే. ఆ ముంపులో నష్టపోతున్నది ఎక్కువగా గిరిజనులే.మామూలు పౌరుల జీవనానికి, గిరిజనులజీవనానికి చాలా తేడాఉన్నది.తొంభైశాతంపైగా నిరక్షరాస్యులు.అమాయకత్వం మూర్తీభవించిన అడవి బిడ్డలు.అడవితోనే వారి జీవనం పెనవేసుకుపోయింది.తరతరాలుగా ఆ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ఆ ప్రదేశాలను వదిలి ఎక్కడికో వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోవడం అంటే ఒడ్డుకు విసిరివేసిన చేపపిల్లల వలే విలవిల్లాడిపోతారు. మన రాష్ట్రాలకు సంబంధించేకాదు ఈ సమస్య. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉంది. దేశంలో అత్యధికభూమి ముంపునకు గురయ్యేది, నిరాశ్రయులయ్యేది ఇక్కడే. దాదాపు మూడువందల డెబ్బైమూడు గ్రామాలకుపైగా లక్షాఐదువేల కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇప్పటివరకు పదిహేను,ఇరవై వేల కుటుంబాలకంటే పునరావాసం పూర్తికాలేదనే చెప్పొచ్చు. వీరు కోల్పోయిన భూమికి పరిహారంగా గిరిజనులకు ప్రత్యామ్నాయభూమి ఇవ్వడంతోపాటు పునరావాసకాలనీల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది.పునరావాస కాలనీలకు దాదాపు తొమ్మిదివేల ఎకరాలకుపైగా భూమిని సేకరించాల్సి ఉండగా సగం కూడా పూర్తయినట్లు లేదు. ఇక భూసేకరణ పునరావాసానికి దాదాపు ముప్పైఐదువేలకోట్ల రూపాయలు అంచనా వేస్తే ఇప్పటివరకు పదివేల కోట్లకు కూడా మించలేదనే చెప్పొచ్చు. 2022లోగా అన్ని పూర్తి చేసి ప్రాజెక్టునుండి నీటి విడుదల చేస్తామనేమాటలు కాగితాలకే పరిమితమైపోయాయి.మరొకపక్క ప్రాజెక్టునిర్మాణ వ్యయం కూడా పెరిగిపోతున్నది.కేంద్రవనరుల మంత్రిత్వ శాఖ 2017-18 ధరలప్రకారం ఆమోదం తెలిపిన యాభై ఐదువేల ఆరువందలయాభైఆరు కోట్లతోపాటు 2013-14 ధరలప్రకారం ముప్పైవేల ఏడువందల పెద్దనిమిది కోట్లకు సంబంధించిన వివరాలను కూడా కేంద్రం పంపింది.ఈ అంచనాలను పరిశీలించడానికి కేంద్ర ఆర్థికశాఖ మరొక కమిటీని నియమించింది.ఈ కమిటీ 2017-18 ధరలను నలభైఏడువేల కోట్లకుతగ్గించింది. తాగునీటి సరఫరా, విద్యుత్ బ్లాక్ నిర్మాణానికి అయ్యేఖర్చును వేరు చేశారు. మొత్తానికి ఇలా వ్యయ అంచనాలను తగ్గిస్తూ కేంద్రం చర్యలు తీసుకుంటుండడంతో ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకలో పడింది.దీనికితోడు మొన్నటి వర్షాలుకూడా ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకాలేకాదు నష్టాలు కూడా కలిగించాయి. ఇదే పరిస్థితికొనసాగితే పోలవరం నిర్మాణం మరోదశాబ్దం పట్టే అవకాశాలున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విభజన చట్టంప్రకారం కేంద్రం చొరవ తీసుకొని ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులుకేటాయించడమే కాదు ముంపునీటి సమస్యను మూడురాష్ట్రాల ప్రతినిధులతో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయంతీసుకొనిప్రాజెక్టును పూర్తిచేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

# ప్రజావాక్కు



## గ్రామీణ వలసలను నిరోధించాలి

నానాటికి మన ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలపై శీతకన్ను వేస్తూ, చిన్నతరహా నీటిప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానికసంస్థల బకాయినిధులు విడుదల చేయకపోవడం, ఉపాధి హామీ పని దినాలను తగ్గించడం వంటి కారణాలతో తాగునీరు,సాగునీరు,ఉపాధిసక్రమంగా లభించక, కరవు కాటకాలతో గ్రామీణరైతులు, రైతు కూలీలు పట్టణబాట పట్టడం ఎక్కువైంది. ఈవారంలోనే ఒక్క కర్నూలు జిల్లా గ్రామాల నుండి పదివేల మంది బతుకు తెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లారనే వార్తలు వెలువడ్డాయి.ఇక పట్టణాలు, నగరాలు వలసల ప్రవాహంతో కిక్కిరిసి మురికివాడలు, జల, వాయు,కాలుష్యాల వంటి ఎన్నో సమస్యలకు తోడు కొత్తగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలతో పౌర సేవలను సక్రమంగా అందించలేక స్థానిక యంత్రాంగాలు సతమతమవుతున్నాయి. ఇకనైనాఅసంపూర్తిగా మిగిలిపోయినహంద్రినీవా,నగరి కాలేరు, వెలుగొండ, అన్నమయ్యవంటి చిన్న తరహా నీటి ప్రాజెక్టులనైనా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

-తిరుమలశెట్టి, సాంబశివరావు, నరసరావుపేట

## కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీకి మోక్షమెప్పుడు?

కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనకు ఇప్పటికి 43 సంవత్సరాలు గడిచినా దానికి మోక్షం లభించకపోవడం బాధాకం. కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని1980లోనే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ వాగ్దానం చేశారు. తర్వాత 14 ఎపి పునర్విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని పొందుపరిచినా ఇప్పటికీఏఒక్క బడ్జెట్‌లోఆమోదం లభించలేదు.విభజన చట్టంలోని హామీలను ఆరునెలల్లోపు అమలుచేయాల్సి ఉండగా రాజకీయ కారణాలవలన కేంద్రం పక్కన పడేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచిత్రంగా 2021 జూన్ నెలలో ఇప్పుడున్న కోచ్ ఫ్యాక్టరీలతోనే దేశ అవసరాలు తీరుతాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రజలను బికారులుగా మారుస్తున్న కేంద్రం

ప్రజలకు రోజూ అవసరపడే వస్తువుల ధరలను పెంచుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నది కేంద్రప్రభుత్వం. నోట్ల రద్దు, జిఎస్టీ నిర్ణయాలు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టయింది. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట దేవుడెరుగు చేస్తున్న ఉద్యోగాలకే భరోసాలేకుండాపోయింది. ఇటీవల ప్రారంభించిన వందే భారత్ రైలు కూడా డబ్బులున్నవారి కోసమే అన్నట్టుగా ఉంది. తమది పేదలపార్టీ అంటారు. చేస్తున్న పనులేమో ధనవంతుల కోసమే అన్నట్టుగా ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

## కరోనా మింగిన విద్యాప్రమాణాలు

మనదేశంలో ప్రాథమిక విద్యాప్రమాణాలపై ఎప్పటికప్పుడు సర్వే చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ ప్రథమ్ తాజాగా విడుదల చేసిన తాజా గణాంకాలు విద్యపై కరోనా దెబ్బ ఎంతబలంగా ఉందో తెలియచేస్తున్నాయి. రెండేళ్ల తర్వాత ఆరు వందల జిల్లాల్లో ఏడు లక్షల మంది విద్యార్థుల్ని పరిశీలించి తయారు చేసిన ఆ నివేదిక ప్రకారం విద్యార్థుల్లో అభ్యసనం, గణితంలో ప్రతిభా సామర్థ్యాలు దశాబ్దకాలం నాటి స్థితికి దిగజారి వెనుకబడ్డాయి. రెండేళ్ల కరోనా కారణంగా మూతపడిన బడులు, అటకెక్కిన చదువులుఈదుస్థితికి కారణం.అయితే విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో పెరగడం శుభసూచకం. ఇప్పుడు అన్ని రాష్ట్రప్రభుత్వాలూ విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి. కోల్పోయిన విద్యాప్రమాణాలు త్వరగా సాధించేందుకు ప్రమాణాలు పెరిగేటందుకు కృషి చేయాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## డిగ్రీ తర్వాత నేరుగా పిహెచ్‌డి!

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఇక నుండి పిహెచ్‌డిలో ప్రవేశం పొందవచ్చని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రకటించింది. అయితే సంప్రదాయ కోర్సులైన బి.ఎ. బి.కామ్, బియస్సీ లాంటి డిగ్రీ కోర్సుపూర్తి చేసిన వారికి ఈ అవకాశం ఉందా? లేదా? యూజీసీ ప్రకటించిన దాంట్లో దీని ప్రస్తావన లేదు. పిహెచ్‌డి కార్యక్రమాన్ని లోపరహితంగా తయారు చేయాల్సిన బాధ్యత యూజీసీ అధికారులపై ఉంది. యూజీసీ ప్రకటించిన దానిప్రకారం బిఈ, బిటెక్, ఆనర్స్ గ్రీ, బీ ఫార్మసీ, ఫార్మా-డీ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో విద్యార్థులు పీజీతో నిమిత్తం లేకుండానే పిహెచ్‌డికోర్సుల్లో చేరేందుకుఅర్హులని ప్రకటించింది. అయితే పీజి లేకుండా పిహెచ్‌డి చేసిన అభ్యర్థులు లెక్చరర్ పోస్టుకుఅర్హులేనా? అన్న విషయం కూడాయూజీసీ అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

## అన్నారంలో బస్టాండ్ నిర్మించాలి

వరంగల్ జిల్లా పార్వతీగిరి మండలంలో అన్నారం గ్రామంలో ఉన్న దర్గా దర్శనంకోసం ప్రతిరోజు ప్రయాణికులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వస్తుంటారు.ప్రయాణికుల, యాత్రికుల, భక్తుల,సౌకర్యార్థం అన్నారంలో తప్పనిసరిగా బస్టాండ్ నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడి నుండి బస్సులు వరంగల్, వర్ధన్నపేట, తొర్రూర్, నర్సంపేట, బస్సుడిపోలకు వివిధమండలాలు వివిధ గ్రామాలనుండినడుస్తున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వస్తుంటారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కోర్టులు ప్రాంతీయ భాషల్లోనే నడవాలి..

**జిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షించడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రోసీడింగ్స్ తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం,రాజ్యాంగ ఆశయాలు, శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహన ఉండాలి.**



తడకమళ్ల మురళీధర్

ప్రామిసరీ నోటు విలువ మూడేళ్లు మాత్రమే ఉంటుంది. అంటే అప్పు పత్రం మీద రాసిన డబ్బు వడ్డీతో సహా తిరిగి చెల్లించకపోతే డబ్బు రాబట్టుకోవడానికి మూడేళ్లలోపుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. ఒక్క రోజు ఆలస్యమైనా దావా వేసే హక్కు కోల్పోతారు. ఒకవేళ గడువు చివరి రోజు న్యాయస్థానానికి అధికారిక సెలవు లేదా వేసవి కాలం సెలవులు లాంటివి ఉన్నట్లయితే తదుపరి పనిదినం రోజు దావా వేసుకునే అవకాశం ఉంది. ప్రామిసరీ నోటు రాసి ఇచ్చిన మూడేళ్లలోపు కొంత డబ్బు చెల్లించినట్లయితే మిగతా డబ్బు రాబట్టుకోవడానికి ఆ తేదీ నుండి మరో మూడేళ్ల గడువు లోపుగా దావా వేసుకోవచ్చు. డబ్బు రాబట్టుకోవడానికి విధిగా లాయర్ ద్వారా మాత్రమే నోటీసు పంపించాల్సిన అవసరం లేదు. డబ్బిచ్చిన వ్యక్తి స్వయంగా కూడా రాతపూర్వక నోటీసు పంపవచ్చు. మౌఖికంగా అడిగిన దానికి బలమైన సాక్ష్యం ఉండదు కాబట్టి రాతపూర్వక నోటీసు పంపటం ఉత్తమం. అడిగే వడ్డీ సహేతుకంగా ఉండాలి. చెక్కు ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా ఇచ్చిన అప్పును కూడా ఇదే విధంగా రాబట్టుకోవచ్చు. తిరిగి చెల్లించవలసిన అప్పు చెక్కు రూపేణ ఇస్తే, ఆ చెక్కు బౌన్స్ అయినట్లయితే ముప్పైరోజుల్లో ఆ విషయం తెలియచేస్తూ అప్పు చెల్లించాలని నోటీసు ఇవ్వాలి. నోటీసు ముట్టిన 15రోజుల్లో అప్పు చెల్లించకపోతే మరో నెల లోపుగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్రకారం క్రిమినల్ కేసు వేసుకోవచ్చు. దానితోపాటు చెల్లించిన అప్పు రాబట్టుకోవడానికి వ్యాజ్యం కూడా వేసుకోవచ్చు. ఏళ్లకొద్దీ ఒకరికే ఇల్లు అద్దెకిచ్చినా, ఏళ్ల కొద్ది ఒకరికే భూమిని కౌలుకిచ్చినా, కిరాయిదారు లేదా కౌలుదారు శాశ్వతంగా యజమాని అవుతాడనే అపోహ చాలా మందిలో ఉంది. ఇటువంటి సందర్భంలో యజమానికి ఉన్నటువంటి యాజమాన్య హక్కులపై పూర్తి భరోసా ఉంటుంది. రాజు కంటే మొండి గొప్ప అనే సూక్తి పాటించి కిరాయిదారు లేదా కౌలుదారు మొండికేస్తే దావా వేసుకోవాలనేది వేరు విషయం. ప్రతి వ్యాజ్యానికి వేర్వేరు కాలపరిమితి విధిస్తూ చట్టాలు చేయబడ్డాయి. చట్టం నిర్ణయించిన కాల పరిమితిలోగా వ్యాజ్యం వేయకపోతే శాశ్వతంగా హక్కు కోల్పోయే ప్రమాదముంది. భూమిలో హక్కు నిర్ణయ దావా, అక్రమ స్వాధీనంలో ఉన్న భూస్వాధీన దావా, మోటార్ వాహన ప్రమాదానికి బీమా కంపెనీ నుండి నష్ట పరిహారం కోరేదావా, చికిత్సలో డాక్టర్ల నిర్లక్ష్యానికి పరిహారంకోసం వ్యాజ్యం, భార్యాభర్తల వైవాహిక జీవితానికి సంబంధించిన వ్యాజ్యం ఇలా ప్రతి దానికి కాల పరిమితి విధించబడింది. ఈ విషయాల్లో ప్రజలకు కనీస అవగాహన కల్పించడం కోసమే



దేశంలోని ప్రతిజిల్లా, తాలూకా స్థాయి న్యాయమూర్తి తన పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లోని వాడవాడ సందర్శించి, ముందుగా ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక న్యాయవాదులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచులు, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో న్యాయసేవాధికార సంస్థలచట్టానికి అనుగుణంగా న్యాయ అవగాహన సదస్సులు విరివిగా నిర్వహించి, ప్రజలకు న్యాయపరమైన విషయాలను తెలియచేయడమే కాకుండా, ఇతర శాఖలలో వారు ఎదుర్కొనే సమస్యలను రాతపూర్వకంగా తీసుకొని, పరిష్కారానికి దోహదపడుతున్నారు. న్యాయమూర్తులు లేదా న్యాయవాదుల కోసం కాకుండా కక్షిదారులను దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయబడ్డాయి. అయితే కొన్నిసార్లు పార్లమెంటు, శాసనసభల్లో సరైన చర్చ జరగకుండానే రాత్రికిరాత్రే హడావిడిగా చేసే చట్టాలు కోర్టుల న్యాయసమీక్షలో వీగిపోతున్నాయి.అవసరమైతే చేయబోయే చట్టం ముసాయిదాను నిపుణుల అభిప్రాయం కోరుతూ పబ్లిక్ డొమైన్‌కు విడుదల చేయాలి. బాధితులు చట్టాలు కల్పించిన హక్కును నిర్భయంగా వినియోగించుకున్న నాడే ప్రజల్లో చట్టాలపై అవగాహన ఉన్నట్లు భావించవచ్చు. ఊహాజనితమైన కేసులు వేసే వారి పనిని కోర్టులే దండిస్తాయి. జిల్లా,తాలూకాస్థాయి న్యాయమూర్తులు ప్రతి వాయిదాకు కేసును పిలిచినప్పుడు న్యాయవాదిని మాత్రమే కాకుండా సంబంధిత కక్షిదారులను కూడా కోర్టులోకి పిలిచే బాధ్యతను తీసుకోవాలి. చాలామంది కక్షిదారులు కోర్టులోకి వెళ్లే అనుమతి ఉండదనే అపోహలో ఉండి, కోర్టు ఆవరణలోని చెట్ల కింద తమ న్యాయవాది చెప్పే వాయిదా తేదీ కోసం నిరీక్షించడం పరిపాటి. కేసు వాయిదాకు, జరిగే జాప్యానికి కారణాలు వారికి తెలియవు. అలా కాకుండా న్యాయమూర్తులు వారిని కోర్టు లోనికి పిలిస్తే ఆ రోజుటి కేసు ప్రోసీడింగ్స్‌తెలుసుకునే అవకాశం, తృప్తివారికి కల్పించినట్లవుతుంది. కోర్టులు క్రియాశీలకంగా వ్యవహరించినప్పుడే వాయిదాల కోర్టులు అనే అపోహ తొలగిపోతుంది. ప్రతిమనిషికి న్యాయవ్యవస్థ నిర్మాణం,రాజ్యాంగ ఆశయాలు,శాసన నిర్మాణం లాంటి ప్రాథమిక విషయాల్లో కనీస అవగాహనఉండాలి. పాఠశాల స్థాయి నుండే విద్యార్థినీ విద్యార్థులను కోర్టు ముందస్తు అనుమతితో అక్కడి కార్యకలాపాలను వీక్షించేందుకు తీసుకెళితే వారితోపాటు ఉపాధ్యాయులకు చట్టం-న్యాయం అనే విషయాలపై కొంత పరిణతి పెరుగుతుంది. ఇదే రీతిన శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పిస్తే యువతకు రాజ్యాంగ విలువలు అంటే ఏమిటోతెలుస్తుంది. ఓటేసి తామెన్నుకున్న నాయకుల పనితీరు గ్రహించి భవిష్యత్తులో మంచి ప్రజా నాయకులుగా ఎదిగే ఆస్కారం ఉంది. విద్యార్థినీ విద్యార్థులు, యువత,సామాన్య కక్షిదారులు చట్టాలను లోతుగా అర్థం చేసుకునే రీతిలో కోర్టుల్లో ప్రాంతీయ భాషలకే ప్రాధాన్యతనిచ్చే చర్యలు చేపట్టాలి. కొన్ని దశాబ్దాల క్రితమే కోర్టు కార్యకలాపాల్లో తెలుగును అమలు చేయాలంటూ విడుదలచేసిన రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు వివిధ కారణాల చేత అమలుకు నోచుకోలేదు.ముందుగా ఆంగ్లంలో ఉన్న చట్టాలను ప్రాంతీయభాషల్లోకి తర్జుమా చేసేచర్యలు యుద్ధప్రాతిపదికనఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి. సామాన్యకక్షిదారులే కాకుండా జూనియర్ న్యాయవాదులుకూడా ఆంగ్లంలో ఉన్నటువంటి చట్టాలను గ్రహించుటలో ఇబ్బందిపడుతున్నారనే వాస్తవాన్ని కాదనలేం.పౌరులు ముందుడగు వేయాలంటే ప్రభుత్వాల చేయూత అవసరం. ●

(రచయిత: విశ్రాంత జిల్లా న్యాయమూర్తి)

# పతనం అంచున పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ

శ్రీరామ్

నాడు అఖండ భారతావనిలో భాగమై నేడు 24కోట్ల జనాభాతో ప్రపంచంలో ఐదవ అత్యధిక జనాభా గల దేశం పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి జారుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. ఆసియా ఖండంలో శ్రీలంక అఫ్ఘానిస్థాన్‌ల తర్వాత అత్యంత తీవ్రమైన ఆర్థికసంక్షోభాన్నిఎదుర్కొంటూ అంతర్జాతీయ సహకారం కోసం పాకిస్థాన్ ఆశగా ఎదురుచూస్తుంది.భారతదేశం కంటే ఒక రోజు ముందుగా బ్రిటిష్ వారు నుండి స్వాతంత్ర్యం పొందిన పాకిస్థాన్ ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కానీ భారత్ మాత్రం ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థికవ్యవస్థగా ఎదిగి విశ్వగురువుగా ప్రపంచంలో అడుగులువేస్తూ తన ప్రస్థానాన్ని బలోపేతం చేసుకుంటుంటే పాకిస్థాన్ మాత్రం ఉగ్రవాద స్థావరంగామారి రాజకీయ అస్థిరతతో అవినీతితో దివాలా తీసిన ఆర్థికవ్యవస్థతో దేశ ప్రజలకు కనీస అవసరాలుకూడా కల్పించలేని దేశంగా ఆర్థికసంక్షోభంలోకి కూరుకుపోతున్న ఛాయలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. భారత ఉపఖండంలో శ్రీలంక ఆర్థికసంక్షోభాన్ని మరువక ముందే మరొకదేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని విలవిల్లాడుతున్నట్లుగా కనిపిస్తుంది. రోజురోజుకీ అడుగంటిపోతున్న విదేశీ మారక ద్రవ్యనిల్వలు వేగంగా పతనమవుతున్న పాకిస్థాన్ రూపాయి విలువ హైపర్ ఇన్‌ఫ్లేషన్‌తో ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగి విదేశీ రుణభారంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం దిశగా పయనిస్తుంది. గత యేడాది 16.6 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ మారక ద్రవ్య నిలువలు ప్రస్తుతం 5.6 బిలియన్ డాలర్లకు చేరుకొని మూడు వారాల దిగుమతులకు మాత్రమే సరిపోయే స్థాయికి విదేశీ మారకద్రవ్య నిల్వలు పడిపోవడంతో గ్యాస్‌పెట్రోలియం ఇంధన వంటనూనెలు లాంటివస్తువులను దిగుమతి చేసుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటుంది. దేశంలో ద్రవ్యోల్బణం 42 శాతానికి చేరుకోవడంతో వంటనూనెలు గోధుమపిండి, నెయ్యి లాంటి నిత్యావసర వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగిపోతున్నాయి. వంటనూనెలను అత్యవసర వస్తువుల జాబితా నుండి తొలగించారు. ప్రస్తుతం వివిధ వస్తువులపైన ఇచ్చేటటువంటి సబ్సిడీలు తొలగించడం వలన వినియోగ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.సబ్సిడీపైన ప్రభుత్వం ఇచ్చేగోధుమపిండి కోసం ప్రజలు పడిగాపులు కాయడమేకాదు మరికొన్ని చోట్ల తొక్కిసలాటలు కూడా జరుగుతున్న ఉదంతాలు పాకిస్థాన్‌లో కనపడుతున్నాయి.పాకిస్థాన్‌లో ఒకవైపు ఆర్థికసంక్షేమం మరొకవైపు ఆహారసంక్షోభం భవిష్యత్తులో తలెత్తే అవకాశం కనబడుతుంది.రష్యా నుండి నాలుగులక్షల 50వేల టన్నుల గోధుమలను దిగుమతి చేసుకోవడంవలన ఆహారసంక్షోభాన్ని అధిగమిస్తామని పాకిస్థాన్ భావిస్తుంది. కానీ రాబోయే రంజాన్ మాసం నాటికి ఆహారకొరత పాకిస్థాన్‌లో మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. డాలర్‌తో పాకిస్థాన్ రూపాయి మారకం విలువ 227 రూపాయలుగా రూపాయి విలువ పడిపోవడం వలన దిగుమతులపై తీవ్రప్రభావం చూపెడుతుంది. ఇంధనం, పెట్రోలు, గ్యాస్ లాంటి కీలకమైన వినియోగ వస్తువులను దిగుమతి చేసుకోవడానికి విదేశీ మారక ద్రవ్యనిల్వలు అడుగంటిపోవడం వలన పాకిస్థాన్ ప్రభుత్వం ఇంధన పొదుపు చర్యలకు ఉపక్రమించింది. ఇంధన పొదుపు చర్యలలో భాగంగా రాత్రి ఎనిమినిదిన్నరగంటలకే మార్కెట్లు మూసివేత పది గంటలకే రెస్టారెంట్లు, ఫంక్షన్‌హాల్‌ల మూసివేత లాంటి చర్యలు చేపట్టిందంటే పాకిస్థాన్‌లో పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. 2021 నాటికి పాకిస్థాన్ అప్పులు29 లక్షల 51వేల కోట్ల రూపాయలకి చేరుకోవడం వలన అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుండి మిత్ర దేశాలనుండి కొత్త అప్పులు పుట్టని స్థితిలోకి పాకిస్థాన్ వెళ్లిపోవడం వలన ప్రస్తుత పరిస్థితి నుండి గట్టెక్కే అన్ని మార్గాలు మూసుకుపోయినట్లుగానే కనబడుతుంది. ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్యనిధి లాంటి ద్రవ్యసంస్థలు అప్పు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. పాకిస్థాన్‌లో ఏర్పడిన పౌరప్రభుత్వాలున్నీ సైన్యం చెప్పుచేతల్లో వారి దయాదాక్షిణ్యాలపైన ఆధారపడిపనిచేయడం వలనరాజకీయ అస్థిరత మూలంగా పాకిస్థాన్ భారీమూల్యాన్ని చెల్లించుకున్నట్లుగా కనిపిస్తుంది.రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా పాకిస్థాన్ ఆర్థికసంక్షోభంలోకి నెట్టబడుతుంటే ప్రధానమంత్రి పదవిని కాపాడుకోవడానికి మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అధికారంలోకి రావడానికి, ప్రస్తుత ప్రధానమంత్రి షాబాష్ షరీఫ్ రాజకీయాలలో మునిగి తేలడం కూడా పాకిస్థాన్ ప్రస్తుత స్థితికి కారణంగానే భావించాలి. పాకిస్థాన్ పాలకుల అవినీతి కూడా పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థని పెద్దఎత్తున దెబ్బతీసింది అనేచెప్పాలి.పాకిస్థాన్ పాలకులు పాకిస్థాన్‌ని ఉగ్రవాదస్థావరంగా మార్చడం అఫ్ఘాన్‌పరిణామాలు ప్రతికూలంగా మారటం, కాశ్మీర్ ఉగ్రవాద ప్రేరిత కార్యకలాపాలకు ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సహాయం చేయడం, భారత్ నుండి భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉంది అనేక అపోహలతో రక్షణ రంగంపై అవసరానికి మించి బడ్జెట్‌లో ఖర్చు చేయడం, చైనా నుండి పెద్ద ఎత్తున అప్పులు తీసుకోవడంతో పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ తీవ్రసంక్షోభంలోకి నెట్టివేయబడింది అనేచెప్పాలి.ఇప్పటికైనా పాకిస్థాన్ పాలకులు భారత్‌పై తమ గుడ్డి వ్యతిరేకతను పక్కనపెట్టి భారత్‌తో వ్యాపార రక్షణశాంతి ఆర్థికపరమైన దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకుంటే పాకిస్థాన్‌కి అంతర్జాతీయంగా కలిసివచ్చే అంశమే. ఉగ్రవాద కార్యకలాపాలకు స్వస్తి చెప్పి ప్రపంచ ఆర్థికవ్యవస్థతో స్నేహ సంబంధాలు మెరుగుపరచకపోతే పాకిస్థాన్ మరింత తీవ్రమైన ఆర్థిక సంక్షో భంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. పాకిస్థాన్ ప్రస్తుతం సంక్షోభంనుండి బయటపడటానికి 30బిలియన్‌డాలర్లు అవసరమవుతుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తుంది. ●

# బయ్యారం ఉక్కు-విభజన చట్టం ఇచ్చిన హక్కు

గౌని ఐలయ్య

రాష్ట్రమంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 12.1.2023న జిందాల్ యండి సజ్జన్ జిందాల్‌తో సమావేశమై బయ్యారంలో ఉక్కు పరిశ్రమను పెట్టమని ఆ సంస్థను ఆహ్వానించి, కావలసిన అన్నిరకాల సహాయ సహకారాలందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వం బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టబోమని తెగేసి చెప్పిన తర్వాత కెటిఆర్ స్వయంగా జిందాల్ కేంద్ర కార్యాలయానికి వెళ్లి మరీ కేంద్రం ముందుకు రానందున మీరైనా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టండని కోరటంతో వారు తెలంగాణ ప్రభుత్వ పనితీరును తెగపొగిడి సానుకూలంగా స్పందించారు. షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజన చట్టాలను ఉల్లంఘించిన జిందాల్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ ఎలా పెడుతుంది? పెడితే ఆ పరిశ్రమ వల్ల ఈ ప్రాంత ప్రజలకు, ఆదివాసీలకు, గిరిజనులకు కలిగే లాభమేమిటి? స్పష్టం చేయాల్సిన బాధ్యత కెటిఆర్‌పైన, రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. గతంలో బయ్యారం ఉక్కును రక్షణ ప్రైవేట్ స్టీల్స్‌కు కేటాయిస్తే ఈ ప్రాంతప్రజలు పెద్దఎత్తున పోరాటాలు చేశారు.ప్రైవేట్ పరిశ్రమ వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, జాతి సంపదను దోచుకెళతారని తెలంగాణలో పెద్దఎత్తున ఉద్యమాలు పెల్లుబుకటంతో నాటి రోశయ్య ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఆనాడు ఈ ఉద్యమంలో టిఆర్‌ఎస్ పార్టీ కూడా పాల్గొన్నది. ఇదే టిఆర్‌ఎస్ నేడు అధికారంలో ఉండి బయ్యారం ఉక్కును జిందాల్‌కు కట్టబెట్టడానికి పూనుకొంటున్నది. జిందాల్ దేశంలోనే పెద్ద కార్పొరేట్ కంపెనీ. అలాంటి జిందాల్ ప్రైవేట్ కంపెనీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెడితే ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీఉండదు. ప్రైవేట్ కంపెనీలో గిరిజనులకు,స్థానికులకు ఉద్యోగాలు లభించవు. రిజర్వేషన్లు అమలుకావు. అసలు ప్రైవేట్ పరిశ్రమలు షెడ్యూల్డ్ ఏరియా అయిన బయ్యారంలో పెట్టడానికి రాజ్యాంగం అంగీకరించదు.జిందాల్‌కిస్తే పరిశ్రమ షెడ్యూల్ ఏరియా అయిన బయ్యారం పరిసరాల్లో ఉండదు. ఇక్కడి ఖనిజాన్ని వారు ఎక్కడోపెట్టే పరిశ్రమకు తరలిస్తారు. దీనివలన ప్రజలకు వీసమెత్తు ప్రయోజనం ఉండదు. ఈ విషయాలన్నీ కెటిఆర్‌కు, బిఆర్‌ఎస్‌పార్టీకి తెలియక కాదు. తెలిసి ఉద్దేశ్యపూర్వకంగానే ప్రైవేట్ వాళ్లను ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ ప్రజలు రక్షణ, ఆమోద కంపెనీలను వద్దన్నది జిందాల్‌కు కట్టబెట్టడానికి ఎంతమాత్రం కాదు. అసలు బయ్యారం ఇనుప ఖనిజంలో నాణ్యత లేదని,అందుకే ఇక్కడ ఉక్కు పరిశ్రమ పెట్టడానికి ముందుకు రావటం లేదని, ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం చెబుతూవచ్చింది. ఈ కారణం వల్లనే బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధ్యం కావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ పరిశ్రమకు పనికిరాని ఖనిజం జిందాల్‌కెలా పనికొస్తుంది? ఖనిజంలో నాణ్యత ఉండబట్టే లాభాలే ధ్యేయంగా



పనిచేసే కార్పొరేట్ కంపెనీ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడానికి ముందుకొస్తుందనేది వాస్తవం. బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను పెడతామని 2014 విభజన చట్టంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన బిజెపి ఎనిమిదేళ్లు సాగదీసి ఖనిజంలో నాణ్యత లేనందున బయ్యారంలో ప్రభుత్వ ఉక్కు పరిశ్రమ పెట్టలేమని తేల్చిచెప్పింది. విశాఖ ఉక్కులాంటి ప్రభుత్వరంగ పరిశ్రమలను తెగనమ్ముతున్న బిజెపి కొత్తగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడానికి సిద్ధంగా లేదని అందరికీ తెలిసిందే. కాని బిఆర్‌ఎస్ పార్టీని పెట్టి దేశవ్యాప్తంగా బిజెపికి ప్రత్యామ్నాయంగా నిలబడతామంటున్న కెసిఆర్ గారు విభజన హామీ అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రంతో పోరాడటానికి పూనుకోలేదు. కనీసం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి ప్రధానితో మాట్లాడే ప్రయత్నం కూడా చేయలేదు. పైపై ప్రకటనలు, రాజకీయ దీక్షలుతప్ప బయ్యారం ఉక్కుపై కెసిఆర్ చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. కేంద్రం ఉక్కు పరిశ్రమపెట్టలేమన్నదే తడవుగా ప్రైవేట్ జిందాల్ కంపెనీకి ఇవ్వచూపడం బిఆర్‌ఎస్ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిదర్శనం. కెసిఆర్ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో నాలుగులక్షల కోట్ల అప్పులు తెచ్చింది. లక్షాపదివేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్, 60వేల కోట్లతో మిషన్ భగీరథలాంటి ప్రజలు అడగని పథకాలను తెచ్చిన ప్రభుత్వం 30వేల కోట్లతో బయ్యారంలో ప్రభుత్వ ఉక్కుపరిశ్రమను పెట్టడం సాధ్యంకానిదేమీ కాదు. ప్రభుత్వ ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు కావలసిన అన్నివనరులూ ఇక్కడఉన్నాయి.విశాఖ స్టీల్స్‌కంటే ఎక్కువ లాభాలుగడించే అవకాశాలు, అనుకూలతలున్నాయి. ప్రభుత్వ పరిశ్రమ అయితేనే బయ్యారంలో పెట్టడానికిగాని ఆదివాసీ, గిరిజన, స్థానికులకు, నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి వచ్చిన లాభాలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.2015లోనే సెయిల్ ముందుకురాకపోతే జిందాల్‌కిస్తామని కెసిఆర్ చెప్పిన మాటను ఇప్పుడు కెటిఆర్ అమలు చేయనున్నారు. దీనిని తెలంగాణ ప్రజలు ఆమోదించరు. జిందాల్‌కివ్వటం వలన పార్టీకి లాభం ఉండవచ్చు కాని ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇది దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే నిర్ణయం తప్ప వేరుకాదు. బయ్యారం ఉక్కు ఎవరి భిక్షకాదు.సుదీర్ఘపోరాటాలతో విభజన చట్టంలోని 13వక్లాజు ద్వారా సాధించుకొన్న హక్కు.దానిని ప్రభుత్వాలు అమలు చేయకపోతే అందుకోసం పోరాడాలి. నిన్నటిదాకా రాష్ట్ర ప్రభుత్వమే వనరులు సమకూర్చటం లేదని కేంద్రం, కేంద్రమే ముందుకు రావడం లేదని రాష్ట్రం దొంగాట ఆడి ఇప్పుడు ఇద్దరూ ప్రజలనోట్లో మట్టికొట్టి బయ్యారం ఉక్కును కార్పొరేట్‌కు కట్టబెట్ట చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్వతహాగా బయ్యారంలో ఉక్కుపరిశ్రమ పెట్టే పరిస్థితి లేకపోతే వదిలేయండి. భవిష్యత్తులోనైనా ప్రజల ప్రభుత్వ పరిశ్రమకోసం పోరాడి సాధించుకోవడానికి అవకాశం మిగిలి ఉంటుంది.అంతేతప్ప మీ స్వప్రయోజనాల కోసం ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా నిర్ణయం తీసుకకండి. ●

(రచయిత: కన్వీనర్ బయ్యారం ఉక్కుపరిశ్రమ సాధన కమిటీ)

# రాజమండ్రి వల్లి సిల్క్స్‌లో నూతనంగా పట్టు చీరల విభాగం ప్రారంభం



**రాజమహేంద్రవరం, జనవరి 23, ప్రభాతవార్త బ్యూరో:** రాజమండ్రి కోటగుమ్మంలో గతేడాది డిసెంబర్ లో ప్రారంభించిన వల్లి సిల్క్స్ షోరూమ్ లో సోమవారం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామిజి వారి చేతుల మీదుగా నూతన పట్టు విభాగం ప్రారంభించారు. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి సీజన్ లో అనేక ఆఫర్లతో, లేటెస్ట్ కలెక్షన్స్ తో విస్మయపరచిన వల్లి సిల్క్స్ ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ సందర్భంగా నూతనంగా పట్టు విభాగాన్ని ఏర్పాటు చేసింది. వల్లి సిల్క్స్ డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ వల్లి సిల్క్స్ లో నూతనంగా ప్రారంభించిన పట్టు విభాగంలో పెళ్లిళ్లకు, పండుగలకు, అన్ని శుభా కార్యాలకు కావలసిన పట్టు వెరైటీలు లభిస్తాయని అన్నారు. లక్షకు పైగా చీరలు, 6000 పైగా వెరైటీలు, 250 నుండి 2 లక్షల వరకు వస్త్ర శ్రేణి లభిస్తుందని పేర్కొన్నారు. మహిళలు కోరుకునే కంచి పట్టు చీరలు, బనారస్, ఇక్కత్, కళంకారీ, ఆర్గాంజా, లైట్ వెయిట్ పట్టు, గద్వాల్, జార్జెట్ బనారస్, బంధాన్ని, డిజైనర్ వర్క్ సారీస్, పట్టు ఇక్కత్ పావడాస్ లాంటి ఎన్నో వెరైటీలు లభిస్తాయని పేర్కొన్నారు. పెళ్లి పట్టు చీరలతో పాటు వల్లి సిల్క్స్ లో ఇతర లేడీస్ వేర్ వస్త్రాలు, కిడ్స్ అండ్ మేన్స్ వేర్ వస్త్రాలు కూడా లభిస్తాయన్నారు. పెళ్లిళ్ల సీజన్ సందర్భంగా వల్లి సిల్క్స్ లో ప్రత్యేకమైన ఆఫర్స్ ఉన్నాయని మానేజ్మెంట్ పేర్కొన్నారు.

# నేతాజీ.. నేటి తరాన్ని క్షమించు...



యు.కొత్తపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త) : భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం తమ జీవితాలనే తృణప్రాయంగా విడిచిపెట్టిన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర రోజురోజుకు మసకబారుతుందడంలో అతిశయోక్తి లేదేమో. స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకోవలసిన నేటితరం వారి త్యాగాలను విస్మరిస్తోంది. దీనికి ఉదాహరణగానే ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి రోజైన సోమవారం మండలంలోని ఉప్పాడ పాత మార్కెట్ సెంటర్ లో ఉన్న ఆయన విగ్రహ అన్ని చూస్తే అర్థమవుతుంది. ప్రతి రోజు కాకపోయినా జయంతి వర్ధంతుల రోజులనైన వారి త్యాగాలను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడ ఉన్న నేతాజీ విగ్రహానికి చాలా ఏళ్ల చరిత్ర ఉంది. అయితే సోమవారం ఆయన జయంతిని పురస్కరించుకొని కనీసం నివాళులర్పించే మాట అటుంచితే విగ్రహాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్. అటువంటి మహనీయుని స్మరించుకోవటానికి నేటి తరానికి పట్టలేదు. ఓ స్వాతంత్ర సమరయోధ నిన్ను మరిచిన మా నేటితరం అజ్ఞానానికి క్షమించు. సమాజ సేవకే పాటుపడుతున్నామని చెప్పుకుని తిరిగే రాజకీయ నాయకులు కూడా విగ్రహం వైపు కన్నెత్తి కూడా చూడలేదు.

# స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా



**కాకినాడ జనవరి 23ప్రభాతవార్త బ్యూరో** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా..అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం 257 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలకు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని, సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫొటోలను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలు తమ జిల్లాస్థాయి సమావేశాల్లో స్పందన అర్జీలపై ప్రత్యేకంగా చర్చించాలని సూచించారు. అర్జీల పరిష్కారానికి క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశం చేయాలన్నారు. దరఖాస్తులు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. 1902, ముఖ్యమంత్రి కార్యాలయం తదితరాల ద్వారా స్పందన-జగనన్నకు చెబుదాం కింద అందే దరఖాస్తులను 24 గంటల్లోపు ఓపెన్ చేయాలని స్పష్టం చేశారు. ఫిబ్రవరి మొదటి సోమవారం అయిన 6వ తేదీన కోటనందూరులో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కాకినాడ ఎంపీ వంగా గీత కొద్దిసేపు స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ డా. కృతికా శుక్లాతో కలిసి అర్జీదారులతో మాట్లాడారు. ఆయా సమస్యలను నిర్దేశ గడువు (ఎస్-ఎల్ఏ)లోగా పరిష్కరించేందుకు అధికారులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో అందుబాటులోకి

## ఆధార్ సేవలు అందించేందుకు

# ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు

## జిల్లా కలెక్టర్, డా. కె. మాధవీలత



**రాజమహేంద్రవరం జనవరి 23, ప్రభాత వార్త బ్యూరో** జిల్లా లో ప్రతీ ఒక్కరికి ఆధార్ కార్డు అవసరం రావడం తో కలెక్టరేట్ లో అందుబాటులో కి ఆధార్ సేవలు అందించేందుకు ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్, డా. కె. మాధవి లత తెలిపారు. సోమ వారం జిల్లా కలెక్టర్ వారి కార్యా లయం లో ప్రత్యేక ఆధార్ కార్డు కేంద్రం ను మాధవి లత ప్రారం భించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు ను నవీకరణ చేసే ప్రక్రి యలో భాగంగా జనవరి 23, 24 రెండు రోజుల పాటు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏ ర్పాటు చేసామన్నారు సోమ వారం స్పందనకు వచ్చే ప్రజలు కోసం, ఉద్యోగస్తుల కోసం ఈ ప్రత్యేక ఆధార్ నవీకరణ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్, ఐరిష్, ఫోన్ నంబర్, చిరునామా తదితర నవీకరణ చేసుకోవడానికి ఇ క్కడ అవకాశం ఉందన్నారు. చిరునామా మార్పు కోసం తగిన నిర్ధారిత ధ్రువపత్రాలను (జెరాక్స్) తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ, భీమేశ్వరరావు జి.ఎస్.డబ్ల్యు ఓ అధికారిణి, వీణా దేవి, డిస్టిక్ కో ఆర్డినేటర్ కొండల రావు, తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడలో నాణ్యత ప్రమాణాలతో ప్రారంభించిన పృథ్వి టయోటా షోరూం

**కాకినాడ రూరల్, జనవరి 23 (ప్రభాత వార్త):** రూరల్ మండలం రాయుడుపాలెం సమీపంలో టయోటా కంపెనీ వారి పృథ్వి టయోటా షోరూం సోమవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. టయోటా షోరూమ్ చైర్మన్ మాలెంపాటి రమేష్ బాబు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో అత్యంత ఆధునిక సౌకర్యాలతో సేల్స్ , సర్వీస్ కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని, కొనుగోలుదారులకు పూర్తిస్థాయిలో ఫైనాన్స్ సౌకర్యం అందిస్తున్నామని తెలిపారు. మొదటి కొనుగోలుదారునకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ద్వారంపూడి వీరభద్రారెడ్డి, ప్రముఖ సినీ దర్శకులు కురసాల కళ్యాణ్, సంస్థ డైరెక్టర్ మాలేంపాటి పృథ్వి, సేల్స్ మేనేజర్ శివ, సర్వీస్ మేనేజర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నొక్కేసిన సొమ్ములు ఎక్కడ నాయకా..!

**కోడిపందేల నిర్వాహణ కోసం పలు పందేల బరుల వద్ద వసూళ్లు చేసిన సొమ్ములు మాయం అవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అల్లవరం మండల పరిధిలో పందేలకు సంబంధించి రెండు శాఖల అధికారులకు, సిబ్బందికి, మీడియాకు, కోజల పంపిణీకు ఇలా అనేక కోణాల్లో సేకరించిన సొమ్ములు ఎవ్వరికీ ఇవ్వకపోగా అసలు ఆ సొమ్ములు ఎక్కడ ఉన్నాయో తెలియక పలువురు తలలు పట్టుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. పోనీ వసూళ్లు చేసిన డబ్బు ఎవ్వరికైనా ఇచ్చారా అంటే అదీ లేకపోగా అక్కడ ఖర్చు చేశాం.. ఇక్కడ పంచిపెట్టామని భలే తిరకాసు పెడుతున్నారట.. దీంతో సొంత పార్టీలోనే పలువురు ఆ నాయకుడు, అతనితో పాటు ఉండే అనుచరులపైనే అనుమానాలు వ్యక్తం చేస్తుండగా తీవ్ర అసహనం వ్యక్తమవుతోన్న పరిస్థితి కనిపిస్తోంది.**

> కోడిపందేల నిర్వాహన పేరిట రూ.7లక్షలు మాయం?
> పేరొకరిది.. నోరకరిది చందంగా అల్లవరం పందేల వ్యవహారం
> ఓ నిర్వాహక నాయకునిపైనే అనుమానాలు.


**అల్లవరం, జనవరి 23, ప్రభాతవార్త:** అల్లవరం మండల పరిధిలో అయిదు గ్రామాలలో ఆరు చోట్ల కోడిపందేల బరులు ఏర్పాటు చేయగా పలు చోట్ల పలుచగా, మరికొన్ని చోట్ల బాగానే కోడిపందేలు సాగాయి. ఎప్పటిలానే పందేల బరుల వద్ద కోడిపందేలతోపాటు గుండాటలు, మద్యం దుకాణాలు నిర్వహించుకునేందుకు సదరు గుండాట, మద్యం దుకాణ నిర్వాహకుల వద్దనుంచి కొంత అడ్వాన్స్‌లు వసూళ్లు చేశారు. అయితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి వ్యూహాత్మక చర్యల వల్ల ఎక్కడికక్కడే గుండాట నిర్వాహణను, మద్యం విక్రయాలను పూర్తిగా నియంత్రించగలిగారు. దీంతో తీసుకున్న అడ్వాన్స్‌లు తిరిగి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిరది. వసూళ్లు చేసిన సొమ్ములు తిరిగి ఇవ్వకపోగా మండలం మొత్తం మీద మేమే అంతా చక్కబెడతామని పందేల నిర్వాహక

వార్త 8లో..



# ప్రభుత్వోద్యోగా రాజకీయనాయకుడా ఆ కార్యదర్శి ..?

## -ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి



**ఏలేశ్వరం జనవరి 23 (ప్రభాతవార్త):** ప్రత్తిపాడు నియోజకవర్గంలో అధికారులే రాజకీయ నాయకుల అవతారమిత్తి ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసమని అని ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి ప్రశ్నించారు. ఈ సంఘటన సంబంధించి ఎంపీపీ గొల్లపల్లి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తన చంబార్లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. మండలం లోని పెద్దనాపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకోటి మోహన్ కుమార్ బాబు ఆకారణంగా నలుగురు వాలంటీర్లను రిమూవ్ చేయడంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో తిరిగి వారిని ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో జాయిన్ చేయడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల అధ్యక్షుడు చాంబర్లో ఏర్పాటు పెద్దనపల్లి గ్రామంలో పెంటపాటి నాగార్జున రాజమహేంద్రపు అర్జున్ ఆడారి వీరబాబు, వేమాగిరి రాజు అను నలుగురు వాలంటీర్లను సర్పంచ్ సూచన మేరకు గ్రామ కార్యదర్శి శివకోటి మోహన కుమార్ బాబు తొలగించడం జరిగింది. దీనితో నిరుపేద వాలంటీర్లు ఉద్యోగం నుండి తొలగించడం అన్యాయమని ఎంపీపీ గొల్లపల్లి గ్రామ కార్యదర్శి మోహన్ కుమార్ బాబుని ప్రాధయ పడిన వారికి ఉద్యోగ నియమకం చేయలేదు. దీంతో వారు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించుగా కోర్టు వారికి తిరిగి వాలంటరీగా తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అయినా సరే కరుడుగట్టిన ఆ గ్రామ కార్యదర్శి కోర్టు తనకు ఆదేశాలిస్తుందని ఆ తర్వాతనే వారి నియమకం జరుగుతుందని ఖరాఖండిగా ఎంపీపీ నరసింహమూర్తికి తెలపడంతో ఆ వాలంటీర్లను మండల అదనపు బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ మండలాభివృద్ధి అధికారి సూర్యనారాయణ ను పెద్దపల్లి సచివాలయానికి రప్పించి ఆయన ద్వారా హైకోర్టు ఉత్తర్వులతో తిరిగి వాలంటీర్లుగా నియమించినట్లు గొల్లపల్లి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే వారిని తిరిగి ఉద్యోగంలో వేసే వరకు తాను విశ్రమించనని సవాల్ చేసిన గొల్లపల్లి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వరకు వెళ్లి వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వులను తీసుకువచ్చారు. గత నాలుగు నెలల నుండి వారు నిరుద్యోగులుగా తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితిలో ఉండగా ఎంపీపీ గొల్లపల్లి కి ప్రతి నెల వచ్చే గౌరవ వేతనం నుండి 40 వేల రూపాయలను తీసుకొని ఆ నల్గురు వాలింటర్ లకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు వంతున సోమవారం వారికి అందజేశారు. ఇందుకుగాను ఆ వాలంటీర్లు ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలా ఉండగా పెద్దనాపల్లి గ్రామ కార్యదర్శి మోహన్ కుమార్ బాబు ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లి గ్రామంతో పాటు లింగంపర్తి ,తిరుమాలి పంచాయతీలో కూడా ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారని, ఆయన ఇప్పటికే మూడు నాలుగు సార్లు సస్పెండ్ కు గురవడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వ అధికారి అయ్యుండి కూడా రాజకీయ నాయకుడిగా వ్యవహరించడం విచారించదగ్గ విషయమని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు. ఆయన వెనకున్న హస్తం ఎవరిదో గాని ఈయన మాత్రం రాజకీయ నాయకుడిగానే వ్యవహరించడం విడ్డూరమని ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రౌతులపూడి మండలాధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి, ప్రత్తిపాడు జడ్పిటిసి బెహరా రాజేశ్వరి, అన్నవరం దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ వాసిరెడ్డి జమీల్, ఏలేశ్వరం మండలం భద్రవరం ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల బాబ్జి, ప్రత్తిపాడు మండలం చెంతలూరు ఎంపీటీసీ సభ్యురాలు ఎం షర్మిల, చింతలూరు సర్పంచ్ పి గంగారాం , వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రీ మురళి, రౌతులపూడి మండలం మల్లంపేట సర్పంచ్ పి. తాతరావు తదితరులు పాల్గొన్నారు. ఇలా ఉండగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ అధినేతతో నియోజవర్గంలో ఉన్న నాలుగు మండలాల కు చెందిన ప్రజాప్రతినిధులను కించి పరచడంతో వారు తమ గోడును ఎవరితో చెప్పుకోవాలో తెలియక మనస్థాపానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వారంతా నియోజకవర్గ పెద్ద బాధితులు సంఘం గా ఏర్పడి ఈ కార్యక్రమంలో పాల్గొంటూ మదనపడ్డారు. కొందరైతే వారి బాధను బయటకు వ్యక్తం చేయలేక ఏడవలో నవ్వాలో తెలియక నవ్వుతూ ఏడుస్తున్నట్లు నటించారు. కొందరైతే తమను నియోజకవర్గ పెద్ద బహిరంగంగా ప్రజల ముందు పత్రిక భాషలో రాయలేని బూతులు పంచాంగాన్ని కూడా తమ వీడియోల్లో బంధించి విలేకరులకు చూపించారు.

# దివ్యాంగునికి ట్రై సైకిల్ అందించిన కలెక్టర్ శుక్లా



**అమలాపురం కలెక్టరేట్, జనవరి 23, ప్రభాతవార్త.** బుడ్డిగ నాగభూషణం అనే వృద్ధ దివ్యాగుడు అర్జీకి స్పందించి తక్షణమే అతనకు ట్రై సైకిల్ అందించడంతో అతను అనందంతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కృతజ్ఞతలు తెలుపుకున్న దృశ్యం. వివరాలలోకి వెళ్ళితే.. %×%కొత్తపేట మండలం ఆవిడి చిన చెరువు గట్టు గ్రామానికి చెందిన బుడ్డిగ భూషణం కి ప్రస్తుతం ఉన్న ట్రై సైకిల్ పాడైపోయిన కారణం చేత దానికి మరమ్మత్తులు చేయించుకోలేక ఇబ్బందులు పడుతూ పలు మార్లు స్థానిక అధికార్లకు విన్నవించుకున్నాడు. స్పందన లేకపోవడంతో సోమవారం అమలాపురం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న స్పందన లో అర్జీ పెట్టుకున్నాడు. అందిన అర్జీపై వెంటనే స్పందించి ట్రై సైకిల్ ను విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉచితంగా కలెక్టర్ శుక్లా అందించారు.

## బలభద్రపురం సత్తెమ్మ తల్లి అన్న సమారాధన



**బిక్కవోలు ప్రభాత వార్త జనవరి23** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి సంబరం సందర్భంగా ఈ రోజు అన్న సమారాధన నిర్వహించారు.సంక్రాంతి నాటి నుండి వైభవంగా జరుగుతున్న సంబరం ఈ రోజు అన్నదానం తో ముగించారు.వేలాది మంది ఈ అన్న సమారాధన లో పాల్గొని అమ్మ వారి ప్రసాదాల తో భోజనాలు చేశారు.ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అమ్మ వారిని దర్శించుకొని, అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి సోమేశ్వర రెడ్డి,సర్పంచ్ బుంగ రామారావు, వైస్ సర్పంచ్ నల్లమిల్లి వెంకటరెడ్డి, ద్వారంపూడి వెంకట కృష్ణారెడ్డి, , కొవ్వూరి సత్తిరెడ్డి (సత్తిబాబు), ముప్వ వెంకటేశ్వరరావు, కేత సుబ్రహ్మణ్యం, పెంకె నాగేశ్వరరావు, కానూరి అప్పారావు, తొండాపు వెంకటరెడ్డి, ఇళ్ల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. అదే సత్తెమ్మ తల్లి ఆశీస్సులతో ఆలయ కమిటీ వారు బలభద్రపురం కె.అర్.కె సంక్షేమ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు అన్నదానం చేసి రెండు పూటలా వారి ఆకలి తీర్చి ఆదుకోవడం జరిగింది అని ట్రస్ట్ వ్యవస్థాపకుడు కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు.

## ఘనంగా శ్రీ వీరభద్రుని సంబరం

### శ్రీ వీరభద్రుని దర్శించుకున్న ఎమ్మెల్యే గొల్లపల్లి



**జనవరి 23, ప్రభాత వార్త:** యానం నియోజకవర్గం యానం కనకాల పేటలో వేంచేసియున్న శ్రీ వీరభద్రుని సంబరం ఘనంగా నిర్వహించారు. శ్రీ వీరభద్రుని దర్శించు కోవడానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు ఆలయ ధర్మకర్త స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ వీరభద్ర ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కనకాల వీరబాబు, కనకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 46వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాఘమాసం తొలి సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కోనంబట్ల శ్రీరామచంద్రమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుండి శ్రీ వీరభద్రులను భక్తులతో కలిసి గౌతమీ నదిలో స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులతో కలిసి జమ్మి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ అన్నదానం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు వీరముట్టలచే వీరనాట్యం రాత్రి 12 గంటలకు ఆలయ కమిటీ చే కంకణం కట్టించుకుని ఉదయం నుండి ఉపవాస దీక్షలో ఉన్నవారికి నిప్పుల గుండం తొక్కే అవకాశం కల్పించారు.

## అప్పనపల్లిలో వీరభద్రస్వామి సంబరం



**మామిడికుదురు.జనవరి23 ప్రభాతవార్త.** మండలం లోని అప్పనపల్లి గ్రామంలో సోమవారం వీరభద్రస్వామి సంబరం వైభవంగా జరిగింది. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు భక్తుల కోలాహలం బాణాసంచా కాల్పుల,నృత్యాల నడుమ స్వామి వారిని వైనతేయ గోదావరి నది వరకు తీసుకు వెళ్లారు.నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం నది ఒడ్డున తులా వీరన్న కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వీరభద్రస్వామి సంబరాన్ని వైభవంగా నిర్వహించారు.స్థానిక వీరభద్రస్వామి ఆలయం వద్ద విఘ్నేశ్వరపూజ,శమీవృక్షం వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఈ పూజా కార్యక్రమాల్లో పలువురు భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన బాబి





**కాకినాడ రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో స్పందన ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు పాల్గొన్నారు. భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ వారిచే మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం యువనేత నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని సాయిబాబా, శివాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వృద్ధులకు మహిళలకు చీరలను, రగ్గులను పంపిణీ చేశారు. కొల్లుబోయిన అచ్యుత్ భారీ గజమాలతో పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నారా లోకేష్ ఈ నెల 27 తేదిన "యువ గళం" పేరుతో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి సుమారు 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర ప్రజలతో మమేకం అవడం జరుగుతుందని, నారా లోకేష్ ఆధ్వర్యంలో నూతన ఉత్సాహంతో తెలుగుదేశం పార్టీ ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారపు మహేష్, కర్రి వెంకటరాజు, తాతపూడి రామకృష్ణ, పలివేల త్రిమూర్తులు, పాలిక ఉషారాణి, సూర్య ప్రకాష్, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## లోకేష్ పాదయాత్ర దిగ్విజయం కావాలని బర్ల ప్రత్యేకపూజలు

**కోరుకొండ జనవరి 23 (ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని,ఈనెల 27వ తేదీన లోకేష్ పాదయాత్ర 4వేల కిలోమీటర్లు 400 రోజులు దిగ్విజయం కావాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల.బాబురావు కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కోరుకొండ కాపవరం జంక్షన్ నుండిశ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం దిగువ మెట్ల వరకు డోలు సన్నాయి,భాజా భజంత్రీలతో ర్యాలీగా తరలివచ్చి శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి400కొబ్బరికాయలు కొట్టి, నారా లోకేష్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,వారి కుటుంబ సభ్యులకు వేద పండితులతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27వ తారీకు నుండియువగళం పేరుతో మొదలు పెడుతున్న పాదయాత్రదిగ్విజయంగా పూర్తి కావాలని కోరుతూ400 రోజులకి రోజుకి ఒక కొబ్బరికాయ చొప్పున400కొబ్బరికాయలుస్వామివారి పాదాల దగ్గర కొట్టడం జరిగిందని, ఆలయానికి వచ్చే భక్తులకు అన్నసమారాధననిర్వహించడం గొప్ప అవకాశం గా భావిస్తున్నాననిబర్ల. బాబురావుఅన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నానని బర్ల అన్నారు.

# గల్లీగల్లీకి బెల్టుషాప్

## పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

**రౌతులపూడి, జనవరి 23( ప్రభాతవార్త ):** తుని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న రౌతులపూడి మండలంలో గల్లి గల్లి కి మద్యం బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉన్నటువంటి మద్యం అమ్మకాలను అధికారులు పట్టించుకున్న దాఖలాలేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యదేచ్ఛగా బెల్ట్ షాపుల్లో లూజు విక్రయాలు జరుగుతున్నాయి. రౌతులపూడి, రాజవరంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలు నుండి మద్యం కొనుగోలు చేసి మూడు పువ్వులు, ఆరు కాయలు వలె వ్యాపారం కొనసాగిస్తున్నారు. నిరోధించాల్సిన ఎక్సైజ్ అధికారులు కమిషనర్ ఆదేశాలు బేఖాతర్ చేసి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. గ్రామాల్లో మద్యం బెల్టు షాపులకు మద్యం ఇచ్చే సంబంధిత షాపు, సిబ్బందిపై చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశాలు ఉన్నాయి. మద్యం కొనుగోలుదారులకు బిల్ ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ సిబ్బంది ఇవ్వటం లేదని మద్యం ప్రియులు పేర్కొన్నారు. ఒక వ్యక్తికి మూడు సీసాలు కంటే ఎక్కువ సీసాలు ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అయినప్పటికీ బెల్ట్ షాపులకు యదేచ్ఛగా ఇచ్చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణలో మద్యం ఏరులై పారుతుంది. దీంతో యువకులు మద్యానికి బానిసలైఇల్లు, ఒళ్ళు, గుల్ల చేసుకుంటున్నారు. దీనిపై జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని మండల గ్రామస్తులు కోరుతున్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే జగనన్న లక్ష్యం

### ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు గోకవరం మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్

**గోకవరం,జనవరి 23 ప్రభాత వార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని, అలాగే జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని గోకవరం మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్ అన్నారు.సోమవారం ఆయన



మీడియాతో మాట్లాడారు.. గోకవరం మండలానికి సంబంధించి మండల సచివాలయ కన్వీనర్ గా నియమించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. తన పై ఇంత నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు సంతోషంగా ఉందని, ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మండల ప్రాంతంలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందివ్వడం జరిగిందని, ఇంకా ఎవరైనా ఉంటే వారి వివరాలు సేకరించి పథకాలు వచ్చేలా చేస్తామని చెప్పారు. ఎవరికైనా ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని అన్నారు. గోకవరం మండల ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి రెడీగా ఉన్నామని కన్వీనర్ దాసరి రమేష్ అన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కాకినాడ సిటీ, జనవరి 23,(ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ లు కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం నగర తెలుగు యువత ఆధ్వర్యంలో సాంబమూర్తి నగర్ అందుల శరణాలయం నందు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నవీన్,కొండబాబులు మాట్లాడుతూ నారా లోకేష్ ఈ నెల 27 తేదిన "యువ గళం" పేరుతో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి సుమారు 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర ప్రజలతో మమేకం అవడం జరుగుతుందని, నారా లోకేష్ ఆధ్వర్యంలో నూతన వరవడితో తెలుగుదేశం పార్టీ ముందుకు నడిపిస్తున్నారని, జగన్ రెడ్డి మోసాలు, ప్రభుత్వ దొల్లతనాన్ని కప్పిపుచ్చేందుకే కార్యక్రమాల్ని అడ్డుకోవడం జరుగుతుందని, జిఓ1 సాకుగా చూపిస్తూ అమానుషంగా అరెస్టులు చేయడం, సభావేదికను పోలీసులే స్వయంగా తొలగించడం, చంద్రబాబు పర్యటనలో అడుగడుగునా పోలీసులు ఆటంకాలు సృష్టిస్తూ పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నం, అక్రమ కేసులు బనాయించడం వంటి చర్యలకు పోలీసులు దిగారని, ఇదేమని ప్రశ్నిస్తే పోలీసు చట్టం-1861 అమల్లో ఉందిని జీఓ ఆర్టీ-01 ప్రకారం పర్యటన కుదరదని పోలీసులు చంద్రబాబుగారికి నోటీసులు ఇవ్వడం



వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని, లోకేష్ ను అడ్డుకునేందుకు, సభలు, సమావేశాలు, రోడ్ షోలు, ర్యాలీలు, పాదయాత్రను, ప్రజల్ని చైతన్యపరిచే కార్యక్రమాలను అడ్డుకునేందుకు మాత్రమే వర్తిస్తుందా అని విమర్శించారు.ఈ కార్యక్రమలో నగర అధ్యక్షులు మల్లిపూడు వీరు, చింతలపూడి రవి, నీలకాయల సన్నీ కుమార్, గదులు సాయిబాబా, పలివెల రవి అనంత కుమార్, తుమ్మల రమేష్, వనమాడి మోహన్ వర్మ, బంగారు సత్యనారాయణ, తుమ్మల సునీత, చిక్కాల సత్యవతి, మల్లాడి చిన్న, ఉమ్మి బాలాజీ, ఎం.డి అన్సర్, మూగు రాజు, చోడుపిల్లి ప్రేమ్, ఎస్కే రహీం, ఎం.డి జిలాని, రిక్కా లక్ష్మి, యరిపిల్లి రాము, చూడుపిల్లి సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు అధికారుల సమక్షంలో పరిష్కారం

### -ఎమ్మెల్యే జ్యోతులు చంటిబాబు



**గండేపల్లి జనవరి 23 (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన గండేపల్లి లో గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు అధికారుల సమక్షంలో పరిష్కారం కోసం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజలకు జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు అందుతున్నాయా లేదా అని ప్రతి కుటుంబ సభ్యులను అడగడం జరిగిందని ప్రజలంతా సంతృప్తి వ్యక్తం చేశారన్నారు ఇంకా కొన్ని మిగిలి ఉన్న పనులకోసం అధికారులను సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొరబాబు కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్ , అడపాల ఆంజనేయులు, తాళ్లూరి మధు కుమార్, గండేపల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హైవే పై ఆక్సిడెంట్ నివారణకు చర్యలు

### -70 కేసులు నమోదు 30 వేల నగదు జరిమానా వసూలు.

**ఏలేశ్వరం జనవరి 23 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ఎస్పి రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు, పెద్దాపురం డి.ఎస్.పి ఎంకటేశ్వర రావు, ప్రత్తిపాడు సీఐ కె . కిషోర్ బాబుల ఆదేశాల మేరకు ఏలేశ్వరం మండలం చిన్నంపేట వద్ద గల 16 వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదకర పరిస్థితుల్లో నడుపుతున్న వాహనాలను నిలుపుదల చేసి వాటిపై జరిమానా విధిస్తూ ప్రమాదాలు నివారణకు చర్యలు చేపట్టినట్టు ఏలేశ్వరం ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ సోమవారం తెలిపారు. ఇటీవల కాలంలో హైవే పైన ఎక్కువగా ఆక్సిడెంట్స్ అవుతున్నందున, వాటిని నివారించే చర్యలో భాగంగా ఎస్సై సిహెచ్. విద్యాసాగర్ , సిబ్బంది తో కలిసి కాకినాడ నుండి రాబడేన ప్రమాదకర పరిస్థితిలో నడుపుతున్న వాహనాల సమాచారం మేరకు స్పీడ్ గా వెళ్తున్న వాహనాలను నిలిపి చిన్నింపేట సెంట్రల్ నందు సోమవారం 70 కేసులు నమోదు చేసి,30,000 రూపాయలు నగదు వసూలు చేసినట్లు ఎస్సై సిహెచ్ .విద్యాసాగర్ తెలిపారు. చిన్నంపేట వద్ద ప్రమాదకర వేగంతో నడుపుతున్న వాహనాలను నిలుపుదల చేసి కేసు నమోదు చేస్తున్న ఏలేశ్వరం ఎస్సై , సిబ్బంది



## రహదారి భద్రతా నియమాలను పాటించాలి

### ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

### -రావులపాలెంలో రహదారి భద్రతా వారోత్సవాలు

**రావులపాలెం, జనవరి 23 (ప్రభాతవార్త) :** తరగతి గదుల నుండే భావి భారత పౌరులు తయారవుతారని అలాంటి విద్యార్థులు రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలు అలవరచుకోవాలని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం రావులపాలెం సెయింట్ పెట్రిక్స్ పాఠశాల ఆవరణలో జరిగిన రహదారి భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మారుతున్న ఆధునిక ప్రపంచంలో రహదారి భద్రతా నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, విద్యార్థి దశ నుండే రహదారి భద్రతా నియమాలను అందరూ అలవరచుకోవాలని సూచించారు. రావులపాలెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వాహన డ్రైవర్లతో పాటూ మండలంలోని



9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వినూత్నంగా వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఎల్.ఇ.డి. స్క్రీన్ ల ద్వారా వివిధ వీడియోలు, ఫోటోల రూపంలో రోడ్డుపై వాహనాన్ని ఎలా నడపాలి ఎలా మలుపులు తిప్పాలి, మలుపులు తిప్పేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రావులపాలెం నుండి సిద్ధాంతం వరకు గల జాతీయ రహదారిని బ్లాక్ స్పాట్ గా జాతీయ రహదారి భద్రతా సంస్థ వారు ప్రకటించారని ఆయన తెలిపారు. అనంతరం రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతీ పాఠశాల నుండి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులకు చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడేపల్లి నాగమణి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎంపిపి బొక్కా ప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కర్రి నాగిరెడ్డి, ఎస్సై వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

### - ఆర్జీలు స్వీకరించిన ఏడిసి కార్పొరేషన్‌లో - స్పందన్



**కాకినాడ సిటీ, జనవరి 23,(ప్రభాతవార్త)** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎడిసి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలు ఎదుర్కునే సమస్యలను నిర్ణీత వ్యవధిలో, నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎడిసి నాగ నరసింహారావు తెలిపారు. న్యాయపరమైన, ఆర్థిక అంశాలతో ముడిపడిన సమస్యలు మినహా మిగిలిన వాటన్నింటినీ వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా దరఖాస్తులు అందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకట్రావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## కొంకుదురు ఉన్నత పాఠశాలలో నేతాజీ జయంతి వేడుకలు



**బిక్కవోలు ప్రభాత వార్త జనవరి23 .** బిక్కవోలు మండలం కొంకుదురు ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన వాళ్లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరని కొంకుదురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొవ్వూరి అమ్మిరెడ్డి అన్నారు. 127వ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో బోస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీ.శ. 1897వ సంవత్సరంలో ఒరిస్సాలో జానకీనాథ్ బోస్ మరియు ప్రభావతి దత్ దంపతులకు 9వ సంతానంగా బోస్ జన్మించారని ఆయన తెలిపారు. చదువులో ఎప్పుడూ ముందుండే బోస్ తండ్రి కొరిక మేరకు సివిల్ సర్వీసెస్ లో ఉద్యోగంలో చేరాడు. అయితే బ్రిటిష్ ప్రభుత్వానికి ఊడిగం చేయడం ఇష్టం లేక ఆ ఉద్యోగాన్ని కొద్ది కాలానికే వదిలేసాడు. అనంతరం స్వరాజ్ అనే పత్రికకు ఎడిటర్ గా చేరి స్వాతంత్ర్య సముపార్జనలో పత్రికను ఒక కీలక ఆయుధంగా మార్చాడు. గాంధీజీ అహింసావాదం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మగా బోస్ మాత్రం సాయుధ పోరాటమే ఏకైక మార్గమని ప్రజలకు బోధించాడు. వారి దారులు వేరైనప్పటికీ వారి లక్ష్యం మాత్రం ఒక్కటే నని, కార్యసాధనకై ఆనాటి నాయకుల కృషి, పట్టుదల లను నేటి విద్యార్థి లోకం ఆదర్శంగా తీసుకోవాలని అమ్మిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరామారెడ్డి. కృష్ణసాయి, ఈశ్వరరెడ్డి, వలీషా , వాణిసులోచన, అప్పారావు, చౌదరి,రాజశేఖర్, శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ పనులు ప్రతిష్టాత్మకంగా చేయాలి



**మామిడికుదురు. జనవరి23 ప్రభాతవార్త.** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ పనులను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా డిమాండ్ చేశారు.ఈమేరకు పార్టీ నాయకులు సోమవారం మామిడికుదురు మండల తహశీల్దార్ సిహెచ్. నాగలక్ష్మమ్మ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేమా మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలనే సంకల్పంతోకోట్లాది రూపాయలు వెచ్చించి చేపట్టిన ఈపనులు అంతంత మాత్రంగా సాగుతున్నాయన్నారు. అదేవిధంగా గరీబ్ కళ్యాణ్ పథకం ద్వారా రేషన్ దుకాణాలలో ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న ప్రాంతాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదని, అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కంకిపాటి సుబ్బారావు, కటికిరెడ్డి తమయ్య నాయుడు, నన్నేషా హుస్సేన్, పసుపులేటి మహాలక్ష్మిరావు,వేగి వెంకటేశ్వరరావు,బండారు పళ్లంరాజు, కోటిపల్లి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రైతులకు 2 లక్షలు ఓఎన్ జిసి పరిహారం మంజూరు

### ఎమ్మెల్యే గొల్లపల్లి కి కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ రైతులు



**యానాం జనవరి 23, ప్రభాతవార్త :** యానాం నియోజకవర్గం యానాం ఒఎన్జీసీ రెండవ గ్యాస్ పైపులైను నిర్మాణం వల్ల నష్టపోతున్న దరియాలతిప్ప ఎస్సీ ఫీల్డ్ లేబర్ సొసైటీ భూముల రైతాంగానికి ఒక్కోరైతుకు ఎకరానికి రూ.2లక్షలు చొప్పున పరిహారం మంజూరైనట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తెలిపారు. సోమవారం ఆయన క్యాంప్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. సముద్రంనుంచి వేస్తున్న గ్యాస్ పైపులైను గౌతమీగోదావరికి ఆనుకుని ఉన్న సుమారు వంద ఎకరాల్లోని ఎస్సీఫీల్డ్ లేబర్ సొసైటీ భూముల మీదుగా వెళుతుందని ఈ నేపథ్యంలో రైతులు తమ భూములను నష్టపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో మొదటివిడతగా 50 మంది రైతాంగానికి రూ. కోటి రూపాయిలను ఆయా లబ్ధిదారుల అకౌంట్లలో జమ అయినట్లు తెలిపారు. మిగిలిన రైతాంగానికి త్వరలోనే పరిహారం మంజూరవుతుందన్నారు. ఈ సందర్భంగా తమ భూములకు ఓఎన్జీసీ నష్టపరిహారం కై విశేష కృషి చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ కు దరియాలతిప్ప రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**గండేపల్లి జనవరి 23(ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మురారి గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి రాజు ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, ఉండవల్లి శ్రీను తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పరాక్రమ దివాస్



**కొత్తపేట జనవరి23 ప్రభాతవార్త:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి "పరాక్రమ దీవాస్"ని ఘనంగా నిర్వహించారు, కొత్తపేట మండలం వాడపాలెం బోస్ సెంటర్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి భారతీయజనతా పార్టీ జిల్లా మరియు మండల అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి మరియు బీజేపీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ స్వచ్ఛ భారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఆయన అడుగుజాడల్లో యువత నడిస్తే భవిష్యత్ తరాలకు భావి భారత పౌరులను ఈ దేశానికి అందించినట్టు అవుతుందని సత్యానందం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రముక్ కృష్ణ శర్మ,పచ్చిపులుసు గుప్తా,బండారు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రజానాయకుడు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

### చేపట్టనున్న యువగలం పాదయాత్ర విజయప్రదం కావాలని ప్రత్యేక అర్చనలు

**కొత్తపేట జనవరి23 ప్రభాతవార్త:** కొత్తపేటలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,బొడిపాలెం వంతెన వద్ద ఆంజనేయ స్వామి ఆలయం లో 108 కొబ్బరికాయలు కొట్టి లోకేష్ ఆరోగ్యం గా ఉండి తాను చేపట్టిన యువగలం పాదయాత్ర కుప్పం నుండి ఇచ్చాపురం వరకు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతంగా సాగాలని పూజలు నిర్వహించారు అనంతరం ఆలయం వద్దనుండి టీడీపీ కార్యకర్తలు అందరూ భారీ ర్యాలీ గా తరలివెళ్లి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు వితరణ చేసి అక్కడనుండి బండారు స్వగృహానికి చేరుకొని పార్టీ శ్రేణులు కార్యకర్తల మధ్యన బండారు కేకే కట్ చేసి పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



**ముమ్మిడివరం జనవరి 23 ప్రభాతవార్త**
దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారితో పోరాడిన మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అసిస్టెంట్ ప్రొఫెసర్ పి విజయకుమార్ పేర్కొన్నారు స్థానిక ఉషాకిరణ్ ఐటిఐ లో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆర్గనైజేషన్ అధ్యక్షులు కన్నీడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు కరస్పాండెంట్ ఎం త్రిమూర్తులు ప్రిన్సిపాల్ ఎం మనోజ్ ఎన్ రాంజీ అరుణ్ కుమార్ సిహెచ్ శ్రీనివాసరావు పి రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## వారాహి రథయాత్రను విజయవంతం చేయండి

**ముమ్మిడివరం జనవరి 23 ప్రభాతవార్త**
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి రథయాత్రను విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు బాలకృష్ణ పిలుపునిచ్చారు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రచార రథయాత్ర ప్రారంభిస్తారని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు వైసీపీ అరాచకాలు అక్రమాలను అంతమొందించి రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు సుపరి పాలన అందించాలనే ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ ఈ రథయాత్రను చేపట్టారు అన్నారు

## వైభవంగా వీరభద్రుని సంబరం..



**అంబాజీపేట, జనవరి 23, ప్రభాతవార్త..**
అంబాజీపేట శివారు కొర్లపాటివారిపాలెంలో పరసా రాజా, విశాలాక్షి, పరసా భరత్, నిర్మల దంపతుల ఆధ్వర్యంలో సోమవారం వీరభద్రస్వామి సంబరాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత వీరభద్రున్ని పురవీధుల్లో గ్రామోత్సం నిర్వహించారు. కొర్లపాటివారి పాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిపారు.

## కలుపు మందు తాగి వ్యక్తి మృతి

**ముమ్మిడివరం జనవరి 23 ప్రభాతవార్త**
మద్యం మత్తులో ఒక వ్యక్తి కలుపు మందు త్రాగి మృతి చెందాడు ముమ్మిడివరం మార్కెట్ ప్రాంతానికి చెందిన చప్పిడి వీరబాబు 42 పి మల్లవరంలో ఉంటున్నాడు ఆదివారం ముమ్మిడివరం మార్కెట్ ప్రాంతంలో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వచ్చి అతిగా మద్యం సేవించి ఆ మత్తులో కలుపు ముందు తాగి అపస్మారక స్థితి కి లోనయ్యాడు దీంతో అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించారు అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు అతని భార్య భవాని ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెలుగు ఉపాధి కార్యాలయాల్లో నీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు

**రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త**
రాజవొమ్మంగి మండల మహిళా సమైక్య కార్యాలయం వద్ద మండల పరిషత్ నిధులతో బోరుని ఏర్పాటుకు సోమవారం రాజవొమ్మంగి ఎంపీడీఓ బాపన్నదొర పూజలను చేయగా డ్రిల్లింగ్ పూర్తి చేశారు. రాజవొమ్మంగి మహిళా సమైఖ్య కార్యాలయంలో ప్రతినెలా జరిగే మండల సమైఖ్య సమావేశాలు, వివో ఏల సమావేశాలు, ఉపాధి హామీ సమావేశాలకు వచ్చే ఉద్యోగులు, మహిళలు నిత్యావసరాలు, త్రాగునీటి కోసం ఇబ్బంది పడటం జరిగేది. ఈ నూతన బోరుకి మోటార్ ను ఏర్పాటు చేసి పూర్తిగా సమస్యను పరిష్కరించటం జరుగుతుందని రాజవొమ్మంగి ఎంపీపీ గోము. వెంకటలక్ష్మి అన్నారు. ఎంపీడీవో బాపన్నదొర, ఎంపీపీ పాలకవర్గ సభ్యులకు మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం. వరలక్ష్మి, ఆదినారాయణ, ఏపీవో సురేష్ కుమార్ , ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**ముమ్మిడివరం జనవరి 23 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ముమ్మిడివరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు స్థానిక పార్టీ కార్యాలయంలో తెలుగు యువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పాల్గొని భారీ కేకును కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు ఆయన ఆయన మరింత ఉన్న శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ నెల 27వ తేదీ నుండి కుప్పం నుండి ఇచ్చాపురం వరకు చేపట్టే నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర లో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం ముమ్మిడివరం ప్రభుత్వ



ఆసుపత్రిలో రోగులకు పాలు పళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద నాగిడి నాగేశ్వరరావు చెల్లి అశోక్ తాడి నరసింహారావు పొద్దోకు నారాయణరావు అద్దాని శ్రీనివాసరావు గొల్లపల్లి గోపి ఏళ్ల ఉదయ్ నల్ల రాంజీ అడబాల సతీష్ కుమార్ మెండి కమల బొక్క రుక్మిణి కాశి మూర్తి దాసరి నాగేశ్వరరావు లతోపాటు పలువురు పాల్గొన్నారు

## లోకేష్ పాదయాత్రతో టీడీపీకి పూర్వ వైభవం..

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి..

**అంబాజీపేట, జనవరి 23, ప్రభాతవార్త..**
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుండి యువగళం కార్యక్రమం ద్వారా కుప్పం నుండి ఇచ్చాపురం వరకు చేపట్టనున్న పాదయాత్రతో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రానుందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిది దాసరి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. నారా లోకేష్ జన్మదినంను పురష్కరించుకుని స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలంటూ 108 కొబ్బరికాయలను కొట్టారు. అనంతరం ఊరేగింపుగా స్థానిక నాలుగురోడ్ల సెంటర్ కు చేరుకుని పుట్టినరోజు కేక్ ను కట్ చేసారు. ఈ సందర్భంగా దాసరితో పాటు చిన్నం బాలవిజయారావు,బొంతు గంగాధరరావు, గణపతి వీరరాఘవులు, మందపాటి కిరణ్ కుమార్, అను రాజేశ్వరీలు మాట్లాడుతూ గత మూడున్నరేళ్ళుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు



చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఒకే ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టి రాష్ట్రాన్ని ఆంధకారంలోకి నెట్టేసారని విమర్శించారు. పాలనలో ఉన్న లోపాలను ఎత్తిచూపిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను, ప్రజలను, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కుల, మత, వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎత్తి చూపేందుకే నారా లోకేష్ 400 రోజులపాటు నాలుగువేల కి.మీ పాదయాత్ర చేపడుతున్నారని తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన చేపడుతున్న పాదయాత్రలో ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూడాలని అమ్మవారిని మ్రొక్కుకున్నామన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుస్తులను పేదలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి, సాంస్కృతిక విభాగం జిల్లా అధికార ప్రతినిధి రవణం రాము, నాయకులు అరిగెల బలరామమూర్తి, దొమ్మేటి శ్యామ్, పెదపూడి శ్రీను, మందపాటి అనిత, గుమ్మడి నాగమణి, మేడిది శ్రీనివాసరావు, గోడా సత్యనారాయణ, కమిడి అబ్బు,ఓలేటి రాజు, మంద రాజేష్, తిరుమునాదం హనుమంతరావు, పితాని కేశవలు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర విజయవంతానికి సుదర్శన హోమం

**సఖినేటిపల్లి,జనవరి 23,ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా, జనవరి 27వ నుండి నాలుగు వందల రోజులపాటు నాలుగు వేల కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్చాపురం వరకు చేయబోతున్న పాదయాత్ర విజయవంతం కావాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో అంతర్వేది లక్ష్మీ నర్సింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు, సుదర్శన హెూమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ తొమ్మిదు నెలల్లో తెలుగుదేశం పార్టీ పెట్టి రాజకీయాలలో ఒక చరిత్ర సృష్టించిన నందమూరి తారకరామారావు మనవుడుగా, ఒక విజనరి నేతగా ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచి, పద్నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు రాజకీయ వారసుడు గా లోకేష్ పాదయాత్ర తో కొత్త చరిత్ర ను లిఖించబోతున్నాడని అన్నారు.



రాష్ట్రంలో యువత తో బాటు,అన్ని వర్గాల వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలే ఎజెండాగా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్, రుద్రరాజు వెంకటరామరాజు, అడబాల యుగంధర్, గుబ్బల శ్రీనివాస్, తాడి సత్యనారాయణ, వనమాలి మూలా స్వామి, పిండి సత్యనారాయణ, మోకా పార్వతి, గెడ్డం సింహ, చెల్లుబోయిన శ్రీనివాస్, బోళ్ల వెంకటరమణ, బోళ్ల సతీష్, పోతురాజు కృష్ణ, సత్యవరప్రసాద్, కడలి ఏడుకొండలు, దాసరి వాసు, చెల్లింగి జనకిరామయ్య, అంతర్వేది పాలెం పుల్లయ్య, కవురు శ్రీనివాస్, కడలి మోహన్, సమ్మలదీవి చంద్రరావు, బేతినీడి శ్రీనివాస్, తాడి మోహన్ బాబు, గుండుబోగుల వాసు శంకరగుప్తం గోపి తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర నిర్విఘ్నంగా సాగాలని ప్రత్యేక పూజలు

**పి.గన్నవరం జనవరి 23 (ప్రభాతవార్త)** మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర నిర్విఘ్నంగా సాగాలని ఆకాంక్షిస్తూ టిడిపి నాయకులు సోమవారం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు పాల్గొని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో అన్నింట ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నారా లోకేష్ పాదయాత్ర చేపడుతున్నారని తెలిపారు. యువ గళం పేరిట జరుగుతున్న ఈ పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువత సమస్యలపై పోరాటానికి తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం లోకేష్ జన్మదిన వేడుకలను పరిష్కరించుకొని టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు, టిడిపి నాయకులు బొండాడ నాగమణి, పులపర్తి వెంకట లక్ష్మి, మట్టపర్తి రామకృష్ణ, గోగి రమేష్, సంసానిపెద్ది రాజు, పులపర్తి రవి కుమార్, మద్దుల రాజేశ్వరి, ఆరుమిల్లి లాల్ బాబు, శేరు శ్రీను బాబు, గుత్తుల రామకృష్ణ, నక్క వీర వెంకట సత్యనారాయణ, తదితరుల పాల్గొన్నారు.



## మంజూరైన పెన్షన్ను అందించాలంటూ కలెక్టర్‌కు వినతి

**అమలాపురం కలెక్టర్ రేట్, జనవరి 23, ప్రభాతవార్త.** చర్మ, డప్పు వాయిద్య కళాకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ స్థానిక ప్రజాప్రతినిధులు కక్ష సాధింపుతో తమకు అందించడం లేదంటూ జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్న సంఘటన. సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్వహిస్తున్న స్పందన లో ఫిర్యాదు. రామచంద్ర పురం నియోజకవర్గం రాయవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన 13 మంది చర్మ, డప్పు వాయిద్య కళాకారులకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసినట్లు గత నెలలో తమ గ్రామ వాలంటీర్లు తెలప్పడం జరిగిందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు చర్యలతో జనవరి 1న అందవల్సిన పెన్షన్ నేటికి మాకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున చర్మ డప్పు వాయిద్య కళాకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ను తమకు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్ష శుక్లా కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం లో కాకడ కొండబాబు, బత్తిన బుజ్జి, వేమగిరి వెంకన్న బాబు, నూటిక పెద్ద తదితరులు ఉన్నారు.

## పేరూరులో ఉచిత వైద్య పరీక్షలు....

**అమలాపురం రూరల్, జనవరి 23, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామ సచివాలయంలో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం నిర్వహించారు. పేరూరు పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎం శాంతిలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ ప్రారంభించారు. అనంతరం వైద్య బృందం నేతృత్వంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వైద్య సదుపాయాలు తీసుకురావాలన్న దృఢ సంకల్పంతో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎస్ అమృత, భూలక్ష్మి, కార్యదర్శి ఆర్ ఎస్ఎస్ సురపురాజు, సూపర్వైజర్ కామేశ్వరరావు, జి నిహారిక, కె మంగాదేవి, మోటూరి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాలు..

**అంబాజీపేట, జనవరి 23, ప్రభాతవార్త..**
మండలంలోని మాచవరం ఇటికాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాల్యాయి. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పి.గన్నవరం మండలం పోతవరం ప్రభల దిబ్బకు చెందిన కోరం లక్ష్మణరావు తన మోటారు సైకిల్ పై మాచవరం పంచాయతీ మెట్లకాలనీలో ఉన్న తన అత్తవారింటికి వెళుతున్నాడు. ఇటికాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయం వద్దకు వచ్చే సరికి అంబాజీపేట నుండి పి.గన్నవరం వైపు వెళుతున్న లారీ మోటారు సైకిలిస్టు లక్ష్మణరావును ఢీ కొట్టింది. దాంతో లక్ష్మణరావుకు తీవ్రగాయాలు కాగా అమలాపురం ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడు లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్.సీ కె.హరిశ్చంద్రప్రసాద్ తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలంటూ రిలే నిరాహార దీక్ష

**అమలాపురం కలెక్టరేట్, జనవరి 23, ప్రభాతవార్త.** 108 అంబులెన్స్ లో ఉద్యోగాలు చేస్తున్న ఈఎంటి, పైలట్ లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షా శిబిరంలో కూర్చున్న 108 ఉద్యోగస్తులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ మేరకు 108లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటి, పైలట్ లను వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పరిగణించి ఉద్యోగ భద్రత కల్పించాలనిడిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో పని ఒత్తిడి తగ్గించే విధంగా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. అరబిందో యాజమాన్యం తొలగించిన 72 మంది 108 సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలనిడిమాండ్ చేశారు. 108లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ మార్కులు కల్పించాలన్నారు. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు రిలే నిరాహార దీక్ష చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో నూకల బలరామ్, ఎం పోతురాజు, బి జితేంద్ర, డి రాంబాబు, బి లోవరాజు, వి మాణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాదితునికి ఫ్రీ టైం సర్వీస్ ఫాండేషన్ సహాయం

**అమలాపురం,జనవరి23,ప్రభాతవార్త**
ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి పడిపోయి తీవ్రంగా గాయపడి స్థానిక ప్రేవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిహెచ్ సత్య సాగర్ కి 41వేల రూపాయలు ను ఫ్రీ టైం సర్వీస్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించారు.కొత్తపేట సంతోష్ నగర్ కు చెందిన సాగర్ బిల్డింగ్ పైనుంచి క్రింద పడి గాయపడ్డాడు.పేద కుటుంబానికి చెందిన సత్యసాగర్ కి వైద్యం ఖర్చులు నిమిత్తం తమ వంతు సహాయంగా ఫ్రీ టైమ్ సర్వీస్ పౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక మార్గాల ద్వారా సేకరించిన రూ35 వేలు సమకూర్చారు. దీనికి తోడు ఫ్రీ టైమ్ సర్వీస్ ఫౌండేషన్ నుంచి రూ 6వేలు మొత్తం 41వేల రూపాయల అమౌంట్ ని అమలాపురం సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సత్య సాగర్ కి, సాయి సంజీవని హాస్పటల్ డాక్టర్ రుద్రరాజు సాయి శిల్ప చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ తులా రాంబాబు,కాశీన ఫణింద్ర,దాట్ల మంగతాయారు పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ జయంతి

**అమలాపురం, జనవరి23, ప్రభాతవార్త**
స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని అమలాపురంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వింటేజ్ హెూటల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన స్వాతంత్ర సమరయోధులలో ఒకరైన సుభాష్ చంద్రబోస్ ను స్వామి వివేకానంద బోధనలు చాలా బాగా ప్రభావితం చేశారన్నారు.సుభాష్ చంద్రబోస్ యొక్క ఇండియన్ నేషనల్ ఆర్మీని ఆజాద్ హింద్ ఫౌజ్ అని పిలుస్తా రన్నారు.అసెంబ్లీ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిణి జిల్లా ఉపాధ్యక్షులు సుగ్గ ప్రసాద్,పీసీసీ సభ్యులు ముషిణి రామకృష్ణారావు,యార్లగడ్డ రవీంద్ర,పోలిశెట్టి హరిబాబు,చిలకపాటి శ్రీధర్,అయితా బత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం

**అమలాపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త.**
అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు విశ్వరూప్ ఫాలోవర్స్ ఎన్నారై గ్రూప్, కోనసీమ దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. వివరాల్లోకి వెళ్తే అంబాజీపేటకి వాసి వంకా గణేష్ అనారోగ్యంతో అమలాపురం ట్రినిటీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అంబాజీపేటకు చెందిన వంకా గణేశ్ కు మరియు నేదునూరు గౌతమి నగర్ వాసి బుడితి వెంకటేశ్వర రావు లకు విశ్వరూప్ ఫాలోవర్స్ ఎన్నారై గ్రూప్ మోక సువర్ణ రాజు, నాగబేరి కృష్ణమూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ దివ్యాంగుల గౌరవ అధ్యక్షులు వైసీపీ నాయకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు సహకారంతో ఇరువురి కి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల అధ్యక్షుడు నాగవరపు పరశురాముడు, బొంతు శ్రీనివాస్, సాధనాల విఘ్నేశ్వర రావు, ముంగర ప్రసాద్, భీమనాదం లక్ష్మణరావు, అడపా తేజ, గొల్లపల్లి బాబి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో దొంగతనాలు అరికట్టాలి



**సఖినేటిపల్లి, జనవరి 23,ప్రభాత వార్త:** దేవాలయాలలో జరుగుతున్న దొంగతనాలు పోలీసులు అరికట్టాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజి వేమా అన్నారు.సోమవారం అప్పనరామునిలంక గ్రామంలో ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం, పురాతన శ్రీరామచంద్రస్వామి రామాలయంలో చోరీలు జరిగిన ఆలయాలను బిజెపి నాయకులు,స్థానిక పెద్దలతో ఆయన పరిశీలించారు. ఇటీవల కాలంలో హిందూ దేవాలయాలనే టార్గెట్ చేస్తూ దుండగులు చోరీలకు పాల్పడుతున్నారని పట్టుకుంటంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారని అయ్యాజీవేమ ఆరోపించారు. మండలంలో అంతర్వేది గ్రామంలో అశ్వరూ డాంబిక (గుర్రాళ్లక్క) దేవాలయంలో కూడా చోరీలకు పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర బిజెపి కో-ఆపరేటివ్ సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస్ నగేష్, మండల పార్టీ అధ్యక్షులు చెంపాటి శివరామకృష్ణంరాజు, సర్పంచ్ ఇందుకూరి సుబ్బరాజు,మాజీ సర్పంచ్ తోటే ప్రతాప్,సొసైటీ బ్యాంక్ చైర్మన్ దివ్వి చిట్టిబాబు,బిజెపి నాయకులు తిరుమల వెంకటేశ్వరరావు, చీకురు మిల్లి వెంకటేశ్వరరావు,కటిక రెడ్డి శ్రీనివాసరావు,స్థానికులు పాలగుమ్మి బాబీ, కొప్పినీడి బాబులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్ పంపిణీ..



**అంబాజీపేట, జనవరి 23, ప్రభాతవార్త..** జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ముద్రించిన జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్ ను పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలంలోని పుల్లేటికుర్రు, కె.పెదపూడి, ముక్కామల, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా విద్యార్థులకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుండే ప్రక్కా ప్రణాళికతో చదువుకుంటే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చన్నారు.ఎంఈఓ డి.కిష్టోఫర్ కొర్నాలియస్ సోమవారం పంపిణీ చేశారు. కె.పెదపూడి 14, పుల్లేటికుర్రు 112, ముక్కామల 26, గంగలకుర్రు 41, గంగలకుర్రు అగ్రహారం 20 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఐ. రత్నరాజు, ఎం ఈ ఓ డి.కిష్టోఫర్ కొర్నాలియస్, సర్పంచ్ లు కాండ్రేగుల శ్రీనివాసరావు, దొంగ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి, వనచర్ల విజయదుర్గ, ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, నందుల ఆదినారాయణ, మైలా ఆనందరావు, అంబటి శ్రీను, వాసర్ల మరిడి, బూడిద లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు



**మామిడికుదురు.జనవరి23 ప్రభాతవార్త.** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వం లో జరుగనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ మామిడికుదురు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూజలు చేశారు.అప్పనపల్లి శ్రీబాల బాలాజీ సన్నిధిలో సోమవారం ప్రత్యేక పూజల అనంతరం సెంటర్లో ఉన్న ఎం.టి.ఆర్.విగ్రహానికి పూల మాలలు వేసి, లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, కార్యదర్శి వర్ధినేని వెంకట రామయ్య, చుట్టుగుల్ల కిషోర్, జాలెం సుబ్బారావు,పాటి గోవిందం,ఉండ్రు శేషారత్నం,యు. శ్రీరామారావు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో నేతాజీ జయంతి



**ఏలేశ్వరం జనవరి 23 (ప్రభాతవార్త)** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126 వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నగర%శ్రీ% చైర్మన్ అలమండ చలమయ్య గారు, వైస్ చైర్మన్ సిడగం వెంకటేశ్వరరావు , పాలకవర్గ సభ్యులు బోదిరెడ్డి గోపి , సుంకర రాంబాబు , కోణాల వెంకటరమణ , దేగల వెంకటరమణ , కో ఆప్షన్ సభ్యులు వాగు బలరాం , విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు అలమండ దుర్గా వెంకటప్రసాద్ , కాకాడ నాగేశ్వరరావు , సామంతుల రామన్న , కందుల ప్రభాకర్ రావు , గుణాపు అప్పలరాజు , కటకం కిరీటి , బాలి పొట్టబాబు , వై యెస్ ఆర్ కుటుంబీకులు, మరియు మీ అలమండ వీర రాఘవ స్వామి తదితరులు పాల్గొన్నారు.
అలాగే ఎంపీపీ కార్యాలయం లో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యం లో నేతాజీ జయంతి వేడుకలు జరిగాయి.

## శ్రీ లక్ష్మీగణపతి ఆలయ విగ్రహప్రతిష్టాపన పూజలు



**గండేపల్లి జనవరి 23 (ప్రభాతవార్త)** మండల కేంద్రమైన గండేపల్లి లో జడ్పిటిసి సభ్యులు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు ల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమం వేద పండితుల పర్యవేక్షణలో వైభవంగా నిర్వహించారు.నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ట చేసేందుకు ధాన్యంలో ఉంచిన స్వామివారి విగ్రహాన్ని బయటకు తీసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం 26వ తేదీ గురువారం ప్రతిష్ట చేసేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. మూడు రోజులు పాటు ఈ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోమవారం స్పందనకు 27 అర్జీలు : కె.. దినేష్ కుమార్



**రాజమహేంద్రవరం జనవరి 23, ప్రభాత వార్త బ్యూరో** ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం లో సోమ వారం ప్రజల నుంచి 27 స్పం దన అర్జీలు వచ్చాయని దినేష్ కుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా కమిషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, స్పం దన ఆర్జీల పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రాధాన్యత క్రమంలో వాటి పరి ష్కారం చూపడం వల్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి ని పరిగణన లోనికి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నొక్కేసిన సొమ్ములు ఎక్కడ నాయకా..!

(మొదటి పేజీ నుంచి)

నాయకుడు సేకరించిన సొమ్ములు మాత్రం ఏమైపోయాయి అన్నదానిపైనే మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎప్పటిలానే కొన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ముట్టజెప్పడం లేదా కోజ లను కొని ఇవ్వడం వంటి వ్యవహారాల ద్వారా ఈసారి కూడా కొంత సొమ్మును సేకరించినట్లు తెలుస్తోంది. ఇందులో రెల్లుగడ్డ బరి వద్దనుంచి అయితే భారీగానే వసూలు చేశారని, ఇదే తరహాలో మరికొన్ని బరుల్లోనూ వసూళ్లు చేసి ఎవ్వరికీ ఇవ్వకుండానే జేబుల్లో నింపుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారులు, సిబ్బంది పేరు చెప్పి...**

ఎప్పటిలానే ప్రతీ ఏటా కోడిపందేలు జరుగుతాయని ఆశించిన బరుల నిర్వాహకులకు ఈ సారి ఎదురు దెబ్బే తగిలింది. లోగడలానే బరులు, గుండాట, మద్యం దుకాణాలు యధేచ్ఛగా నిర్వహించుకోవచ్చని ఆశించిన నిర్వాహకులకు జిల్లా ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి షాక్ ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు నిబద్ధతతో పనిచేసిన మండల స్థాయి అధికారులు కూడా ఎటువంటి ప్రలోభాలకు లంగలేదు.. నిర్వాహకులు ఆఫర్ చేసిన దేనినీ స్వీకరించలేదు.. ఇదే సదరు నిర్వాహకునికి కలిసొచ్చినట్లు తెలుస్తోంది. వాళ్లకు అంతిచ్చాం.. వీళ్లకు ఇంతిచ్చాం.. వారికి ఇన్ని కోజలు పంపించాం.. అంటూ చెప్పుకొచ్చి మండలం మొత్తం మీద దాదాపు రూ.7లక్షలు నొక్కేసినట్లు సమాచారం. పందేల నిర్వాహణ పేరుతో పలు పందేల బరుల నిర్వాహకుల వద్ద నుంచి వసూళ్లు చేసిన సొమ్ములు మండల కేంద్రంలో ఓ బరిని నిర్వహించిన నాయకుడే జేబులో వేసుకున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కూడా సదరు నాయకుడు రూ.2 లక్షల వరకు తన జేబులోవేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

## ప్రత్యామ్నాయం చూపకుండా ఫ్లెక్స్ ప్రింటింగ్ నిషేధించడం అన్యాయం

- ప్రభుత్వం ప్రింటింగ్ నిర్వాహకులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి.
- రావులపాలెం లో ఫ్లెక్స్ ప్రింటింగ్ బంద్...



**రావులపాలెం, జనవరి 23 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా ఫ్లెక్స్ నిషేధం అమలు చేస్తే తమకు ఆత్మహత్యే శరణ్యమని ప్రింటింగ్ యూనిట్ నిర్వాహకులు వాపోతున్నారు. రావులపాలెం -కొత్తపేట ఫ్లెక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నిరసన వ్యక్తంచేస్తూ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపుల నిర్వాహకులు బంద్ ప్రకటించారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం ఈ నెల 26 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో ప్రభుత్వం G.O నెం 65 ఉత్తర్వులో ఫ్లెక్స్ మిషనరీ మార్పు కోసం తక్కువ వడ్డీకి లోన్స్ ఇస్తామని, వర్కుషాప్ లు పెడతామని అలాగే సబ్సిడీ లోన్స్ కూడా ఇస్తామని చెప్పి తమకు ఏ విధమైన ప్రత్యామ్నాయం చూపించకుండా ఫ్లెక్స్ నిషేధించడం అన్యాయమన్నారు. కోవిడ్ కారణంగా వ్యాపారం లేక రెండున్నరేళ్ల పాటు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నామని, ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నిషేధం పేరుతో ఫ్లెక్స్ ప్రింటింగ్ నిర్వాహకులు ఉపాధిని దెబ్బతీయడం, తమను రోడ్డు పాలు చేయడమేని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా జి.ఓ నెంబరు 65 లో ప్రభుత్వం ఇచ్చినమాట ప్రకారం తమకు న్యాయం చేసిన తర్వాత ప్లాస్టిక్ ఫ్లెక్సీ ల నిషేదం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి రామకృష్ణ, తేలు అయ్యప్ప, మేడపాటి మణింద్ర రెడ్డి , ఉమ్మిడిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో రహదారి భద్రతా వారోత్సవాలు

### బ్లాక్ స్పాట్ ఏరియాలల్లో స్టాపర్ బోర్డులు .సి ఐ కిషోర్ బాబు



**అన్నవరం జనవరి23(ప్రభాతవార్త):** రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా స్దానిక రాజరాజేశ్వరి కళ్యాణమండపం నందు సోమవారం ఉదయం జాతీయ రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నవరం సత్యదేవ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, కత్తిపూడి సీతారామ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, పత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు , కాకినాడ డిటిసి మోహన్ పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ యవత ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ,మానవ తప్పిదాల వలనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు.డ్రైవింగ్ రూల్స్ పట్ల యవత పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అలాగే బ్లాక్ స్పాట్ ఏరియాలలో స్టాపర్ బోర్డు లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ , అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్ , విద్యార్థులు, డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న హుండీల ఆదాయం రూ.62 లక్షల77 వేల 492



**ఆత్రేయపురం, జనవరి 23( ప్రభాతవార్త )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి హుండీల ద్వారా 31 రోజులకు గాను 62 లక్షల 77 వేల 492 రూపాయిలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు వెల్లడించారు. వాడపల్లి ఆలయ ఆవరణలో సోమవారం ఆలయ హుండీలను ఈవోలు, పర్యవేక్షణాధికారులు ఎన్ వి ఎన్ ఎస్ వి ప్రసాదరాజు, సిహెచ్ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యుల సమక్షంలో ఆలయ హుండీలను లెక్కించినట్లు తెలిపారు. ఆలయ ప్రధాన హుండీల ద్వారా 48 లక్షల 71 వేల 170రూపాయలు, అన్న ప్రసాదానికి సంబంధించిన హుండీల ద్వారా 14లక్షల 6వేల 322 రూపాయలు, పలు విదేశీ కరెన్సీ నోట్లు, బంగారం 37 గ్రాములు, వెండి 331 గ్రాములు లభించాయని తెలిపారు. అలాగే ఆలయ ఆవరణలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామికి హుండీల ద్వారా 31 రోజులకు 1 లక్ష ,56 వేల 544 రూపాయలు లభించినట్లు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు తదితర కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఎపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ,వాడపల్లి వెంకట సాయి, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, ఆలయ పి ఆర్ ఓ గుత్తుల సత్యనారాయణ, సిబ్బంది రామానుజన్, వివిధ బ్యాంకు శాఖల ప్రతి ని దులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏవైఎం అసోసియేషన్ కార్యవర్గం ఎంపిక

### - అసోసియేషన్ సభ్యులు సాకా బాబురావు వెల్లడి



**పిఠాపురం, జనవరి 23, ప్రభాతవార్త :** సుదీర్ఘ కాలంగా పలు సేవలను అందిస్తూ స్థానిక ప్రజలకు చేయూతగా నిలుస్తున్న అంబేద్కర్ యంగ్ మేన్స్ అసోసియేషన్ సభ్యులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు అభిప్రాయాలను, సలహాలను, సూచనలను సమావేశంలో తెలిపారు. అనంతరం అసోసియేషన్ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ ఏ ఒక్కరూ వ్యక్తిగతంగా సాధించలేనిది సంఘటితంగా సాధించగలమని అందుకు తాత్కారంగా ఏ.వై.యం అసోసియేషన్ ముందుకు నడుస్తుంది అన్నారు. సభ్యులలో భిన్నభిప్రాయాలు ఉన్నప్పటికీ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్ ద్వారా సభ్యులందరూ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా 2023 - 24 సంవత్సర పదవీకాలంకు సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అసోసియేషన్ అధ్యక్షులుగా చిల్లి నూకరాజు ఉపాధ్యక్షులుగా పులపకూరి చంద్రశేఖర్, సెక్రటరీగా మైనపాటి రాజా, జాయింట్ సెక్రటరీగా లంకా ప్రసన్నకుమార్, ట్రెజరర్ కూసి నూకరాజు, గేమ్స్ సెక్రటరీగా సికోటి శీను, సలహాదారులుగా మాతా నాగేశ్వరరావు లను ఎంపిక చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షులు చిల్లి నూకరాజు మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా చేయవలసిన అభివృద్ధి పనులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, సభ్యుల ఆమోదంతో సభ్యులకు, ప్రజలకు మంచి చేయడానికి తానెప్పుడు ముందు ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సాకా బాబురావు యాళ్ల సత్తిరాజు, చిల్లి లక్ష్మణస్వామి, సికోటి అప్పలరాజు, దానం లాజరుబాబు, గుర్రాల ఏసురత్నం, పెదపాటి రాజేష్, సందక శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం : టీడీపీ



**అమలాపురం,జనవరి23ప్రభాతవార్త** రాష్ట్రంలో వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని, జీవోలు పేరుతో ప్రతిపక్షాలు,ప్రజల గొంతు నొక్కేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు ఆరోపించారు. టీడీపీ నేత మెట్ల రమణబాబు స్వగృహం వద్ద యువగళం పాదయాత్ర పై జరిగిన పత్రికా సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ ప్రతిపక్షాలు సభలద్వారా సిఎం జగన్ దోపిడీని బయటపెడతారని భయంతోనే జీవో నెంబర్వన్ ను తెచ్చాడని ఆరోపించారు.కందుకూరు తొక్కేసిలాటలో మరణాలకు కారణం వైసీపీ అనే అనుమానం వ్యక్తం చేస్తూ సిబిఐతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన దగ్గర నుంచి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నాడని, తమ నేత నారా లోకేష్ పాదయాత్ర కోసం రాష్ట్రంలోని ప్రజలందరూ తమ సమస్యలు చెప్పుకోవాలని ఎదురు చూస్తున్నారన్నారు.జగన్మోహన్ రెడ్డి పరిపాలన హిట్లర్,ముసోలిని బ్రిటిష్ వాళ్ళ తలపిస్తుందని ఈ ధ్వజమెత్తారు.రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ యువగళం పై పోలీసు ఆంక్షలను విదించడంపట్ల తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగాన్ని అందరూ గౌవించాలని రాష్ట్రంలో అందుకు విరుద్ధంగా జగన్ పాలనా యంత్రాంగం వుందని ఆరోపించారు.యువగళం పాదయాత్ర కి తగిన భద్రత కల్పించాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.గతంలో సంవత్సరాల తరబడి జగన్,షర్మిల పాదయాత్ర చేసుకున్నారని ఇప్పుడు నిబంధనలు అంటున్నారని విమర్శించారు.కాగా అంతకుముందు మెట్ల స్వగృహం వద్ద ,టీడీపీ కార్యాలయం వద్ద లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి అధికారి జయ వెంకటలక్ష్మి, నల్లా స్వామి,బత్తుల సాయి, దెందుకూరి సత్తిబాబు రాజు,అరిగెల నానాజీ, బొర్రా వెంకటేశ్వరావు,దంతులూరి వాసురాజు,దేశంశెట్టి లక్ష్మినారాయణ, శ్రీను గంధం,వలవల శివరావు, కాట్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు...



**అమలాపురం రూరల్, జనవరి 23, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో సోమవారం పేరూరు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి శ్రేణులంతా స్వామి వారికి లక్ష తులసి పూజలు చేశారు. లోకేష్ చేస్తున్న పాదయాత్ర కూడా దిగ్విజయంగా సాగాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, నాయకులు పెచ్చెట్టి చంద్రమౌళి, ధర్మపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 60 వారాలు తిరుమలేశుని దర్శనం


**- నాగా లేకుండా**

**మొక్కు తీర్చుకున్న కడియం నర్సరీ రైతు**



**కడియం, జనవరి23( ప్రభాతవార్త):** సంవత్సరంలో ఒకసారి తిరుమలేశుని దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తుంటాము. అలాంటిది వారానికి ఒక్కసారి చొప్పున 60 వారాలు నాగా లేకుండా దర్శించుకోవడం మాటలు కాదు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక సత్యదేవ నర్సరీ రైతు,వెంకటేశ్వర స్వామి భక్తుడు పుల్లా వీర్రాజు ఈ అరుదైన దర్శనాలను చేసుకున్నారు. వివరాల్లోకెళ్తే ఈయన 2019 డిసెంబరు మూడున స్వామివారి దర్శనం చేసుకోవాల్సి ఉంది. అయ్యప్ప మాల వేసుకున్న ఈయన శబరిమలై వెళ్ళి తిరుగు ప్రయాణంలో శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉండగా కాలికి బలమైన గాయమైంది. ఆ గాయం నయమైతే మళ్లీ వచ్చి దర్శనం చేసుకుంటానని మొక్కుకున్నారు.గాయం పెద్దది కావడంతో ఏడాదికి పైనే చికిత్స పొందాల్సి వచ్చింది. అనంతరం 2021 నవంబర్ 25న శ్రీవారి దర్శనం చేసుకున్నారు. అయితే ఏడాది పాటు ప్రతి వారం తిరుమలేశుని దర్శనం చేసుకుంటానని మొక్కుకున్నారు. కాలికి గాయం ఉండడంతో తనకున్న పరిచయాల ద్వారా టీటీడీ ఈవో ధర్మారెడ్డిని కలిసి మొక్కు గురించి వివరించారు. ఆయన ఏడాది పాటు వారానికోసారి రూ.300 టికెట్ తో దర్శించుకునే విధంగా లేఖ ఇచ్చారు. అప్పటినుంచి రాజమహేంద్రవరం నుంచి తిరుమల వెళ్ళి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది. అయితే గత ఏడాది నవంబర్ 28తో ఏడాది అంటే 52 వారాల దర్శనాలు పూర్తయ్యాయి. అయినప్పటికీ ఆ స్వామివారి మహత్యంతో మరో రెండు నెలలు పాటు ఈ స్వామివారిని దర్శించుకున్నారు. అంటే ఈ వారంతో కలిపి 60 సార్లు వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునే భాగ్యం కలిగింది. అంతేకాదు వీర్రాజుతో పాటు నెలకోసారి చొప్పున తన భార్య వీరలక్ష్మి కూడా దర్శించుకున్నారు. అలాగే కుమారులు రవిచంద్ర, జగదీష్‌లు కూడా ఈ 60 వారాల్లో ఆరు సార్లు శ్రీవారిని దర్శించుకున్నారు. ఓ పక్క నర్సరీ వ్యవహారాల్లో బిజీగా ఉంటేనే సాయంత్రం రాజమహేంద్రవరంలో రైలు ఎక్కి మరనాడు తిరుపతిలో దిగేవారు. అనంతరం తిరుమల కొండెక్కి శ్రీవారిని దర్శించుకుని అదే రోజు సాయంత్రం ఇంటికి పయనమై వచ్చేవారు.బాల్యం నుండి వెంకటేశ్వర స్వామి అంటే ఎంతో భక్తి అని నెలల వ్యవధిలోనే తిరుమల వెళ్ళి స్వామి వారిని దర్శించుకునే వాడినని కాలి గాయం వల్ల రెండేళ్ళ పాటు దర్శించుకునే అవకాశం కలగలేదని వీర్రాజు తెలిపారు. అందుకే ఇలా వారం వారం వచ్చి దర్శించుకుంటానని మొక్కుకుని వెళ్లి నట్లు వివరించారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల భోదనకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ



**రావులపాలెం, జనవరి 23 (ప్రభాతవార్త) :** ప్రత్యేక అవసరాలు, భాషాలోపము గల విద్యార్థులకు ఏవిధంగా బోధించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులకు రావులపాలెం, పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవరణలో శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. సీబీఆర్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ మహిమరావు ఆధ్వర్యంలో సోమవారం కొత్తపేట మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు చేతి వేళ్ళు, మరియు సౌండ్స్ ద్వారా ఆట పాటలతో ఒకటి నుండి మూడవ తరగతి చదువుతున్న ప్రత్యేక అవసరాలు, భాషాలోపము గల విద్యార్థులకు ఎలా బోధించాలి, వారిని ఎలా గుర్తించాలి అనే విషయాలపై ఆస్ట్రియా దేశం నుండి వచ్చిన గ్యహిల్డ్, గ్యాఫ్రెడ్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి, ఇటువంటి లోపాలున్న పిల్లలకు ఏ విధంగా బోధిస్తే చదువులో అభివృద్ధి చెందుతారు అనే విషయాలపై ప్రాక్టీస్ చేయించారు.ఈ కార్యక్రమంలో పారా డైరెక్టర్ అనిల్ కుమార్, ప్రత్యేక ప్రతిభవంతుల కోఆర్డినేటర్ బి సుబ్బాయమ్మ , పారా సిబ్బంది, కొత్తపేట మండలానికి చెందిన 28 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## విక్టరీ వెంకటేష్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

# వెంకీ 75 అనౌన్స్‌మెంట్

ఎఫ్3 బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నవిక్టరీ వెంకటేష్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పై వెంకట్ బోయనపల్లి నిర్మించనున్న హైబడ్జెట్ చిత్రం కోసం హిట్ . ఫ్రాంచైజీ వరుస విజయాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో చేతులు కలపనున్నారు. వెంకటేష్ ల్యాండ్‌మార్క్ 75వ చిత్రం , నిహారిక ఎంటర్‌టైన్‌మెట్ మంచి ప్రొడక్షన్ నెం2గా రాబోతుంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ శ్యామ్ సింగరాయ్‌తో నిర్మాణంతో విజయవంతంగా అడుగుపెట్టింది.. ప్రొడక్షన్ హౌస్ ఈ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టును భారీస్థాయిలో రూపొందించనుంది..



వెంకటేష్‌తో ఇది అత్యంత భారీ బడ్జెట్ సినిమా కానుంది.. సక్సెస్‌ఫుల్ నుంచి వస్తున్న ఈసినిమాపై సహజంగానే భారీ అంచనాలు ఉన్నాయి.. ప్రీలుక్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో ఏదో పట్టుకున్న సిల్హౌట్ ఇమేజ్ కన్పిస్తు ంది,, అది గన్ కాదు. మరి అదేంటో అనే విషయం ఈనెల 25న తెలుస్తుంది.. భారీ పేలుడు, దట్టమైన పొగతో కూడిన ప్రీలుక్ పోస్టర్ వెంకటేష్ ఇంటెన్స్ రోల్, సినిమా యాక్షన్ జానర్‌ను సూచిస్తుంది. విన్నింగ్ స్క్రిప్టును రాసిన శైలేస్‌కొలను, వెంకటేష్‌నుమునుపెన్నడూ చూడని సరికొత్త పాత్రలోప్రజంట్ చేయనున్నారు.. ఈచిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు నటించనునానరు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేయనున్నారు.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.

## విష్ణువిశాల్ మూవీ అనౌన్స్‌మెంట్

డైనమిక్ హీరో విష్ణు విశాల్ వైవిధ్యమైన కథలుఎంచుకుంటూ వరుస విజయాలతో అలరిస్తున్నారు. ఇటీవలే మట్టికుస్తీతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న విష్ణు విశాల్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిల్మ్స్ పతాకంపై సక్సెస్‌ఫుల్ రామ్‌కుమార్ దర్శకత్వంలో తాజాగా కొత్త ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. విష్ణు విశాల్ , రామ్‌కుమార్‌లది సాత్‌బ్రేకింగ్ కాంబినేషన్..మండనుపట్టి, రాత్ససన్ వంటి విజయాల తర్వాత ఈ కలయికలో రూపొందనున్న మూడో చిత్రమిది.. రాత్ససన్ పలు భాషల్లో రీమేక్ అయి దేశవ్యా ప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. విష్ణు విశాల్ ఎఫ్ఐఆర్, మట్టి కుస్తీతోసహా బ్యాక్‌టుబ్యాక్ కమర్షియల్ హిట్‌లతో తన వైవిధ్యమైన కథల ఎంపిక ద్వారా, నిర్మాతలు



డిస్ట్రిబ్యూటర్లు, ట్రేడ్ సర్కిల్‌లో ప్రస్తుతం మోస్ట్ బ్యాంకబుల్ స్టార్‌గా నిలిచారు.. దర్శకుడు రామ్ కుమార్ మాస్టర్ ఆఫ్ ఆల్ జానరర్స్‌గా ప్రశంసలు పొందారు.. తన తొలి చిత్రం ముండానుపట్టి కామెడీ కేపర్ అయితే,, తన రెండోచిత్రం రాత్ససన్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు.. వెన్నులో వణుకుపుట్టించిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది.. సత్యజ్యోయి ఫిలింస్ తమ గత సినిమాకు పూర్తి భిన్నంగా ఉండే సినిమా కోసం ఈ సాత్‌బ్రేకింగ్ కాంబినేషన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది.. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం బిగ్ కాన్వాస్‌పై కామెడీ అంశాలతో కూడిన ఫాంటసీ లవ్ డ్రామా ఆధారంగా అందమైన ఇంటెన్స్, కథంగా ఉంటుంది.. ఈ సక్సెస్‌ఫుల్ కాంబోలో వచ్చిన రెండు సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్స్ అవ్వటంతో ఈసినిమాహ్యాట్రిక్ స్పెల్ పూర్తిచేయటం ఖాయం అంటున్నారు. సత్యజ్యోతి ఫిలింస్ టిజి త్యాగరాజన్ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని సింథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ప్లాన్స్, నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ 'వేద'



ప్రస్తుతం శివరాజ్‌కుమార్ చేసిన చిత్రం వేద..ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేకమైంది.. ఇది ఆయన 125 చిత్రాల మైలురాయిని గుర్తించటమే కాకుండా అతని భార్య గీతా శివ రాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్ అయిన ఆయన హోం బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడ రావటం విశేషం..ఇటీవలే కన్నడలో విడుదలై సంచలనం సృష్టించిన ఈసినిమా త్వరలో తెలుగు రిలీజ్‌కు సిద్ధమవుతుంది. కంచి కామాక్షి , కలకత్తా కాళీ క్రియేషన్స్ ద్వారా ఈసినిమా తెలుగులోరిలీజ్ కానుంది.. దీనికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఎ.హర్ష దర్శకత్వం వహించిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా చిత్రం కన్నడలో డిసెంబర్ 23న విడుదలైంది.. శివన్న, ఘనని లక్ష్మణ్ , అదితి సాగర్,శ్వేత చంగప్ప, ఉమాశ్రీ , తదితరులు నటించారు.

## 'చిత్తం మహారాణి' కి అనూహ్య స్పందన



ఇతరభాషల్లో హిట్ అయిన సినిమాను తెలుగుప్రేక్షకులకు అందిస్తున్న ఆహా ఫ్లాట్‌ఫామ్‌లో కొన్ని అపుడపుడు అరు దైన చిత్రాలు వస్తుంటాయి.. అచ్చం అలాంటి సినిమానే సుకుమార్ శిష్యుడు ఆకుల కాశీవిశ్వనాధ్ తెర కెక్కించినచిత్రం మహారాణి. ఈసినిమా నుంచి విడుదలైన టీజర్, పోస్టర్స్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమా టీజర్‌ను మాస్ కా దాస్ విశ్వక్‌సేన్‌చేతులమీదుగా విడుదల చేశారు. ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ రొమాంటిక్ జోనర్‌గా తెరకెక్కిన ఈసినిమాలో యజుర్వేద్ గుర్రం, రచన ఇందర్‌హీరోహీరోయిన్లుగానటించారు.. చిత్తం మహారాణికి ఇపుడుఅద్భుతమైన స్పందన లభిస్తోంది.. ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సాన, సుధీర్ వరమ లాంటి పలువురు సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రేక్షక దేవుళ్లందరికీ కృతజ్ఞతలు: బాలకృష్ణ

గాడ్ ఆఫ్ మాసస్, నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన చిత్రం వీరసింహారెడ్డి.. ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు.. తాజాగా ఈచిత్రం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ముందుకు తనకు జన్మనిచ్చిన తండ్రి ఎన్టీఆర్‌కు శతజయంతి అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. దర్శకుడు గోపీచంద్‌మలినేని వచ్చినపుడు చెన్నకేశవరెడ్డి గుర్తొస్తుందని చెప్పానని అన్నారు. తెలుగు సినిమా ప్రేక్షకులతోపాటు సినిమా అభిమానులు వీరసింహారెడ్డి అద్భుతంగా ఉందని ప్రశంసించారన్నారు.. వీరసింహారెడ్డి లార్జన్ దెన్ లైఫ్ మూవీ అన్నారు.. తొడగొట్టి చెబుతున్నా.. వీరసింహారెడ్డిలో సీమ వాసన కన్పించిందన్నారు. రామజోగయ్యశాస్త్రి అదుభతమైన సాహిత్యంఅందించారని, సాయిమాధవ్ బుర్రా పదునైన మాటలు రాశారన్నారు. ఇన్నిరకాల పాత్రలుచేశానంటే అది నా అదృష్టం అన్నారు.. ఇంకా కుర్రాడిలా ఉండటానికి నా రహస్యం అదే అన్నారు.. సినిమా, నా హాస్పిటల్ హిందూపురం నియోజకవర్గం గురించి తప్పా నాకుమరో ఆలోచన లేదని అన్నారు. అన్నివిభా గాలు చక్కగా పనిచేశాయన్నారు. మైత్రీ



మూవీ మేకర్స్‌కు సినిమా అంటే ప్యాషన్ అన్నారు..అందరి హీరోలతో సినిమాలుచేస్తున్నారని అన్నారు.. మా వెన్నుతట్టి ఇంకా ఇలాంటి మంచిసినిమాలు ఇవ్వండి అంటూ మమ్మల్ని ప్రోత్స హిస్తున్న ప్రేక్షకదేవుళ్లందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు అని అన్నారు. దర్శకుడు గోపీచంద్ మలినేనిమాట్లాడుతూ, బాలకృష్ణ గారితో వీరసింహారెడ్డి సినిమా చేసిన అవకాశం రావటం నా అదృష్టం అని అన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఇంత గొప్పసినిమాను ఇచ్చిన బాలకృష్ణగారికి, దర్శకుడు గోపీచంద్‌గారికి కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో తమన్ , విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, హనీరోజ్, అనిల్‌రావిపూడి, హరీశ్‌శంకర్, హను రాఘవపూడి , శివ నిర్వాణ మాట్లాడారు.




**నైట్రోస్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్యక్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మించిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహించారు.. ఇందులో శ్రీకాంత్, తమిళ హీరో భరత్ ప్రధానపాత్రల్లో నటించారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా మహేష్ మీడియాతో మాట్లాడారు.**

## సుధీర్‌బాబు ఎప్పటికీ గుర్తుపెట్టుకునే సినిమా

**హంట్ సినిమా ఎలా మొదలైంది?**

ముందు భవ్య క్రియేషన్‌స సంస్థలో సినిమాచేయటం ఫిక్స్ అయ్యింది. వాళ్లకునేను కథలుచెబుతున్నాను.. తొలుత ఓ ప్రేమకథ అనుకున్నాం.. కానీ స్క్రిప్టు స్టేజీలోనే పక్కన పెట్టేశాం..తర్వాత స్పై థ్రిల్లర్ అనుకున్నాం.. అది కంప్లీట్ యాక్షన్‌ఫిల్మ్.. హీరోలకు కథలు చెబుతున్న సమయంలో



అనుకోకుండా ఓ రోజు హంట్ ఐడియా చెప్పా. స్పై థ్రిల్లర్ కంటేముందు కథ రాశా... స్క్రిప్టు రెడీగా ఉండటంతో వెంటనే స్టార్ట్ చేయొచ్చని,సుధీర్‌బాబు అయితే బావుంటుందని చెప్పారు.. ఆయనకు కథ చెప్పా... రెండు రోజుల్లో సినిమా ఒకే అయ్యింది..

**హంట్ కథకు స్ఫూర్తి ఏమైనా ఉందా?**

హీరోకి మెమరీ లాస్ అనేది కొన్నిసినిమాల్లోచూశారు. గతంమర్చిపోవటానికి ముందు, వెనుక ఏం జరిగింది? అనేది డ్రామా.. మా హంట్ సినిమాలో ఆ డ్రామా కంప్లీట్ డిఫరెంట్ ,కొత్తగాఉంటుంది.. చాలా మంది హాలీవుడ్‌సినిమాలు , బార్న్ అల్టిమేటమ్ అనిచెబుతారు.. హీరో గతం మర్చిపోయి, తెలుసుకునే ప్రాసెస్ చాలా సినిమాల్లో ఉంది..

**మెమరీ లాస్ అంటేచాలా మంది ఫన్నీగా ఆలోచిస్తారు. మీరుయాఓన్ ఎలా కనెక్ట్‌చేశారు?**

హీరో మిస్టర్ సాల్వ్ చేయాల్సివస్తే.. సిట్యువేషన్ స్ సీరియస్ అవుతాయి.. దూఆర్‌డై సిట్యువేషన్ ఎదురైనపుడు డ్రామాలో సీరియస్ సన్నివేశాలు వస్తాయి. మేం ఓ కొత్త పాయింట్ చెబుతున్నాం.. థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుడు , క్లైమాక్స్ చూసి ఎంజాయ్ చేస్తాడు.. అప్పటి వరకు పడిన టెన్షన్‌కు సరిపడా శాటిస్‌ఫా క్షన్ ఉంటుంది..

**హీరో సుధీర్‌బాబు మీకు ఎలాంటి సపోర్ట్ ఇచ్చారు?**

ఆయన వెరీ కమిటెడ్ పర్సన్ మనస్ఫూర్తిగా చెబుతున్నా.. సుధీర్‌బాబు నిజాయితీగా ఉంటారు. నాకు ఈ విధంగా అన్పిస్తుంది..ఫైనల్ డెసిషన్ నీదే.. అని మనసులో ఉన్నదిచెప్పేస్తారు.. టైమ్, డిసిప్లిన్ అయితే నెక్ట్స్‌లెవల్‌లో ..ఈ కథలో హీరోయిన్ లేదు.. అదొక రిస్క్ ఎలిమెంట్ .కమర్షియల్‌సినిమాలుచేసే హీరోలు కొన్ని కొన్ని ఆలోచిస్తారు. ఆయన అటువంటివి అన్నీ పక్కనపెట్టి నాకు ఎంతో సపోర్ట్ చేశారు..

**సినిమాలో ఒక్కటే పాట ఉన్నట్టుంది కదా?**

అవును.. ఉన్న ఒక్కపాట కూడ న్యూఇయర్ పార్టీసాంగ్ తరహాలో ఉంటుంది. పాటలు పెడితే డైవర్షన్ అవుతారేమో అన్పించింది.. ఈ రోజుల్లో పాటలు కూడా అవసరం లేదనిపిస్తుంది.. ఖైదీ కథంతా రాత్రిలోజరుగుతుంది.. ఒక్క లేడీ క్యారెక్టర్ కన్పించదు.. విలన్స్, డ్రగ్స్, లారీ ఓ చోట నుంచి మరో చోటకు వెళ్లటం అంతే కదా.. అయినా ప్రేక్షకులు ఆదరించారు.. విక్రమ్ చూడండి.. ఆ సినిమాలో కూడ హీరోయిన్ లేదు.. నిడివి 2.50 గంటలు . ప్రేక్షకులు చూశారు. ఆ సినిమాలు కాన్ఫిడెన్స్ ఇచ్చాయి..

**ప్రేమిస్తే...ఫేమ్ భరత్‌చాలా రోజుల తర్వాత తెలుగుప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. ఆయన్ని తీసుకోవటానికి కారణం ఏంటి?**

సినిమాలో ఆయనది చాలా ఇంపార్టెంట్ రోల్. భరత్ కంటేముందు కొంత మంది తెలుగు నటులను కూడ పరిశీలించాం.. అయితేసుధీర్‌బాబు,భరత్ కాంబినేషన్‌కొత్తగా ఉంటుందని అన్పించింది.. ఆయన తమిళంలో వరుసగాసినిమాలుచేస్తున్నారు. ఆయనకు కథ బాగా నచ్చింది.ఆసమయంలో తెలుగుసినిమా చేయాలిన బలంగా ఉన్నారు.

**సీనియర్ హీరో శ్రీకాంత్‌ను తీసుకోవటానికి కారణం?**

సినిమాలోసుధీర్‌బాబుకు ఒక మార్గదర్శి లాంటి రోల్ ఉంది.. హీరోకి సలహాలు ఇస్తూ..మోరల్ సపోర్ట్ ఇచ్చే క్యారెక్టర్ ఉంటుంది.. ఆ పాత్ర ఎవరు చేస్తే బావుంటుంది? అన్పించినపుడు శ్రీకాంతగారు గుర్తొచ్చారు.. ఆయన్ని స్క్రీన్‌పైచూస్తే బావుంటుంది. లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌కోసం తీసుకున్నా.. ఆయన్ని ఇపుడు ఓల్డ్ ఏజ్ క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు.. అలా కాకుండా మంచిగా, 40ఇయర్స్ ప్లస్ ఏజ్‌లోచూపించాను.

**మేకర్స్‌నుంచి ఎలాంటి సపోర్ట్ లభించింది?**

నేను తేజగారి వద్ద డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో చేశా. నా తొలి చిత్రం భవ్యక్రియేషన్‌సలోనే... అప్పటి నుంచి ఆనంద ప్రసాద్‌గారు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత అన్నే రవిగారితో నాతో సినిమాచేయాలని ఫిక్స్ అయిపోయారు. హిట్ దర్శకుడిని చూసుకున్నట్టు చూసుకున్నారు. హీరో ఎవరనే డిస్కషన్ మాత్రమే జరిగేది.. వాళ్ల వల్లే హంట్ వచ్చింది.. దర్శకుడిగా నా తొలి సినిమా బాక్సాఫీసు వద్ద ఫెయిల్యూర్ అయినా సరే ఇంత భారీ తారాగణం ,నిర్మాణ వ్యయంతో సినిమా తీశానంటే ఆనంద ప్రసాద్‌గారు,రవిగారే కారణం, వాళ్ల వల్లే ఈ రోజు నేను ఇలా నిలబడగలిగా..

## కృష్ణగారిచ్చిన ధైర్యంతో 'హంట్' చేశా: సుధీర్‌బాబు

నైట్రోస్టార్ సుధీర్‌బాబు తాజాగా నటిస్తున్నచిత్రం హంట్.. ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్నారు. శ్రీకాంత్, భరత్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి మహేష్ దర్శకత్వం వహించారు. ఈనెల 26న ఈచిత్రం విడుదలకానుంది. ఈసందర్భంగా సోమవారం హీరో సుధీర్‌బాబు మీడియాతో మాట్లాడారు. కృష్ణగారు మనల్ని వదిలివెళ్లిన తర్వాత విడుదల అవుతున్న నా తొలిచిత్రమిదని అన్నారు. ఇది నా తొలి ప్రెస్‌మీట్ అన్నారు. ఆయన లేకపోవటం నాకు వెలితి అన్నారు. సినిమా విడుదలయ్యాక మార్నింగ్‌షో తర్వాత కృష్ణ గారి నుంచి నాకు ఒక ఫోన్ వచ్చేది.. ఇపుడు నేను అది మిస్ అవుతున్నా అన్నారు.. కృష్ణగారు వేలతారల్లో ఒక్కరిగా వెలిగిన సూర్యుడు



అన్నారు..ఆయన ఒక కాగడాను వెలిగించి వెళ్లారన్నారు.. ఇపుడు దాన్నిపట్టుకుని నడవాల్సిన బాధ్యత మాకుటుంబానిది అన్నారు. మన అందరిదీ అన్నారు. కృష్ణగారు మృతిచెందటానికి 20 రోజుల ముందు సినిమా ఏదైనా చూస్తారా? అని ఆయన్ని అడిగితే నేను ఎవరిసినిమాలు చూడను.. మహేష్, సుధీర్‌సినిమాలు మాత్రమే చూస్తానని అనుకుంటున్నా..అని చెప్పారన్నారు. వందల సినిమాలు చేసిన సూపర్‌స్టార్ నాసినిమాలు చూడాలని ఎంచుకోవటం కంటే ఏం కావాలిజజ ఎంత దూరం వెళతానో నాకే తెలియదు అన్నారు.. ఈ ప్రయాణం మామయ్యగారికి అంకితం అన్నారు.. జన్మజన్మలు ఆయనకు రుణపడి ఉంటానని అన్నారు. కృష్ణగారు నాకు జ్ఞాపకాలు మాత్రమే ఇచ్చివెళ్లలేదని, ఆయనలో ధైర్యాన్ని కూడ ఇచ్చి వెళ్లారన్నారు.. ఆయన ఎవరూ చేయని ప్రయోగాలు చేశారని, ఆ ధైర్యంతోనే హంట్ సినిమా చేశానన్నారు. భవ్య క్రియేషన్స్ అధినేత చిత్ర నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, ఈనెల 26న మా సంస్థలోనిర్మించిన హంట్‌ను ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నామని అన్నారు. ఇంగ్లీష్ టైటిల్‌తో వస్తున్న తెలుగు చిత్రమిది అన్నారు.. కార్యక్రమంలో సీనియర్ హీరో శ్రీకాంత్, భరత్, నటుడు గోపరాజు రమణ, ఎగ్జిక్యూటివ్ నిర్మాత అన్నేరవి, నటి మౌనికా రెడ్డి తదితరులు మాట్లాడారు.

## నిర్మాత సూర్యనారాయణకు ఘననివాళి

ప్రముఖ నిర్మాత ఎ.సూర్యనారాయణ అనారోగ్యంతో కన్నుమూశారు.. సీనియర్ ఎన్టీఆర్ నటించిన అడివిరాముడు వంటి బ్లాక్‌బస్టర్ సినిమాకు సూరయనారాయణగారు నిర్మాతగా వ్యవహరించారు.. సూర్యనారాయణ సంతాప సభను సోమవారం ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్మాతలమండలి , ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంతాప సభను ప్రముఖ నిర్మాతలు సి.కల్యాణ్‌గారు కెఎస్ రామా రావు, ప్రసన్నకుమార్‌తో పాటు దామోదర్‌ప్రసాద్, భరద్వాజ తమ్మారెడ్డి,నిర్మాత వహీం,



శివరామ్‌కృష్ణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా సూర్యనారాయణకు ఘనంగా నివాళులర్పించారు.. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, సూర్యనారాయణతో ఉన్న అనుబంధం 30ఏళ్లు కొనసాగిందని అన్నారు. ఇవాళ నేను ఈస్థాయిలో ఉన్నానంటే అది ఆయన పెట్టి బిక్షే అన్నారు.. కెఎస్ రామారావు మాట్లాడుతూ, 70వ దశకంలో చలనచిత్ర పరిశ్రమ ముఖ్యు లు అందరూ మన మధ్య నిష్క్రమించటం చాలా దురదృష్టకరమని అన్నారు. ఎన్టీఆర్ నటించిన అడివిరాముడు తెలుగు ఇండస్ట్రీకే అతిముఖ్యమైన సినిమా అని, అలాంటి సినిమాను సూర్యనారాయణగారు నిర్మించారని అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఫిల్మ్‌ఛాంబర్‌కు ఉన్నప్రతి ఇటుకలో సూర్యనారాయణగారి భాగస్వామ్యం ఉందన్నారు. ఛాంబర్ కోసం ఆయన ఎంతోకష్టపడ్డారన్నారు..

## హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌కు సహయజమానిగా విజయ్ దేవరకొండ


యువ హీరో విజయ్ దేవరకొండ ఇపుడు దేశంలో అగ్రగామి ప్రొఫెషనల్‌టీమ్‌ల్లో ఒకటైన హైదరాబాద్ బ్లాక్ హాక్‌కు సహయజమానిగా మారారు. తెలుగు రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తున్న ఒకే ఒక్క టీమం ఇది.. దీనికి విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు.. లీగ్ మ్యాచ్‌లకు



ఆయన ప్రచారం చేయటంతోపాటు అంతర్జాతీయంగా వీక్షకుల ముందుకు విభిన్నంగా ఈ టీమ్‌ను ప్రదర్శించనున్నారు. ఈసందర్భగా జరిగిన కార్యక్రమంలో బ్లాక్‌హాక్స్ ముఖ్య యజమాని అభిషేక్ రెడ్డి కనకాల, విజయ్ దేవరకొండ తదితరులు మాట్లాడారు.

## సంతానం హీరోగా కొత్త చిత్రం

గూఢచారి వంటి బ్లాక్‌బస్టర్ చిత్రంతో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పలు విజయాలను అందుకుంది.. తెలుగు ఇండస్ట్రీలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా నిలిచింది.. తమిళచిత్ర రంగంలోకి అడుగుపెట్టి అక్కడ కూడ తనదైన ముద్ర వేసుకుంది. ఇపుడు వడక్కుపట్టి రామస్వామి పేరుతో తమిళంలో మూడో చిత్రానికి శ్రీకారం చుట్టింది.. ఈచిత్రం కోసం డిక్కిలోన తో బ్లాక్‌బస్టర్ జోడీగా పేరుతెచ్చుకున నటుడు సంతానం, దర్శకుడు కార్తీక్ యోగితో చేతులు కలపటం విశేషం. పీపుల్ మీడియాఫ్యాక్టరీ క్రియేటివ్ ప్రొడ్యూసర్ వి.శ్రీనటరాజ్ మాట్లాడారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో



టీజీ విశ్వప్రసాద్, కోప్రొడ్యూసర్ వివేక్ కూచిభొట్ల వంటి దూరదృష్టిగల నిర్మాతలు ఉన్నారన్నారు. నటుడు సంతానంతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.అనుకోకుండా ఆయననటించిన డిక్కిలోన సినిమాచూసి చిత్ర దర్శకుడు కార్తీక్ యోగిని కలిశామన్నారు. ఆయన ఒక అద్భుతమైన కథ చెప్పారన్నారు. పీరియాడిక్,కామెడీ డ్రామాగా తెరకెక్కనున్న వడకుపట్టి రామస్వామి తనదైన శైలిలో ప్రేక్షకులను అలరిస్తుందని మేం బలంగా నమ్ముతున్నామని అన్నారు. ఈచిత్రానికి సంబంధించి పేరుతో కూడిన ప్రచార చిత్రాన్ని విడుదల చేసిన నిర్మాతలు పూజాకార్యక్రామలతో ఈచిత్రం షూటింగ్ ఈనెల 24న ప్రారంభం కానుందని తెలిపారు. ఈఏడాది సమ్మర్‌కు ఈచిత్రాన్నివిడుదల చేయటానికి ప్లాన్‌చేస్తున్నారు.

# నమిలి తింటున్నారా?



చాలా మంది ఏదో అర్జంటు పని ఉందన్నట్టు చాలా వేగంగా, తక్కువ సమయంలోనే భోజనం చేస్తుంటారు. దీనికి నిజంగానే తగినంత సమయం లేకపోవడం ఓ కారణమైతే వేగంగా తినే అలవాటు కూడా ఇలా చేయడానికి మరో కారణం అయి ఉండచ్చు. అయితే ఇలా చేయడం మన ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమమకపోవడమే కాకుండా ఇతర సమస్యలకు సైతం కారణమవుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో ఆహారాన్ని పూర్తిగా నమిలి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి? అలా చేయకపోతే.. మనం ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది? తెలుసుకుందాం

**బరువు పెరగదు....** మనం ఎంత తక్కువ సమయంలో ఆహారాన్ని తినడం పూర్తి చేస్తే అంత ఎక్కువగా బరువు పెరిగే అవకాశాలుంటాయి. అందుకే బరువు తగ్గాలనుకొనేవారికి నిపుణులు ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినమని సూచిస్తుంటారు. వేగంగా, నమలకుండా తినేయడం వల్ల సరిపడినంత ఆహారం తిన్నామన్న భావన కలగదు. దీంతో మనకు తెలియకుండానే ఎక్కువ తినేస్తాం. ఫలితంగా శరీర బరువు కూడా పెరిగిపోతుంది. అదే నిదానంగా.. ఆహారాన్ని బాగా నమిలి మింగడం ద్వారా అదనంగా ఆహారాన్ని తీసుకునే వీలుండదు. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా తక్కువే.



**పోషకాలందుతాయి....** ఆహారాన్ని బాగా నమిలి మింగడం వల్ల అది పూర్తిగా జీర్ణమై దానిలోని పోషకాలన్నీ శరీరానికి సక్రమంగా అందుతాయి. మన లాలాజలంలో ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైములు ఉంటాయి. అవి ఆహారంతో కలవడం వల్ల అది తక్కువ సమయంలోనే జీర్ణమైపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవకుండా ఉంటాయి. చాలా వేగంగా ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైములు ఉంటాయి. అవి ఆహారంతో కలవడం వల్ల అది తక్కువ సమయంలోనే జీర్ణమైపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవకుండా ఉంటాయి. చాలా వేగంగా ఆహారాన్ని తీసుకొనేటప్పుడు దాన్ని సరిగ్గా నమిలే వీలుండదు. దీంతో అది జీర్ణమవడానికి చాలా ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఆహారం పూర్తిగా జీర్ణం కాకపోవచ్చు కూడా. దీని కారణంగా శరీరానికి పోషకాలు సరిగ్గా అందవు. అలాగే ఇలాంటి సరిగ్గా నమలని ఆహారం కారణంగా జీర్ణాశయంలో హానికరక బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల కడుపుబ్బరంగా అనిపించడం, నొప్పి రావడం, మలబద్ధకం సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఆహారాన్ని బాగా నమిలి మింగడం మంచిది.

**దంతాలకు మేలు...** మనం ఆహారాన్ని ఎంత ఎక్కువగా నమిలితే మన దంతాలకు అంత ఎక్కువగా మేలు జరుగుతుందంటున్నారు నిపుణులు. నమలడం వల్ల దవడలకు మంచి వ్యాయామం దొరుకుతుంది. ఆహారాన్ని నమిలేటప్పుడు వెలువడే లాలాజలం దంతాలకు హాని చేసే బ్యాక్టీరియాను నాశనం చేసి దంతక్షయాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా నమలడం వల్ల ఆహారం రుచిని ఆస్వాదించడానికి సైతం వీలు కలుగుతుంది.

**ఎంత సమయం నమలాలి?** మనం తీసుకొనే ఆహారాన్ని బట్టి ఎంతసేపు నమలాలనే విషయం ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయలు వంటి వాటిని ఐదు నుంచి పదిసార్లు నమిలితే సరిపోతుంది. అదే చికెన్, మటన్ వంటి వాటినైతే.. మరికాస్త ఎక్కువ సమయం నమలాల్సి ఉంటుంది. అలాగే ఆహారాన్ని నమిలే విధానం కూడా ముఖ్యమే. నెమ్మదిగా.. ఆహారం పూర్తిగా ద్రవరూపం లోకి మారేంత వరకూ నమలాలి. దాన్ని పూర్తిగా మింగిన తర్వాతే ఆ తర్వాత ముద్ద తినడం ప్రారంభించాలి. నమలడం వల్ల ఎన్ని ప్రయోజనాలో.. మరి మీరూ ఈసారి నుంచి హడావిడిగా కాకుండా నెమ్మదిగా నములుతూ ఆహారాన్ని తీసుకోండి. ❑

# లక్క బొమ్మల తయారీలో శిక్షణ ఉపాధి..



ప్రేమ, పెళ్లి.. ముత్యాల్యాంటి ముగ్గురు పిల్లలు జీవితం సంతోషంగా సాగిపోతుందనుకునేలోగా.. కట్టుకున్నవాడి మోసం కళ్లకు కట్టింది. పుట్టెడు దుఃఖంలోనూ పుట్టింటివారికి భారం కాకూడదనుకున్న ఆమె లక్కబొమ్మల తయారీతో జీవితాన్ని నిలబెట్టుకుంది. మరికొందరికి శిక్షణనిచ్చి ఉపాధి కల్పిస్తోంది. ఆమే షేక్ సలీమ.

'మనకు కావలసిన దానికోసం శ్రమించకుండా పోగొట్టుకున్న దానికోసం బాధపడుతూ కూర్చోవడం మూర్ఖత్వం అవుతుందని త్వరగానే అర్థం చేసుకున్నా. మాది సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం వీరన్నగూడెం. నాన్న లక్కబొమ్మలు తయారు చేస్తారు. అమ్మ తనకు సాయం చేసేది. అక్క హరియాణాలో స్థిరపడింది. ఓసారి తనని చూడటానికి వెళ్లినప్పుడే అతడితో పరిచయం. ప్రేమించానన్నాడు. పెళ్లీ చేసుకున్నాడు. ఒకరితర్వాత ఒకరుగా ముగ్గురు పిల్లలు. హాయిగానే సాగింది మా జీవితం. మరి ఏమైందో ఏమో ఓ రోజు పుట్టింటికి వెళ్లి రమ్మంటూ పిల్లలతో సహా నన్ను రైలెక్కించాడు. ఇక్కడికి వచ్చాక ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. అతడి ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నించినా జాడ లేదు. ఆ తర్వాతే అర్థమైంది అతడు నన్ను మోసం చేశాడని, ఆ విషయాన్ని జీర్ణించులేకపోయేదాన్ని. ముగ్గురు పిల్లల భవిష్యత్తు ఏంటో తెలియక.. వెక్కి వెక్కి ఏడేదాన్ని. చివరికి నాకు నేనే సర్దిచెప్పుకున్నా.. నా ముగ్గురు పిల్లల్ని పెంచి.. ఉన్నతస్థాయిలో నిలబెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నా. ఉద్యోగం చేసి సంపాదిద్దామంటే చదువుకోలేదు. కూలికి వెళ్తే వచ్చే డబ్బులు పోషణకు సరిపోయేవి కావు. నాన్న మీద ఆధారపడలేను. అందుకే లక్క బొమ్మలు తయారుచేసి అమ్మాలను కున్నా. నాన్న దగ్గరే మొదట నేర్చుకున్నా. కొన్ని ఆధునిక మెలకువలూ, మార్కెటింగ్ నైపుణ్యాలూ అలవరచుకోవడానికి వీరన్నగూడెంలో ప్రభుత్వ హ్యాండీ క్రాఫ్ట్స్ సంస్థలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా.

**యాభైవేల రుణంతో....** నేర్చుకున్నంత కాలం కొత్త ప్రయోగాలెన్నో చేసేదాన్ని, వాటిని చూసి వారంతా అబ్బురపడేవారు. శిక్షణ పూర్తయ్యాక మొదట ఇంట్లోనే చేతి పనిముట్లతో బొమ్మలు తయారీ మొదలుపెట్టా. మంచి ఆదరణే లభించేది. స్వయం సహాయక సంఘంలో చేరడంతో అక్కడ రూ.50వేల రుణం అందింది. ఆ డబ్బుతో వీటి తయారీకి అవసరమైన యంత్రాలను కొనుగోలు చేశా. నా పనితనం చూసిన హ్యాండీ క్రాఫ్ట్స్ సంస్థ ఎక్కడ ప్రదర్శనలు జరిగినా ఓ స్టాల్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. నేను తయారు చేసిన వాటిల్లో గృహాలంకరణ వస్తువులూ, ఆటవస్తువుల వంటివి ఇట్టే అమ్ముడుపోయేవి. నోటిద్వారా ప్రచారం జరిగి.. ఇతర ప్రాంతాల నుంచీ ఆర్డర్లు మొదలయ్యాయి.



దాంతో మరికొంతమంది మహిళలకు కూడా ఉపాధి కల్పించాలని భావించి శిక్షణ ఇవ్వడం ప్రారంభించా. ఈ విషయం తెలుసుకున్న ఐకెపి అధికారులు ఇతర గ్రామాల స్త్రీలకూ సైతం శిక్షణ ఇవ్వాల్సిందిగా కోరారు. అలా ఇప్పటివరకు సుమారు వంద మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకు న్నారు. ఇప్పుడు ఆర్థికంగా కాస్త నిలదొక్కుకోగలిగా. పిల్లలకు మంచి చదువులు చెప్పిస్తున్నా ఇబ్బందుల్లో ఉన్న ఆడవాళ్లకు నా వంతు సాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటా. ఇంతకంటే సంతృప్తి ఏముంటుంది చెప్పండి. ❑

# అప్పుడప్పుడే మేకప్



కొంత మంది తరచూ మేకప్ వాడతారు. ఇంకొందరు పండగలూ వేడుకల్లో మాత్రమే ముఖానికి కాస్త మేకప్ అద్దుకుంటారు. వీరికి అలవాటు తక్కువ కాబట్టి, సరిగ్గా చేసుకోకపోతే ముఖం కళ తప్పొచ్చు. అలా కాకూడదంటే.. ఈ జాగ్రత్తలు పాటించండి.

- సరైన ఫౌండేషన్‌ని ఎంచుకోవాలి. అయితే కొన్ని కొనేముందు నేరుగా ముఖానికి రాసుకోకూడదు. ముందుగా కొద్దిగా తీసుకుని దవడ కింది భాగంలో రాసుకుని సహజ వెలుతురులో నిల్చోవాలి. అప్పుడే అది మీ చర్మానికి నప్పుతుందో లేదో తెలుస్తుంది. మీ చర్మరంగులో కలిసిపోతే సరే.. ప్యాచ్‌లు ప్యాచ్‌లుగా కనిపిస్తుంటే మాత్రం మీకు నప్పనట్లేదని అర్థం.
- మేకప్ వేసుకునేప్పుడు ముందు తప్పనిసరిగా మాయిశ్చరైజర్ రాసుకోవాలి. అలానే.. వేసుకునే మేకప్ ఛాయ ఎప్పుడూ మన చర్మ రంగుకంటే తక్కువగా ఉండేలా చూసుకోండి. ముఖ్యంగా కన్సీలర్ ఎంపికలో ఈ విషయం మరిచిపోవద్దు. పగటి పూట వేసుకుంటుంటే మేకప్ కాస్త తక్కువగానే ఉండాలి.
- మేకప్ వేసుకోవడంలో ఫౌండేషన్ బ్రష్‌కీ ప్రాధాన్యం ఎక్కువే. కొందరు మేకప్ ఆర్టిస్టులు వేళ్లతో రాసేస్తుంటారు. దానివల్ల ఫౌండేషన్ చక్కగా పరచుకుంటుం దనేది వారి భావన కావొచ్చు. కానీ దానికంటే మంచి ఫౌండేషన్ బ్రష్‌ని ఉపయోగించడం ప్రయోజనకరం. లేదంటే ముఖమంతా ప్యాచ్‌లు ప్యాచ్‌లుగా కనిపించే ప్రమాదం కూడా ఉంది.
- బ్రష్‌ని ఉపయోగించడం వల్ల అలంకరణ సరిగా రావడం లేదనుకున్నప్పుడు స్పాంజ్‌ని వాడి చూడండి. ఇలా చేయడం వల్ల సన్నగా ఉండే గీతలు సైతం కనిపించవు. మేకప్ ప్రారంభించడానికి ముందు తప్పని సరిగా ఎస్‌పిఎఫ్ ఉన్న మాయిశ్చరైజర్‌ని ఎంచుకోండి. అలానే కనీసం పది నిమిషాల ముందు దాన్ని రాసుకోవడం వల్ల మేకప్ చక్కగా పరచుకుంటుంది. ❑

# అత్యవసర నిధి అవసరం



ఎవరికైనా కష్టం వచ్చిందని తెలిసినప్పుడు ఆ కష్టం మనకి పొరపాటున కూడా రాదనుకుంటాం. కానీ అది నిజం కాదు. కష్టాలకి మనం అతీతులమేం కాదు. అందుకే ఓ ఆర్నెల్లు మనం ఉద్యోగానికి వెళ్లకపోయినా ఫర్వాలేదు అనుకొనేంత అత్యవసర నిధిని ఎప్పుడు దగ్గర పెట్టుకోవాలి.

- ఊరు వెళ్లానుకుంటున్నా, ఇంట్లో చిన్నవేడుక ఉన్నా అనేక రకాలుగా సంసిద్ధంగా ఉంటాం. ఇలా కాకపోతే ఇలా అనుకుంటాం. కానీ ఇదే రకమైన ఆర్థికపరమైన ప్రణాళిక డబ్బుని ఖర్చు పెట్టే ప్రతి విషయంలోనూ ఉండాలి. అప్పుడే వారికి ఆర్థిక స్వేచ్ఛ దొరుకుతుందంటారు నిపుణులు.
- 'ఆర్థికంగా మన కుటుంబానికున్న భరోసా ఏంటి?' అనే విషయంలో భార్యాభర్తల మధ్య ఎప్పుడూ ఒక చర్చ నడవాలంటారు నిపుణులు. అప్పుడే ఆర్థిక సవాళ్లను సులభంగా దాటగలరని చెబుతారు.
- సంపాదించడం మాత్రమే కాదు.. పన్నులు, క్రెడిట్‌స్కోర్, మనకు తెలియకుండా పడే హిడెన్ ఛార్జెస్ వంటి వాటిని రాకెట్ సైన్స్ అనుకోకుండా అవగాహన పెంచు కుంటే వృథా ఖర్చుని నియంత్రించుకోగలు గుతాం. ధైర్యంగా ఆర్థిక నిర్ణయాలూ తీసుకోగలుగుతాం. ❑

# ఆరోగ్యాన్ని అందించే మెంతి



పప్పే అయినా, పచ్చడి చేసుకున్నా.. చక్కని రుచితో పాటు.. ఆరోగ్యాన్నీ అందించే ఆకుకూరల్లో మెంతి ఒకటి. మరి దాని ప్రయోజనాలేంటో చూద్దామా?

- అధిక కొలెస్ట్రాల్‌తో ఇబ్బందిపడే వారు క్రమం తప్పక మెంతి కూరను తీసుకోవడం మంచిదంటున్నాయి పలు అధ్యయనాలు. అధిక రక్తపోటూ, గుండె సంబంధిత సమస్యలనూ ఇందులోని పోషకాలు అదుపులో ఉంచుతాయి.
- బరువు తగ్గించడంలో మెంతికూర ఎంతో ఉపకారి. ఇందులో ఉండే పీచు.. ఆహారాన్ని సక్రమంగా జీర్ణం చేయడంలో సహకరిస్తుంది. అతిగా తినే అలవాటునీ తగ్గిస్తుంది. ఈ రెండూ బరువు పెరగకుండా చేస్తాయి. మెంతిలో విటమిన్ సి,ఎ, బీటా కెరొటిన్ వంటివి ఎక్కువ మోతాదులో లభిస్తాయి.ఇవి.. ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.
- నెలసరి క్రమ తప్పుతోంటే..కొన్నాళ్ల రోజూ మెంతికూ తీసుకోమటున్నాయి కొన్ని అధ్యయనాలు. తల్లిపాలనూ వృద్ధి చేస్తాయట. ఇందులో ఎక్కువ మోతాదులో క్యాల్షియం, మెగ్నీషియం, కొద్ది మోతాదులో డి లభిస్తాయి. ఇవి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑

## చెలి చిట్కా

కర్టెన్ రాడ్ కొంచెం తుప్పు పట్టినా కర్టెన్లు వేలాడదీసే హుక్కులు తేలిగ్గా కదలవు. దానికి అప్పుడప్పుడూ కాస్త ఫర్నిచర్ పాలిష్ రాస్తూ ఉండాలి.



# భారతంలో భీష్ముడు

పురాణ ప్రసిద్ధ చరిత్రలలో అగ్రభాగాన నిలిచే మహాభారతంలో కౌరవులు, పాండవులు, ధృతరాష్ట్ర పాండురాజుల పుత్రులైన మహాశత్రువులుగా, పరస్పర స్పర్ధలతో మహాభారత యుద్ధానికి కారకులైన కురువంశజ్ఞులు. వీరిలో కౌరవ పక్షాన, నిలబడి కురుక్షేత్ర భీకరపోరాటం వరకూ, వారికి అండగా ఉండి కురువృద్ధ శ్రేష్ఠుడిగా భారత కావ్యంలో పేరొందిన మహాయోధుడు భీష్ముడి వృత్తాంతం అత్యంత ఆసక్తిదాయకంగా ఉంటుంది. శాపకారణంగా అష్టవసువులు గంగ గర్భాన, శంతన మహారాజుకి జన్మించగా, వారిలో ఒకడైన ఆఖరి సంతానమే భీష్ముడు. మొదట దేవవ్రతుడు అయిన ఆయన తరువాత గాంగేయుడై, తల్లిగంగ చేతిలో పెరిగి తిరిగి శంతనుడి చెంతకు చేరిన వెనుక ఒక కథ ఉంది. బ్రహ్మాసమక్షంలో మహాభిషుడు, గంగాదేవిని చూచిన సన్నివేశంలో బ్రహ్మావారిని భూలోకంలో పుట్టేలా శపించాడు. గంగ పెట్టిన నిబంధనలలో తను ఏంచేసినా, శంతనుడు ప్రశించరాదనే షరతుకులోబడి, ఆయన అన్నిటికీ తలవంచాడు. పుట్టిన ఏడుగురు పిల్లను నీటిలో వేసిఅంతమొందించడం చూసిన శంతనుడు ఆ తర్వాత ఎనిమిదవ పసికందును నీటిపాలు చేయవలదని గంగను వారించడంతో ఆమె కోపించి, ఆయనను వదలివెళ్లిపోతుంది. బాలుడిని కొంత కాలం తన వద్ద పెంచి పెద్ద చేసిన సకల విద్యాసారం గతుడిగా తీర్చిదిద్ది శంతనుడికి అప్పగించివేస్తుంది. గంగాదేవి తండ్రి శతనుడు వేటకై యమునా నదీతీరానికి వచ్చి పడవ నడిపే సత్యవతిని చూచి, పెళ్ళాడగోరే ప్రయత్నంలో ఆమె తండ్రి దాశరాజు తన కూతురికి జన్మించబోయే పుత్రుడికే రాజ్యపట్టంకట్టాలనే నిబంధన పెట్టగా తండ్రి అభీష్టసిద్ధికై, భీష్ముడు తనకు చెందవలసిన రాజ్యాన్ని, సంతానమే వద్దని, వివాహాన్ని త్యజించి పితృభక్తితో, సత్యవతికి శంతనుడికి పరిణయంగావిస్తాడు. ఈనేపథ్యంలో దేవవ్రతుడు గాంగేయుడు శాంతనయుడు అయిన ఆయన అన్ని భోగాలను వదిలివేసి ప్రజల సముఖంలో నిండు సభలో భీషణ ప్రతిజ్ఞ చేసి భీషుడుగా చిరయశస్సు పొంది, అసమర్థులైన, సత్యవతీ, శతనుల సంతానమైన విచ్కిరతవీర్యుడు, చిత్రాంగదుల బాధ్యతను చేపట్టి రాజ్యపాలనలో తోడ్పడిన భీష్ముడు తండ్రి సంతసించి ఇచ్చిన స్వచ్ఛంద మరణ వరాన్ని పొందిన ధన్యజీవి. కశీరాజు పుత్రిక అంబ, తనను స్వయంవరంలో అపహరించి, సాళ్వరాజును పెళ్లాడదలచిన తనన్ను తన తమ్ముడికి ఇచ్చి వివాహం చేయదలచిన భీష్ముడిపై పగబూని ఆయనను యుద్ధంలో వధిస్తానని శపథంపట్టి మహాభారత యుద్ధంలో శిఖండిగా పాండువులకు తోడ్పడి భీష్ముడిచే అస్త్ర సాన్యసంగావించింది. ఆ తర్వాత అంపశయపై ఉత్తరాయణపుణ్యకాలం వరకూ వేచియుండి, ఏకాదశి రోజు అశువులు బాసిన, రోజే భీష్మ ఏకాదశిగా యుగచరిత్ర సృష్టించిన కీర్తిమంతుడు భీష్ముడు ఒక పితృభక్తి పరాయణుడు, త్యాగమూర్తి, భాతృప్రేమకు పరాకాష్ఠ, తల్లి ఆదేశాలకు కట్టుబడి, రాజుకాని రాజుగా, కౌరవులకు పక్కన ఉంటూ, ధర్మనిరతికి బద్ధుడై, మహాభారత సంగ్రామంలో త్రికాల రుద్రుడై భీకరయుద్ధం సలిపిన భీష్మచరిత్ర చరితార్థం. భీష్మ ఏకాదశిరోజు ఆయనను స్మరించే వారికి పుణ్యప్రాప్తి జన్మధన్యం అవుతుంది. భారతంలో భీష్మ పర్వం ఒక పండుగ.

-యం.వి. రమణకుమారి

ఆధ్యాత్మికం

# ఆ పదవిలో నెగ్గగలమా ?

అబ్బాయి లతో సమానంగా అమ్మాయిలూ ఉద్యోగాలూ అందుకుంటున్నా.. పై పదవులు చేపట్టాల్సి వచ్చినప్పుడు మాత్రం వెనకడుగు వేస్తుంటారు. ఇందుకు ఆ పదవిలో నెగ్గగలమా అన్న భయంతో పాటూ సమయాన్ని సమన్వయం చేసుకోలేమేమో అన్న సందేహమే కారణం అంటారు కెరియర్ నిపుణులు. ఈ ఇబ్బందుల్ని అధిగవించడానికి కొన్ని చిట్కాలు చెబుతున్నారు. అవేంటంటే...



**భయాన్ని వదిలేయాలి...** ఏ పని చేసినా ఏమవుతుందో? ఎలా చేయగలనో అన్న భయాన్ని వదిలేయాలి. ఉద్యోగపరంగా ఎదురైన సమస్యలకు పరిష్కారాన్ని ఆలోచించడంలో మెదడును చురుకుగా ఉంచుకోవాలి. సరైన సమయానికి నిర్ణయాలు తీసుకోగలగాలి. ఆలోచనల్లో స్పష్టత, చక్కటి ప్రణాళిక ఉంటే.. ఎంతటి పని అయినా సులువవుతుంది. ఇందుకోసం మీరున్న రంగం గురించీ, ఇందులో వచ్చే మార్పులూ, కొత్త సాంకేతికత.. మార్కెట్ ఒడుదొడుకులూ అన్నీ గమనించుకోండి. కావలసినంత సమాచారం మీ దగ్గర ఉంటే మీరు ప్రతి అడుగూ సరిగానే పడుతుంది.

**నాయకత్వ లక్షణాలు...** ఉన్నత స్థాయిలో ఉద్యోగం చేయాలంటే మొదట కావాల్సిన అర్హతే నాయకత్వ లక్షణం కింది ఉద్యోగులను సమన్వయం చేస్తూ, పని పూర్తిచేయించాల్సిన బాధ్యత ఉండాలి. ఇందుకు అవసరమైన చొరవ మీ నుంచే మొదలవ్వాలి. ముందు ఎదుటి వారు చెప్పేది వినే ఓపిక కావాలి. మీరు చెప్పాలనుకున్నది స్థిరంగా చెప్పే స్థైర్యమూ ఉండాలి. ఇవన్నీ మీకు పరిస్థితులపై పట్టుని కల్పిస్తాయి. నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి.

**సమయం మీ చేతుల్లో...** మహిళలు కుటుంబ బంధాలూ, ఆఫీసు పని ఒత్తిళ్లలో నలిగిపోతుంటారు. రెండింటికీ న్యాయం చేయాలని తహతహలాడుతూ ఆందోళనకు గురవుతుంటారు. తీరా.. అవకాశాలు దక్కినప్పుడు వెనక్కి తగ్గుతుంటారు. మీరలా చేయొద్దు. కుటుంబ, ఆఫీసు బాధ్యతల్ని విడివిడిగానే చూడండి. దేని సమయాన్ని దానికే కేటాయించు కోండి. కెరియర్‌లో ఎదగాలన్న ఆలోచన ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల సహకారం తీసుకోవడానికీ, తోడుగా నిలబడతామనే హామీని పొందడానికీ వెనుకాడొద్దు. ఆపై ఎవరి పనులు వారు చేసుకునేలా.. బాధ్యతల్ని పంచండి. అప్పుడే మీకు సమయం చిక్కుతుంది. వచ్చిన అవకాశాల్ని సమర్థంగా ఉపయోగించుకోగలుగుతారు. ❑

# మినీజాతర పనులు వేగంగా సాగాలి



దేవతలకు మొక్కులు సమర్పిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్, కలెక్టర్

- అశ్రద్ధ వహిస్తే బాధ్యత మీదే అవుతుంది
- భక్తుల రద్దీ పెరిగినందున పనులు అందుబాటులోకి రావాలి
- గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతరకు పనులు ప్రోగ్రెస్‌లో ఉండాలని గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. మేడారంలోని ఐటిడిఏ క్యాంపు ఆఫీసులో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య అధ్యక్షతన ఆయా శాఖల అధికారులతో మినీ జాతరపై సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. మొదటగా ఆయా శాఖల అధికారులు వారు చేపట్టిన పనుల పురోగతిని సమీక్షలో తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ .. ఇప్పటికే మూడు దఫాలుగా జాతరపై సమీక్షలు నిర్వ హించినందున ఆయా శాఖల అధికారులకు సూచించిన అంశాలను తెలిశాయన్నారు.

చేపట్టిన పనులలో అశ్రద్ధ వహిస్తే బాధ్యత మీదే ఉంటుందన్నారు. జాతర సమీపించినందున భక్తుల రద్దీ బాగా పెరిగిందని ట్రాఫిక్ జాం కాకుండా పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పటిష్ట భద్రత చర్యలను తీసుకుంటున్నారన్నారు. మిగతా శాఖల అధికారులు కూడా భక్తులకు తగినట్లుగా పనులను అందుబాటులోకి తేవాలన్నారు. పనుల్లో ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని గత యాత్ర సందర్భంగా చేపట్టిన పనుల్లో భాగంగా ఆ రోడ్ల నిర్మాణంలో కొట్టుకుపోవడం జరిగిందని, దీంతో భక్తులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. చేసిన పనులే మళ్ళీ మళ్ళీ మరమ్మత్తులు చేపట్టకుండా నాణ్యతగా ఉంటే బాగుంటుందన్నారు.

పనులు చేపట్టేందుకు గాను నిధులను ముందుగానే మంజూరు చేశారని, ఇందుకోసం జాతర నిధులను శాఖల వారీగా విభజించి కేటాయించడంలో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, ఐటిడిఏ పీవో అంకిత్ బాధ్యతగా పనిచేశారన్నారు. పనుల పురోగతిని సమీక్షలో తెలిపినందున మిగతా మిగిలిన పనులన్ని 25 లోపున ప్రోగ్రెస్‌లో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, జంపన్నవాగులో భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలన్నారు. అంతేకాకుండా పనులన్నింటిని ఐటిడిఏ పీవో ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. చేపట్టిన పనులకు ఏడుగురు అధికారులు పర్యవేక్షణ చేస్తారని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీపీఆర్‌వో రఫిక్, ములుగు జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్, వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఎండోమెంట్ ఈవో రాజేందర్, పంచాయతీ రాజ్ శాఖ, రోడ్ల భవనాల శాఖ, విద్యుత్ శాఖ అధికారులు కొలుసం నాగేశ్వరరావు, వేణుకుమార్, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు రఘువీర్, వెంకటేశ్వర్లు, నవీన్, మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు అలెం అప్పయ్య, స్థానిక వైద్యబృందం, తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ములుగు ఏఎస్పీ కేకన్, పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, సమ్మక్క సారలమ్మ పూజారులు, సర్పంచ్ చిడెం బాబురావు, ఎంపీపీ గొంది వాణిశ్రీ, పంచాయతీ కార్యదర్శులు డీపీవో వెంకయ్య, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఐటిడిఏ ఏవో దామోదర్‌స్వామి, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పిసిసి మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## దేశవ్యాప్తంగా పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి

### నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని టిపిసిసి పూర్వ అధ్యక్షుడు, నల్లగొండ లోకసభ్యుడు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నేషనల్ యూనియన్ ఆఫ్ ఆర్ఎంఎస్ అండ్ ఎంఎంఎస్ ఎంప్లాయిస్ గ్రూప్-సీ మైల్‌గార్డ్, ఎంటిఎస్ మూడవ ద్వైవార్షిక సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని, ఈ విషయంతో పార్టీ నేత రాహుల్‌గాంధీ కూడా మద్దతు పలికారని, కాంగ్రెస్ పార్టీ ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తు న్నామని, ఉద్యోగుల జీవితాలతో మోదీ సర్కార్ ఆడుకుంటోందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తోందని, ప్రైవేట్ ఆస్తులను విక్రయించడం బాధాకరమన్నారు.

ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. ప్రభుత్వరంగసంస్థలను అధాని, అంబానిలకు విక్రయిస్తున్నారని, ఎప్పుడో ఒకసారి మనకు ముప్పురాకతప్పదని అన్నారు. నేడు మోదీ, కెసిఆర్‌లు కలిసి ఇద్దరు కలిసి ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేస్తున్నారని అన్నారు.దేశాన్ని నాశనం చేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకండి, మా పార్టీమీకు అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు గొప్ప కల్చర్ ఉంటుందని అన్నారు.

## ప్రమోషన్లకు ముందే స్పౌజ్ టీచర్లను బదలీచేయాలి

### ప్రగతిభవన్ ముట్టడికి బిజెవైఎం యత్నం

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** స్పౌజ్ టీచర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం నేతలు, కార్యకర్తలు ప్రగతిభవన్ ముట్టడికి యత్నించారు. 317 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రగతిభవన్ వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అరెస్ట్ చేసి పంజాగుట్ట పిఎస్‌కు తరలించారు. అనంతరం గోషామహల్‌కు తరలించారు. కాగా 13జిల్లాల్లో స్పౌజ్



టీచర్ల బద లీలను బ్లాక్ చేయడంపై టీచర్లు ఆందోళనకు దిగారు. టీచర్ల ప్రమోషన్లు, బదలీలకు ముందే తమను బదలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. భార్యభర్తలు వేర్వేరు జిల్లాల్లో పని చేయడం వల్ల తమతో పాటు పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని అంటున్నారు. అయితే మూడునాలుగురోజులుగా టీచర్లు అందోలన కొనసాగిసునతన్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని బిజెపి మండిపడుతుంది. ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులకు మద్దతుగా ప్రగతిభవన్ ముట్టడికి పిలుపునిచ్చింది.

## పంజాగుట్ట సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతివ్వండి

### సిఎస్ శాంతికుమారిని కోరిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కాంగ్రెస్ నేతలు కోరారు. సోమవారం సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ రాములు నాయక్, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవిలతో కూడిన బృందం సిఎస్‌ను నకలిసారు. ఈ మేరకు సిఎస్‌కు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ పంజాగుట్టలో పెట్టిన అంబద్కేర్ విగ్రహాన్ని మున్సిపల్ సిబ్బంది తీసుకుని వెళ్లి పోలీసు స్టేషన్‌లో పెట్టారన్నారు. విగ్రహాన్ని వి.హనుమంతరావుకు ఇవ్వాలంటూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ పోలీసులు విగ్రహాన్ని అప్పగించలేదన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని పంజాగుట్టలో పెట్టడానికి అనుమతి ఇవ్వాలని సిఎస్‌నుకోరామన్నారు. అంబేద్కర్‌ని అమానించడం దేశంలోని ప్రతి పౌరుడిని అమానించినట్లే అన్నారు. అంబేద్కర్‌కి అవమానం చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. పంజాగుట్ట చౌరాస్తాలో ఎక్కడ తొలగించాలని అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్ర హం కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి న రావడం బాధకరం అన్నారు. అంబేద్కర్ విగ్రహం తీసివేసిన వారిని ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. అంతే ప్రభుత్వం తప్పు ఒప్పుకున్నట్లే అన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తి ప్రభుత్వానికి ఉంటే ఆయన విగ్రహాన్ని పంజగట్టలో పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ పంజగుట్ట వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని దళితులు అందరూ కోరుతున్నామన్నారు. పంజా గుట్టలో ఎక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారు, అక్కడ ఏర్పాటు చేసే వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు.

## ప్రైవేటు జూనియర్ కాలేజీల గుర్తింపునకు

# 25 నుంచి దరఖాస్తులు

> ఫిబ్రవరి 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
>
> అపరాధ రుసుంతో మార్చి 31 వరకు అవకాశం
>
> అదనపు సెక్షన్లు, సొసైటీ మార్పు, కాలేజీ పేరు మార్పులకు ఒకేసారి అవకాశం
>
> షెడ్యూల్ జారీ చేసిన ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రైవేటు జూనియర్ కాలేజీల గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఇంటర్ బోర్డు షెడ్యూల్ జారీ చేసింది. గుర్తింపుతోపాటు అదనపు సెక్షన్లకు కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని యాజమాన్యాలకు ఇంటర్ బోర్డు సూచించింది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో 25 నుంచి వెట్‌సైట్‌లో అందుబాటులో ఉండనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం లేకుండా ఫిబ్రవరి 21 వరకు అవకాశం ఇవ్వగా.. అపరాధ రుసుంతో మార్చి 31 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌తోపాటు వివరాలను ఇంటర్ బోర్డు సోమవారం జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్ బోర్డు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలకు బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సూచించారు. గుర్తింపుతోపాటు ఆయా కాలేజీలు అదనపు సెక్షన్లు కావాలనుకుంటే వాటికి కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెవన్ ప్లస్ 2 సెక్షన్లకు అనుమతి ఉంటుందని తెలిపారు. అదనపు సెక్షన్లకు అదనంగా అకామిడేషన్‌ను చూపించాల్సి ఉంటుంది. గుర్తింపు, అదనపు సెక్షన్ల కోసం కాలేజీల యాజమాన్యాలు ఎఫ్‌డీఆర్, ఆర్‌ఎల్‌డీ ఆఫ్ బిల్డింగ్, ప్లేగ్రౌండ్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్స్‌ను వారు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి సమర్పించాల్సి ఉంటుంది. విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కంటే ముందే ఏప్రిల్ 30న రాష్ట్రంలో ఏ కాలేజీలకు గుర్తింపు ఉందో విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలిసేలా డిస్‌ప్లే చేయనున్నట్టు తెలిపారు.

దరఖాస్తులను కేవలం ఆన్‌లైన్‌లోనే ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 21 వరకు స్వీకరించ నున్నారు. అపరాధ రుసుం రూ. 1000తో ఫిబ్రవరి 28 వరకు, రూ. 5000తో మార్చి 7 వరకు, రూ. 10,000తో మార్చి 14 వరకు, అపరాధ రుసుం రూ. 15,000తో మార్చి 21వరకు, రూ. 20వేల అపరాధ రుసుంతో మార్చి 31 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తనిఖీలకు రూ. 65,000, 5 కాలేజీల కంటే ఎక్కువ ఉంటే రూ. 75000 అలాగే అఫ్లియేషన్ రూ. 16,000.. 5 కాలేజీల కంటే అదనంగా ఉంటే రూ. 20,000గా నిర్ణయించారు. అలాగే మున్సిపాల్టీలు, నగర పంచా యతీల్లో తనిఖీలకు రూ. 50,000 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 62,500 .. అఫ్లియేషన్ కోసం 14,000 కాగా 5 కాలే జీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 15,000గా నిర్ణయిం చారు. ఇక గ్రామ పంచాయ తీల్లో కాలేజీలు ఉంటే వాటి తనిఖీల కోసం రూ. 20,000.. 5 కాలేజీల కంటే అదనంగా ఉంటే రూ. 25,000 .. అఫ్లియేషన్ కోసం 5,000 కాగా 5 కాలేజీల కంటే ఎక్కువగా ఉంటే రూ. 10,000గా నిర్ణయించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## 16 లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలల్లో బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించిన కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని బిసి సంక్షేసమంఘం జాతీయ అధ్యక్షులు .ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షత జరిగిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కులగణన చేయాలని, పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాలని, ఫిబ్రవరి 8,9 తేదీల్లో పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అటుకేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఉద్యోగఖాళీలు లక్షల్లో ఉంటే ఆయా ప్రభుత్వాలు నామమాత్రంగా భర్తీచేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో 72 ప్రభుత్వ శాఖల్లో 245 ప్రభుత్వరంగ సంస్థల్లో 16లక్షలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ఒక్క రైల్వే శాఖలోనే 3లక్షల 53వేల ఉద్యోగాలు, అలాగే వివిధ బ్యాంకుల్లో లక్ష 30వేలు, రక్షణ సంస్థల్లో 4లక్షలు, ఇలా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఈబిసి సంక్షేమ సంఘం ఏపీ కన్వీనర్‌గా చెన్నకేశవరెడ్డికి నియామకపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, సి.రాజేందర్, అనంతయ్య, రాజ్‌కుమార్, నందగోపాల్, జి.కృష్ణయాదవ్, నిఃల్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు నష్టపరిహారంపై సిఎం స్పష్టత ఇవ్వాలి: ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది పసుపు రైతులకు ఎటువంటి నష్టంపరిహారం ఇస్తున్నారనేది సిఎం కెసిఆర్ స్పష్టత ఇవ్వాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ స్పష్టత చేయాలన్నారు. సోమవారం బిజపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ యేడాది 80శాతం పుపు రైతులు నష్టపోయా రన్నారు. పంట నష్టంపై కేంద్రానికి లేఖ పంపుతారా? పంటనష్ట పరిహారం కట్టిస్తారా అంటూ ప్రశ్నించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి కాళ్ల మొక్కి బాల్కొండలో 10వేల మంది రైతులకు పంట నష్టం ఇప్పించాలన్నారు. రాష్ట్రంలో ఆయూష్మాన్ భారత్ కాగితాలకే పరిమితం అయిందన్నారు. ఎంఐఎస్ పథకం కింద మీరు ప్రతిపాదనలు పంపిస్తే నష్టం పరిహారం ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. మంత్రి మాటలు బంద్ చేసి రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, ప్రభుత్వ స్పష్టత ఇవ్వాలని డిమాడ్ చేశారు. పసుపుబోర్డు మీ అక్క ఉన్నప్పుడు ఎలా పనిచేసింది, ఇప్పుడు ఎలా పనిచేస్తుందో చూడాలన్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి అక్క కమిషన్ల భయానికే నిజామాబాద్‌కు ఒక్క పరిశ్రమ రావడం లేదన్నారు. 2020-21లో డబుల్ బెడ్ రూం ఇళ్లకు ఒక్క రూపాయికేటాయించడం లేదన్నారు. మంత్రి కెటిఆర్ ప్రతి సంవత్సరం దావోస్ ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. కెటిఆర్ టూర్‌కు కేటాయించిన బడ్జెట్ కంటే 10రెట్లు ఎక్కువ అయిందన్నారు.



## బిజెపి, బిఆర్ఎస్ అరాచకాలపై త్వరలో చార్జ్‌షీట్

- ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దేశంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ అరాచకాలపై చార్జ్‌షీట్ విడుదల చేయబోతున్నామని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో కమిటీకి సంబంధించిన సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. బందిపోటుల రాక్షస సమితి మీద త్వరలోనే చార్జ్‌షీట్ వేస్తామన్నారు. ఏ ఒక్క ఎన్నికల హామిని నెరవేర్చలేదన్నారు. మోసపూరిత పాలనను ప్రజల ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంన్నారు. పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ ఇంటిలో అగంతకుడి ప్రవేశంపై సిఎం కెసిఆర్ ఇప్పటివరకు స్పందించ లేదన్నారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ అరాచకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు మంచి అవకాశం లభించిందన్నారు.

## తొమ్మిదేళ్లు రాష్ట్రాన్ని దోచిన గులాబీ చీడ


### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తొమ్మిది సంవత్సరాలు గులాబి చీడ రాష్ట్రాన్ని దోచిందన్నారు. ఇంకా వారి ధనదాహం తీరలేదన్నారు. దళితబంధు పేదల పథకమా? బిఆర్ఎస్ నేతలకు కమిషన్ల కోసం పెట్టిన పథకమా? అంటూ ప్రశ్నించారు. ఔనులే ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేయదుగా, యధా కచరా తథా బిఆర్ఎస్ నేతలు అన్నారు.

# అల్వాల్‌లో 300 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణ

- ఆర్టీఐ వివరాలను బహిర్గతం చేసిన ప్రజాగాయకుడు గద్దర్
- పేదలకు పంచేందుకు మరో ఉద్యమం

**హైదరాబాద్ (అల్వాల్), జనవరి 23, ప్రభాతవవార్త:** మా భూములు మాకు పోరాటాన్ని అల్వాల్ నుంచి మరోసారి ప్రారంభిస్తామని ప్రజా గాయకుడు గద్దర్ స్పష్టం చేశారు. అల్వాల్ ప్రాంతంలో సుమారు 300 ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమణలులో ఉన్నట్లు ఆర్టీఐ స్పష్టం చేసిందన్నారు. సోమవారం వెంకటాపురంలలో అల్వాల్ కంటోన్మెంట్ నాయీ బ్రాహ్మణుల సంఘానికి సలహా దారులుగా గద్దర్‌తో పాటుగా సామాజికవేత్త పరమేశ్వర్‌లను నియమించుకున్న నేపథ్యంలో మీడియాతో ముచ్చటించారు. సంఘానికి భవనం కోసం ప్రభుత్వ స్థలం అవసరం అయిన నేపథ్యంలో ఆర్టీఐ దరఖాస్తును సంఘం చేయడం జరిగింది. మండలంలో మూడు వందలు ఎకరాలు ప్రభుత్వ భూము లు ఉన్నట్లు ఆర్టీఐ ద్వారా సమా చారం అందింది.



ఆర్టీఐ వివరాలను తెలియజేస్తున్న గద్దర్

ఈ నేపథ్యంలో గద్దర్ మాట్లాడుతూ వందలు ఎకరాలు పరులు పరంలో ఉండడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలు కుల సంఘాలు కార్య కలాపాలు కోసం గజం స్థలం ప్రభుత్వాలు పరంగా రావడం లేద న్నారు. యుఎల్‌సికి చెందిన 200 ఎకరాలు ఆక్రమణలో ఉన్నట్లు స్ప ష్టంగా ఉందని వివరించారు. భూ దాన్ గ్రీన్‌ఫీల్డ్స్ ప్రభుత్వ భూము లు కాపాడుకోవడానికి స్థానిక ప్రజానీకంతో కలిసి మహోద్యమా నికి రంగం సిద్ధం చేసుకుంటామని గద్దర్ తెలిపారు. ప్రజావసరాలు కోసం భూములు లేని పరిస్థితిని ఆక్రణదారులు కల్పించడం విడ్డూరమన్నారు. న్యాయపరమైన కేసులు పేరుతో యంత్రాంగం విలువైన భూములను కాపాడుకోలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. ప్రజా పోరాటాలు ద్వారా ప్రజల అస్తులను కాపాడుకుంటామని తెలిపారు.

## బదలీల్లో జీరో సర్వీసుకు అనుమతి ఇవ్వాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ల బదిలీలలో జిరో సర్వీసుకు అనుమతి ఇవ్వాలని వైస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, భవిష్యత్తును చక్కదిద్దే గురువులు ప్రగతిభవన్ ముందు పిల్లాపాపలతో ఆర్తనాదాలు చేయాల్సి న దుస్థితిని సిఎం కెసిఆర్ తీసుకుని వచ్చారన్నారు. 317 జిఓను సవరించి న్యాయం చేయాలని ఉపాధ్యాయులు కంట తడిపెడుతున్నా కనిపించడం లేదన్నారు. గడి దాటి బయటకు రావడం లేదన్నారు. 13 జిల్లాలో స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. 2100 మంది భార్యభర్తలకు ఒకేచోట పోస్టింగ్ ఇవ్వాని, స్థానికతను కోల్పోతున్నామని ఆందోళనలో ఉన్న 15వేల మంది టీచర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## దళిత, గిరిజన, బడుగుబలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్: మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజినేపల్లిలో జరిగిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి నేతలు, ప్రజలు వచ్చారన్నారు. నిన్నటి సభకు జనాల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. 2018లోలో మార్కండేయ ప్రాజెక్టును ఆరు నెలల్లో పూర్తిచేస్తామని సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ చెప్పారన్నారు. ఐదు సంవత్సరాలుగా అవుతున్నా పట్టించుకోలేదన్నారు. దీనిపై మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సందర్శనకు వెళ్లిన నేతల గొంతు మీద కాలు వేసి తొక్కారని, ఈ విషయం రాష్ట్రం అంతటా చూసిందన్నారు. ఈ ఘటనతో సభ్య సమాజం ఉలిక్కిపడిందన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల గొంతుగా కాంగ్రెస్ నిలబడుతుందన్నారు. ప్రజల వన్యప్రాణాలను రక్షించాల్సి న బిఆర్ఎస్ నిందితులను ప్రోత్స హిస్తుందన్నారు. ఆ వ్యక్తిని ఇంత వరకు అరెస్టు చేయలేదన్నారు. ఈ సమావేశం కోసం ఫ్లెక్సీ వేస్తే స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాత్రికి రాత్రే వాటిని చించేశారన్నారు. ఉక్కుపాదంతో దళిత, గిరిజ నులను, పేదలను ఈ ప్రభుత్వం అణచివేస్తుందన్నారు. ఇక జనార్ధన్‌రెడ్డి అక్కడికి వెళ్లడం అపవిత్రం అని స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాలతోనే అక్కడ ఈ అరాచకాలు అన్నారు. దళితులు, గిరిజనుల పక్షాన పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కొట్టుకుపోతాయని, కాంరగెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. దళితులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారిపైనే దాడుల చేయడం దారుణమని నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ అన్నారు.ఎమ్మెల్యేలు ఎలా చెప్తే అలా పోలీసులు వ్యవహారిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ ఓబిసిలు, మైనార్టీలను మోసం చేసేందుకు కెసిఆర్ కుట్ర చేస్తున్నారన్నారు.

# వరల్డ్ కప్ టైంలో ఆ తప్పు రిపీట్ చేయొద్దు

## మాజీ లెజెండ్ గవాస్కర్ వార్నింగ్

**న్యూఢిల్లీ:** ఈ యేడాదిలో వన్డే వరల్డ్‌కప్ ఉన్న నేపథ్యంలో బిసిసిఐకి మాజీ లెజెండ్ వార్నింగ్ ఇచ్చాడు. గత వన్డే వరల్డ్‌కప్‌లో చేసిన పొరపాటు ఈ సారి చేయొద్దని గట్టిగానే చెప్పాడు. గత వరల్డ్ కప్ టైంలో అనవసర గణాంకాలు చూసి సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వారికి చోటిస్తే జరిగిన నష్టం గుర్తు చేసుకోవాలన్నాడు. ఈ వ్యాఖ్యలు చేసింది మరెవరో కాదు. టీమిండియా మాజీ లెజెండ్ సునీల్ గవాస్కర్. ఏ జట్టు అయినా వరల్డ్ కప్ వంటి టోర్నీలో రాణించాలంటే సెలక్షన్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సరైన జట్టును ఎంపిక చేయకపోతే అది జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుంది.




ఇదే విషయంపై మాట్లాడిన గవాస్కర్. మన మీడియా వాళ్లు వెళ్లి విదేశీ నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోతే చాలు. వాళ్లు తమ తమ దేశాలకు అనుకూలంగానే అభిప్రాయాలు చెప్తారు. చివరి వన్డే వరల్డ్ కప్‌లో అదే జరిగింది కదా. ఆ యేడాది ఐపిఎల్‌లో ఆడాడని కొత్త కుర్రాడి పేరును విదేశీ నిపుణులు గట్టిగా పుష్ చేశారు. చివరకు సత్తా నిరూపించుకున్న ఆటగాడిని కాదని, కొత్త వాడిని ఎంపిక చేశారు. అతను కూడా ఆడింది తక్కువే అని గవాస్కర్ చెప్పాడు. భారత జట్టుకు ఆడగలిగే సత్తా లేని ఆటగాళ్ల గురించి మరీ ఎక్కువగా పదే పదే చూపించడం వల్ల కలిగే లాభం ఉండదని, సదరు ఆటగాడి వల్ల నిజంగా విలువైన ఆటగాడి అవకాశాలు దెబ్బతింటాయని అన్నాడు. గవాస్కర్ ఎవరి పేరూ చెప్పకపోయినా అతను ఎవరి గురించి అన్నాడో అందరికీ అర్ధమైపోయింది.

గత వన్డే వరల్డ్‌కప్‌లో నాలుగు స్థానంలో అంబటిరాయుడును ఆడించాలని టీం మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. దాదాపు ఏడాది పాటు అతన్ని ఆ స్థానంలో ఆడించింది కూడా. కానీ చివర్లో జట్టును ప్రకటించినప్పుడు అతనికి అవకాశం దక్కలేదు. ఐపిఎల్‌లో ఫర్వాలేదనిపించిన విజయ్ శంకర్‌ను ఎంపి చేశారు. అతనో 3డి ప్లేయర్ అంటూ సెలెక్టర్లు కామెండ్ చేయడం అప్పట్లో పెద్ద దుమారమే రేపింది. ఆల్‌రౌండర్ అయిన అతను భారత్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో కేవలం 58 పరుగులు చేసి రెండంటే రెండు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత కాలికి గాయం అవడంతో ఇక ఏ మ్యాచ్ ఆడలేదు. ఇప్పుడు కూడా సెలెక్టర్లు అలాంటి పొరపాటే చేస్తే జట్టుకు తీవ్రమైన నష్టం తప్పదని సునీల్ గవాస్కర్ గుర్తుచేశాడు.




## అత్యుత్తమ టీ20 జట్టుని ప్రకటించిన ఐసిసి

# భారత్ నుంచి ముగ్గురి ఎంపిక

**దుబాయ్:** గతేడాది టి20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగా ళ్లతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బెస్ట్ ఎలెవన్‌ను ఎంపిక చేసింది. 2022లో బ్యాట్, బంతితోపాటు ఆల్‌రౌండర్ ప్రదర్శన కనబరిచిన బెస్ట్ ప్లేయర్‌లకు ఈ టీమ్‌లో అవకాశం ఇచ్చింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు ఆటగాళ్లు ఈ అత్యుత్తమ జట్టులో చోటు దక్కించుకున్నారు. విశ్వవిజేతగా నిలిచిన ఇంగ్లండ్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు ఎంపికవగా రన్నరప్ పాకిస్థాన్ నుంచి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపికయ్యారు. శ్రీలంక, న్యూజిలాండ్, జింబాబ్వే, ఐర్లాండ్‌ల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది దారుణంగా విఫలమైన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఈ జట్టులో చోటు దక్కలేదు. భారత్ నుంచి టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, 360 ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈజట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆసియాకప్ 2022తో పాటు టీ20 ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి పరుగుల మోత మోగించిన విషయం తెలి సిందే. ఆసియాకప్‌లో అయిదు ఇన్నింగ్స్‌ల్లో 276 పరుగులు చేసిన విరాట్ కోహ్లి సెంచరీలనిరీక్షణకు కూడా తెరదించాడు. ఇక టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై 82 నాటౌట్‌తో అసాధారణ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ మొత్తం 296 పరుగులతో హయ్యెస్ట్ రన్నర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగుహాఫ్ సెంచరీలున్నాయి. గతేడాది టీ20 ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. నెంబర్ టీ20 బ్యాటర్‌గా నిలిచాడు. అసాధారణ బ్యాటింగ్‌తో ఒకే క్యాలండర్ ఇయర్‌లో 1000 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 1164 రన్స్‌తో గతేడాది అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇందులో 2 సెంచరీలతో పాటు 9 హాఫ్ సెంచరీలున్నాయి. స్ట్రైకరేట్ 187.43గా ఉండటం విశేషం. టీ20 ప్రపంచ కప్‌లోనూ సూర్య సత్తా చాటాడు. 189.68 స్ట్రైకరేట్‌తో 239 రన్స్ చేశాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించి పునరాగమనం చేసిన హార్దిక్ పాండ్యా దుమ్మురేపాడు. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటాడు. గతేడాది 607 పరుగులు చేయడంతో పాటు 20 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి ఆడిన అసాధారణ ఇన్నింగ్స్‌కు మరో ఎండ్‌లో పాండ్యానే సహకారం అందించాడు. ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో 33 బంతుల్లో 63 పరుగులు చేసాడు. కానీ భారత్‌కు అనుకూల ఫలితం దక్కలేదు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో ఎంపిక చేసిన జట్టులో ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ కెప్టెన్ కమన్ ఓపెనర్, వికెట్‌కీపర్‌గా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. మరో ఓపెనర్‌గా పాక్ ప్లేయర్ మహమ్మద్ రిజ్వాన్ ఎంపికవ్వగా 3,4 స్థానాలను కోహ్లి, సూర్య కైవసం చేసుకున్నారు. న్యూజిలాండ్ విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ ఫిలిప్స్ అయిదో స్థానంలో ఎంపికవ్వగా జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా ఆరో స్థానంలో చోటు దక్కించుకున్నాడు. ఏడో స్థానంలో హార్దిక్ పాండ్యా, 8వ స్థానంలో సామ్‌కరణ్ పేస్ ఆల్‌రౌండర్లుగా ఎంపికయ్యారు. 9వ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగా, హారీస్‌రౌఫ్, జోష్ లిటిల్‌లు ప్రధాన పేసర్లుగా చోటు దక్కించుకున్నారు. జోస్ బట్లర్, మహమ్మద్ రిజ్వాన్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, గ్లేన్ ఫిలిప్స్, సికిందర్‌రాజా, హార్దిక్ పాండ్యా, సామ్‌కరన్, వానిందు హసరంగా, హారీస్ రౌఫ్, జోష్ లిటిల్‌లు ఉన్నారు.

## మేరీకోమ్ కమిటీకే రెజ్లింగ్ సమాఖ్య బాధ్యతలు



**న్యూఢిల్లీ:** మహిళా రెజ్లర్లపై వేధింపుల ఆరోపణల విషయంలో కీలక నిర్ణయం వెలువడింది. లైంగిక వేధింపుల ఆరోపణలను నిగ్గు తేల్చేందుకు కేంద్రం పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రముఖ బాక్సర్, రాజ్యసభ మాజీ సభ్యురాలు మేరికోమ్ నేతృత్వంలో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఇకనుంచి నెల రోజుల భారత రెజ్లింగ్ సమాఖ్య రోజువారి వ్యవహారాలను ఈ కమిటీ చూసుకుంటుంది. అధ్యక్షుడితో పాటు సమాఖ్యపై వివిధ ఆరోపణలు చేస్తూ దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 3రోజుల పాటు ధర్నా చేయడం సంచలనంగా మారింది. క్రీడల మంత్రితో జరిపిన చర్చల అనంతరం రెజ్లర్లు ఆందోళన విరమించారు. ఇదిలా ఉంటే భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్వహించతలపెట్టిన అత్యవసర సర్వసభ్య మండలి సమావేశం రద్దయింది. విచారణ ముగిసేంతవరకు సమాఖ్య కార్యకలాపాలను కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ నిషేధించిన సంగతి తెలిసిందే. విచారణ ముగిసేంతవరకు ఈ వ్యవహారాలకు దూరంగా ఉండాలని భూషణ్‌ను ఆదేశించింది. కానీ యూపిలోని నందిని నగర్‌లో రెజ్లింగ్ పోటీలకు అతను హాజరు కావడం గమనార్హం. ఇదిలా ఉంటే ఈ ఆరోపణలపై దర్యాప్తుజరిపేందుకు భారతఒలింపిక్ అసోసియేషన్ ఏడుగురు సభ్యులతో ఇదివరకే కమిటీని ఏర్పాటు చేసింది.ఇందులో మేరీకోమ్‌తో పాటు డోలిబెనర్జీ, అలక్‌నంద, అశోక్, యోగేశ్వర్ దత్, సహదేవ్ యాదవ్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

## రిషబ్ పంత్ కోలుకోవాలని క్రికెటర్ల పూజలు



**ఉజ్జయిని:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీమిండియా క్రికెటర్ రిషబ్‌పంత్ కోసం తోటి ఆటగాళ్లు సూర్యకుమార్‌యాదవ్, కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ పూజలు చేశారు. పంత్ త్వరగా కోలుకోవాలని మధ్యప్రదేశ్‌లోని ప్రఖ్యాత ఉజ్జయిని ఆలయంలో వీరంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యూజిలాండ్‌తో మూడో వన్డే నిమిత్తం టీమిండియా జట్టు మధ్యప్రదేశ్ చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుఝామున సూర్యకుమార్, కుల్‌దీప్, సుందర్‌తో పాటు భారత క్రికెట్ జట్టు స్టాఫ్ ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. పరమశివుడికి భస్మా హారతి సమర్పించారు.

ఈ సందర్భంగా సూర్యకుమార్ మాట్లాడుతూ రిషబ్‌పంత్ త్వరగా కోలుకోవాలని మేం ఆ భగవంతుడిని ప్రార్థించాం. అతడు జట్టులోకి తిరిగిరావడం టీమిండియాకు చాలా ముఖ్యం అని తెలిపారు. ఇక న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను ఇప్పటికే తాము గెలుచుకున్నామని, మూడో వన్డేలో గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని ఆశిస్తున్నట్లు స్కై చెప్పాడు. ఇండోర్ వేదికగా భారత్, కివీస్ మధ్య మంగళవారం చివరి వన్డే జరగనుంది. గతేడాది డిసెంబరు 30న రిషబ్‌పంత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడు.





# సచిన్, కోహ్లి ఎవరు గొప్ప?

## 'యార్కర్'లా కపిల్‌దేవ్ స్పందన

**న్యూఢిల్లీ:** బ్రాడ్‌మన్, సచిన్‌లలో ఎవరు గొప్ప బ్యాట్స్‌మన్? దశాబ్దం కిందటి వరకు ఎక్కువగా వినిపించిన ప్రశ్న ఇది. సచిన్, కోహ్లిలలో ఎవరు బెస్ట్ బ్యాటర్? ఇది ఇప్పుడు తరచూ ఎదురవుతున్న ప్రశ్న. గల్ఫ్ న్యూస్‌తో ఇంటర్వ్యూ సందర్భంగా టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్‌కు ఇదే ప్రశ్న ఎదురైంది. అసలే యార్కర్లు సంధించిన వెటరన్ కదా టిపికల్ కపిల్ నుంచి సమాధానం కూడా యార్కర్‌లానే వచ్చింది. మీరు ఒకరు లేదా ఇద్దరు ఆటగాళ్లను ఎంపిక చేయలేరు. 11 మంది కలిస్తేనే జట్టు. అందుకే ఒక్క ఆటగాడి గురించే ప్రత్యేకంగా చెప్పలేం. నాకు సొంతంగా ఇష్టాలు, అయిష్టాలు ఉండవచ్చు. ప్రతి తరం మెరుగవుతూనే ఉంటుంది. మా కాలంలో సునీల్ గవాస్కర్, తర్వాత రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, వీరేందర్ సెహ్వాగ్. ప్రస్తుత తరంలో రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి ఉన్నారు. తర్వాతి తరంలో మనం మరింత మంది అత్యుత్తమ ఆటగాళ్లను చూస్తాం. వారి నుంచి మంచి ప్రదర్శనను వీక్షిస్తాం అని ఈ క్రికెట్ లెజెండ్ చెప్పుకొచ్చారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 23:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 60,876.01 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 319.90 పాయింట్లు పుంజుకొని 60,941.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా చివరికి 90.90 పాయింట్లు పెరిగి 18,118.55 పాయింట్ల వద్ద ముగిసింది. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్ కంపెనీ, మారుతీ సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐసిఐసిఐబ్యాంకు త్రైమాసిక ఫలితాలు కూడా అంచనాలకు అనుగుణంగా ఉండడంతో కంపెనీ షేరు సోమవారం ఉదయం ఒకశాతానికిపైగా పెరిగింది. చివరికి 0.15శాతం పుంజుకొని రూ.872.05 వద్ద నిలిచింది. ఎస్ బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో 12శాతానికిపైగా నష్టపోయింది. చివరికి 8.10 శాతం క్షీణించి రూ.18.15 వద్ద నిలిచింది. ఇటీవల ప్రకటించిన పర్సిస్టెంట్ సిస్టమ్స్ ఫలితాలు అనుకున్న స్థాయిలో ఉండడంతో ఈ షేరు సోమవారం ర్యాలీ చేసింది. గత మూడు రోజుల్లో 15శాతానికి పైగా పెరిగి 9 నెలల గరిష్టానికి చేరింది.




# సహారా చీఫ్ సహా 22 మందిపై మరో కేసు!

**ముంబై, జనవరి 23:** సహారా కంపెనీలో జరిగిన కుంభకోణం చాలా మంది జీవితాల్లో చీకటిని నింపింది. అది జరిగి యేళ్ల గడుస్తున్నా, ప్రజలు వాటి నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. మరి కొందరైతే ప్రాణహానితో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సహారా ఇండియా కంపెనీ చీఫ్ సుబ్రతా రాయ్ ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు మరిన్ని ఇబ్బందులు పెరుగుతున్నాయి. గతంలో సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు సెబి నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా రూ.6.48 కోట్లను డిపాజిట్ చేయాలని అందులో ఆదేశించింది. దీనిని మరువక ముందే కంపెనీ యాజమాన్యంతో పాటు 22 మందిపై తాజాగా మరో కేసు నమోదైంది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో సుబ్రతా రాయ్‌తో సహా 22 మందిపై ఒక మహిళ కేసు నమోదు చేసింది. ఆర్తీ అగర్వాల్ రాయ్ అనే మహిళ విజయ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ఈమె గతంలో కంపెనీ సీనియర్ మోటివేటర్‌గా సహారా గ్రూప్‌లో పనిచేసింది. ఆ సమయంలో మొత్తం 2.5 కోట్ల రూపాయను డిపాజిట్ చేయించింది. సహారా స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసిన ఈ డబ్బు తిరిగి రాకపోవడంతో ఆర్తి యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేసింది. తెలిసిన వారు, కుటుంబ సభ్యులను సహారాలో పెట్టుబడులు పెట్టేలా ఆర్తీ అప్పట్లో ఒప్పించింది. పిల్లల చదువులు, కూతురి పెళ్లి, సొంతింటి కల అంటూ అనేక చిన్నచిన్న లక్ష్యాల కోసం ఇందులో పొదుపు చేసిన డబ్బు తిరిగి రాకపోవడంతో ఇన్వెస్ట్ చేసిన వారు ఆర్తీ కుటుంబంపై బెదిరింపులకు దిగారు. తమ డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చెల్లించాలంటూ వారు ఆమెపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో కుటుంబానికి బెదిరింపులు పెరిగాయి. తనకు ప్రాణహాని ఉందంటూ సదరు మహిళ పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు కంపెనీ యజమాని సహా 22 మందిపై 13 సెక్షన్ల కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.





# రికార్డు సృష్టించిన విస్తారా ఎయిర్‌వేస్

**ముంబై, జనవరి 23:** విస్తారా తన వ్యాపార ప్రస్తానాన్ని భారత దేశంలో ప్రారంభించిన తర్వాత సోమవారం అతిపెద్ద ప్రకటన చేసింది. డిజిసిఎ గణాంకాల ప్రకారం అక్టోబరు-డిసెంబర్ త్రైమాసికంలో విస్తారా 33.06 లక్షల మంది ప్రయాణికులతో 9.2శాతం మార్కెట్ వాటాను సంపాదించింది. అలా కంపెనీ తన బిలియన్ డాలర్ల ఆదాయ మార్కును అధిగమించింది. దీంతో కంపెనీ తన ప్రస్థానం మొదలుపెట్టిన తర్వాత డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో లాభాలను ఆర్జించింది. గణనీయమైన నెట్‌వర్క్, ఫ్లీట్ విస్తరణతో పాటు గత కొన్ని నెలలుగా స్థిరమైన వృద్ధితో సంస్థ ముందుకు సాగుతోందని సిఇఓ వినోద్ కన్నన్ తెలిపారు. ఆర్థిక పనితీరు పరంగా 2022 విస్తారాకు అద్భుతమైన సంవత్సరమని ఆయన తెలిపారు. విస్తారా తన అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను 2022లో 180శాతానికి పైగా పెంచుకుంది. కొత్త అంతర్జాతీయ, దేశీయ రూట్లలో సేవలను విస్తరించి నెట్‌వర్క్‌ను మరింతగా పెంచుకుంది. తొలిసారి లాభాలను నమోదు చేసిన కంపెనీ రానున్న కాలానికి మరిన్ని పెద్ద గోల్స్ పెట్టుకుంది. ప్రస్తుం ఈ విజయంతో కంపెనీ తన తర్వాత ఫేజ్ గ్రోత్ జర్నీని ప్రారంభిస్తుందని కంపెనీ భావిస్తోంది. అయితే మూడవ త్రైమాసికంలో మంచి ఫలితాలను సాధించామని వెల్లడించిన విస్తారా, ఎంత లాభాన్ని ఆర్జించిందనే సంఖ్యలను మాత్రం విడుదల చేయలేదు. ఈ ఫలితాలు మార్కెట్‌వర్గాల్లో సంతోషాన్ని నింపుతున్నాయి.



# 15వేల కోట్ల ఎఫ్‌పిఐ నిధులు వెనక్కి

**ముంబై, జనవరి 23:** ప్రస్తుత నెలలో విదేశీ పెట్టుబడిదారులు ఇప్పటి వరకూ రూ.15,236 కోట్ల విలువైన నిధులను భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. చైనా మార్కెట్లలో సానుకూల పరిణామాలు చోటు చేసుకోవడం, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లనుందనే సంకేతాల మధ్య విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు నిధులను వెనక్కి తీసుకున్నారు. అయితే గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో తిరిగి నిధులను పెట్టుబడిగా పెట్టడం కొంత ఊరట నిచ్చే అంశం. గత నెలలో ఎఫ్‌పిఐలు రూ.11,119 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెలలో అమ్మకాలు ఉన్నప్పటికీ అంతకు ముందు నవంబర్ నెలలో వెనక్కి వెళ్లిన రూ.36 వేల కోట్లతో పోలిస్తే



నిధుల ఉపసంహారణ తగ్గిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, అంతర్జాతీయంగా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను పెంచడం, ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, సరఫరా సమస్యల కారణంగా 2022లో భారత ఈక్విటీల నుంచి ఎఫ్‌పిఐలు రూ.1.21 లక్షల కోట్ల విలువైన నిధులను ఉపసంహరించుకున్నారు.

# హ్యుండాయ్ నుంచి కొత్త వెర్షన్ 'ఆరా'

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశీయ రెండవ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన కాంపాక్ట్ సెడాన్ మోడల్ 'ఆరా' సరికొత్త వెర్షన్‌ను సోమవారం మార్కెట్లో విడుదల చేసింది. దీని ప్రారంభం ధర రూ.6.29 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. అప్‌డేట్ వెర్షన్ కారులో కంపెనీ 30కిపైగా భద్రతా ఫీచర్లను అమర్చామని చెబుతోంది. అందులో స్టాండర్డ్‌గా నాలుగు ఎయిర్‌బ్యాగులు ఉంటాయని, వినియోగదారులు అవసరమనుకుంటే 6 ఎయిర్ బ్యాగులను అమర్చుకోవచ్చని కంపెనీ తెలిపింది. ఈ బడ్జెట్ ధరలో ఇతర కార్ల కంటే అత్యంత మెరుగైన సామర్థ్యాన్ని ఆరా మోడల్ కలిగి ఉంది. ఇది పెట్రోల్‌తో పాటు సిఎన్‌జి ట్రిమ్‌లలో అందుబాటులో ఉంది. ఇదివరకు ఉన్న డీజిల్ వేరియంట్లను నిలిపివేస్తున్నట్లు కూడా సంస్థ పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్లో సెడాన్ విభాగంలో ఆరా మోడల్‌కు మారుతీ సుజుకి డిజైర్, హోండా అమేజ్, టాటా టిగోర్‌లు పోటీనిస్తున్నాయి. హ్యుండాయ్ ఆరా 2023 వెర్షన్ కావాలనుకుంటే వినియోగదారులు రూ.11వేలు చెల్లించి ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని, ఇందులో ఐదు వేరియంట్లు అందుబాటులో ఉన్నట్లు కంపెనీ వివరించింది. కొత్త వెర్షన్‌లో కారు ముందు భాగాన్ని రీడిజైన్, ఫ్రంట్ బంపర్ డిజైన్ అప్‌డేట్ చేశారు. భద్రతాపరంగా టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్‌మెంట్, హిల్‌స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, ఆటోమెటిక్ హెడ్‌ల్యాంప్‌లను అందించినట్లు కంపెనీ పేర్కొంది.



# వాణిజ్యం

## చైనాకు ఆపిల్ ఝలక్!

**చైనా, జనవరి 23:** దిగ్గజ మొబైల్స్, తయారీ సంస్థ ఆపిల్, చైనాకు గుడ్‌బై చెప్పనుందా? ఐఫోన్స్ తయారీ హబ్‌గా భారత్‌వైపు చూస్తోందా అంటే అవుననే అంటున్నారు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్. ప్రస్తుతం దేశంలో ఆపిల్ ఉత్పత్తుల తయారీ 5-7శాతంగా ఉంది. దీన్ని 25 శాతానికి పెంచాలని అనుకుంటోంది ఆపిల్ కంపెనీ. సోమవారం జరిగిన వాణిజ్య సదస్సులో ఈ విషయాన్ని వెల్లడించారు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్. పోటీ ప్రపంచంలో తయారీ రంగానికి భారత్ గమ్యస్థానమన్నారు పీయూష్. కాలిఫోర్నియాకు చెందిన ఆపిల్ 2017లో విస్ట్రాన్ ద్వారా, ఆ తర్వాత ఫాక్స్‌కాన్‌తో కలిసి దేశంలో ఐఫోన్స్‌ను తయారు చేస్తోంది. ఇటీవలే దేశీయంగా తయారైన 14 సిరీస్ ఐఫోన్స్‌కు విడుదల చేసింది. ఇన్నాళ్లు ఆపిల్ సంస్థకు అతిపెద్దతయారీ కేంద్రంగా ఉంది చైనా. అయితే కరోనా విజృంభణ, ఆంక్షలు, లాక్‌డౌన్స్ బీజింగ్- వాషింగ్టన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు వంటి కారణాలతో చైనాకు గుడ్‌బై చెప్పాలకుంటోంది ఆపిల్ సంస్థ. 2025 నాటికి చైనా వెలుపల 25శాతం ఉత్పత్తులను తయారుచేయాలని ఆపిల్ సంస్థ నిర్ణయించుకున్నట్లు ఆర్థిక విశేషకులు జెపి మోర్గాన్ వెల్లడించారు. ప్రస్తుతం ఇది 5శాతంగా ఉంది.

## 47% తగ్గిన ఫిన్‌టెక్ స్టార్టప్‌ల పెట్టుబడులు

**ముంబై, జనవరి 23:** భారత్‌లోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు 2022లో మొత్తం రూ.45.75 వేల కోట్లు అంటే 5.65 బిలియన్ డాలర్లు సేకరించాయి. ఇది 2021తో పోలిస్తే నిధులు 47శాతం పడిపోయాయి. సంఖ్యాపరంగా గతేడాది మొత్తం 390 ఒప్పందాలు జరగ్గా, అంతకుముందు యేడాది కంటే 29శాతం క్షీణించాయి. ప్రముఖ మార్కెట్ పరిశోధన సంస్థ ట్రాక్షన్ తాజా నివేదిక ప్రకారం, ఇప్పటి వరకు దేశంలో 9,154 ఫిన్‌టెక్ కంపెనీలు ఉండగా, ఇది గత రెండేళ్ల కాలంలో రూ.1.34 లక్షల కోట్ల విలువైన నిధులను సేకరించాయి. అలాగే ఫిన్‌టెక్ రంగంలో మొత్తం 36 కంపెనీలు ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్‌కు వచ్చాయి. గతేడాది క్షీణతకు ప్రధానంగా చివరి దశలో నిధుల సేకరణ తగ్గిపోవడమే కారణమని నివేదిక తెలిపింది. 2021లో చివరి దశలో 67.21 వేల కోట్ల రూపాయలు రాగా, గతేడాది ఏకంగా 56 శాతం పడిపోయి రూ.29,96 వేల కోట్లు మాత్రమే వచ్చాయని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.